manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GRAND OPENING
AT SUCHITRA CIRCLE

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890


epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 10, పేజీలు : 10+4 వెల : 6.50

manepally®
Jewellers Pvt. Ltd.

NOW SUCHITRA CIRCLE
GLITTERS IN PURE GOLD & DIAMONDS

GRAND OPENING

On 10th
FEBRUARY 2023
At 11: 00 AM
MANEPALLY JEWELLERS
unveils its Biggest Wedding
and Bridal Jewellery Showroom
at VM TOWERS, SUCHITRA CIRCLE



OPENING BY
SMT. & SRI. MANEPALLY RAMA RAO
& MS. NEHA SHETTY (ACTRESS)
takes us on a tour of our jewellery world

INAUGURAL SPECIAL OFFERS
FROM 10-02-2023 TO 09-03-2023

V.A. STARTS FROM 5.9% ONWARDS




*Free Silver Coin On Every Purchase

*Conditions Apply



since 1890

ISO 9001: 2015 CERTIFIED

GIA DIAMOND IGI International Certification * THE GOLDEN BONDINGS FOR AGES * BIS HALLMARK JEWELLER

General Bazar 040-2781 3209 | Punjagutta 040-2307 3209 | Kukatpally 040-4855 3209 | Dilsukhnagar 040-4858 3209 | Chanda Nagar 040-2931 3209 | Suchitra Circle 040-2444 3209

www.manepally.com * online@manepally.com * follow us on / manepallyjewellers
For Details: 87126 90030 / 87126 90031



గురువారం గురుగ్రామ్‌లో జరిగిన 'కుటుంబ సాధికారత' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

## నాలుగు హైకోర్టులకు చీఫ్‌జస్టిస్‌ల నియామకం

≫ పాట్నా హైకోర్టు సిజె పోస్టు గత కొంతకాలంగా ఖాళీగా ఉంది. దీనితో సంజయ్‌కరోల్‌ను టాప్‌కోర్టుకు పదోన్నతిపై నియమించడంతో ఈ ఖాళీ వచ్చింది. జస్టిస్ చంద్రన్ కేరళ హైకోర్టులో సీనియర్‌న్యాయమూర్తిగా ఉన్నారు. 2011 నవంబరు 8వ తేదీ న్యాయమూర్తిగా నియమితులైన చంద్రన్ 2025 ఏప్రిల్ 24వ తేదీ రిటైర్ అవుతారు. అంతకుముందే జస్టిస్ కె వినోద్‌చంద్రన్‌ను గువాహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించాలనిసూచించింది. గువాహతి హైకోర్టుతోపాటే ఇతర హైకోర్టులప్రధాన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతులు కల్పించడంతో అప్పటినుంచి ఖాళీగానే ఉన్నాయి. పంజాబ్ హర్యానా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సబీనా ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్ తాత్కాలిక చీఫ్‌జస్టిస్‌గా కూడా కొనసాగుతున్నారు. అక్కడి చీఫ్‌జస్టిస్ ఎఎ సయ్యద్ రిటైర్‌కావడంతో అప్పటినుంచి ఖాళీగానే ఉంది. దీనితో జస్టిస్ సబీనాను 2008 మార్చి 12వ తేదీ తాత్కాలిక చీఫ్‌గా నియమించారు. అమె ఈ ఏడాది ఏప్రిల్ 19వ తేదీ రిటైర్‌కానున్నారు. పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌జస్వంత్‌సింగ్‌ను త్రిపుర హైకోర్టుకు నియమించింది. ఈనెల 22వ తేదీనే జస్టిస్‌సింగ్ రిటైర్ కానున్నారు. అలాగే జస్వంత్‌సింగ్‌కూడా కొద్దికాలంలోనే రిటైర్ అవుతున్నందున ఆయనస్థానంలోనే జస్టిస్ అప్రేష్‌కుమార్‌సింగ్‌ను నియమించాలనిసూచించారు.

## వెయ్యి కోట్లతో మహీంద్రా వెహికల్ తయారీ కేంద్రం

≫ అవకాశాలు లభించనున్నాయి. భవిష్యత్తులోనూ మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఎలక్ట్రిక్ వెహికల్ ఎనర్జీ స్టోరేజీ సిస్టం తయారీ యూనిట్లను ఏర్పాటు చేసే అంశంపైన తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. భారత దేశంలో సస్టెయినబుల్ మొబిలిటీ రంగాన్ని మరింతగా వృద్ధి పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ లక్ష్యాలకు అనుగుణంగా గురువారం మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీతో అవగాహన ఒప్పందం కుదిరిందని తెలంగాన పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నాలుగు మెగా ఇవి మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో జహీరాబాద్ ఒకటని, మహీంద్రా అండ్‌మహీంద్రా అత్యున్నత ప్రమాణాలతో కూడిన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు ఇక్కడ ఉన్నాయని ఈ సందర్భంగా కెటిఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కోసం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీకి చెందిన ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రాజేశ్ జేజురికర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ కంపెనీకి జహీరాబాద్‌లో ఉన్న తయారీ ప్లాంట్‌ను మరింత విస్తరించడం ద్వారా త్రీ వీలర్ కేటగిరీలో మరిన్ని వాహనాలను ఇక్కడి నుంచి ఉత్పత్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ప్రకటించిన తాజా పెట్టుబడితో త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల కేటగిరిలో మహీంద్రా అండ్ మహీంద్రా స్థానం మరింత బలోపేతం అవతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్‌తో పాటు పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

## బీసీలకు తొలిసారి రూ.6,229 కోట్ల బడ్జెట్: మంత్రి గంగుల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ సంక్షేమ శాఖ అంచనాలను మంత్రి గంగుల కమలాకర్ గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారిగా రూ.6,229 కోట్ల 20 లక్షల బడ్జెట్‌న బీసీలకు సిఎం కెసిఆర్ ప్రభుత్వం కేటాయించిందని దీంతో ఇప్పటి వరకు రూ.44,672 కోట్లను కేవలం బీసీ సంక్షేమానికే కేటాయించిందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రం మొత్తానికి వైఎస్ నుంచి రాష్ట్రం ఏర్పడే వరకూ 10,202 కోట్లను కేటాయిస్తే చంద్రబాబు హయాంలో కేవలం 2,037 కోట్లను మాత్రమే కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల పూర్తి పక్షపాతంగా వ్యవహరిస్తుందని,బీసీ జనగణన చేయకుండా,చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా కనీసం బీసీ మంత్రిత్వ శాఖ లేకుండా బీసీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఇటీవల రూ.42లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు నికరంగా రూ.2వేల కోట్లు కూడా లేకపోవడం దురదృష్టకరమని మంత్రి గంగుల కమలాకర్ వ్యాఖ్యానించారు. 2023-24 బడ్జెట్ అంచనాలు సమర్పిస్తూ ప్రసంగించిన ఆయన ప్రగతి పద్దుగా రూ.5,521 కోట్లు, బీసీ స్కాలర్‌షిప్పులు,ఫీజు రియంబర్స్ మెంట్‌కు రూ.1,550 కోట్లు,ఎంజేపీ సొసైటీలకు రూ.880 కోట్లు,సంక్షేమ హాస్టళ్లకు రూ.334 కోట్లు, బీసీ కార్పొరేషన్‌కు రూ.303 కోట్లు,ఎంబీసీ కార్పొరేషన్‌కు రూ.301 కోట్లు, ఫెడరేషన్లకు రూ.561 కోట్లు,బీసీ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ పథకానికిరూ.71కోట్లు,బీసీ స్టడీ సర్కిళ్లకు రూ.27 కోట్లు,ఆత్మగౌరభవనాలకు రూ.90కోట్లు,బీసీ కమిషన్‌కు రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## ఎల్‌ఐసి 9 నెలల కాలానికి 20.65% పెరుగుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్(ఎల్‌ఐసి) డిసెంబరు 31, 2022 తో ముగిసిన 9నెలల కాలానికి 20.65శాతం పెరుగుదలను నమోదుచేసింది.మొత్తం ప్రిమిం రూ. 3,4,244 కోట్లు నమోదు చేసింది. డిసెంబరు,31 2021 ముగిసిన 9నెలల కాలానికి రూ.2,83, 673 కోట్లు నమోదు చేసింది.2021తో పోలిస్తే రూ.1672 కోట్లు ఎక్కువగా మొత్తం 22,970 కోట్ల రూపాయలను లాభాన్ని నమోదు చేసింది. గడిచిన మూడు త్రైమాసికాలంలో వరుసగా రూ.4542.31కోట్లతో వ్యాపారం ఊపందుకుంది. డిసెంబరు 31, 2022తో ముగిసిన తొమ్మిదినెలల కాలానికి మొత్తం 1.29కోట్ల పాలసీలను అమ్మకాలు చేసినట్లు వ్యక్తిగత విభాగంలో, దీని ద్వారా 9 నెలల్లో 1.92 పెరుగుదల నమోదు చేసింది.

## అంతా గాంధీలే.. ఏరీ నెహ్రూలు?

≫ ఈదేశం ఏ ఒక్క కుటుంబం ఆస్తి కాదని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ముత్తాతని అని ఆయన గుర్తుచేసారు. వివాదాలతోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని, ఆపార్టీనాయకులు మేం రాష్ట్రాలను ఇబ్బందులపాలుచేస్తున్నామని చెపుతున్నారని, ఎన్నికైన ప్రభుత్వాలను 90సార్లు కూలదోసిన ఘనత ఆ నాయకులున్న పార్టీదేనని ఒక కాంగ్రెస్‌ప్రధానమంత్రి ఎన్నికైన ప్రభుత్వాలను డిస్మిస్‌చేసేందుకు 356 అధికరణాన్ని 50సార్లు వినియోగించారని గుర్తుచేసారు. ఆప్రధాన మంత్రి ఎవరో కాదు ఇందిరాగాంధీయేనని ప్రధానిమోడీ ప్రకటించిన వెంటనేసభలో అధికారపక్ష సభ్యులు,మంత్రులు పెద్ద పెట్టున బల్లలు చరిచి హర్షం ప్రకటించారు. హిండెన్‌బర్గ్ నివేదిక ఆధారంగా ఆదానిగ్రూపుపై విచారణనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం, ప్రధానిమోడీ ప్రతివిమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్, ఇతర విపక్షాల సభ్యులు పట్టుబట్టారు. ప్రధాని మోడీప్రసంగం ప్రారంభించినవెంటనే విపక్షసభ్యులు బలియనీర్ గౌతమ్ ఆదాని అవకతవకలు, కుంభకోణాలపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి బయటపెట్టిన నివేదికపై సమగ్ర విచారణజరిపించాల్సిందేనని బడ్జెట్ సమావేశాలు ప్రారంభంనుంచి ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణజరగాలంటూ పట్టుబడుతున్నాయి. గురువారంసైతం రాజ్యసభలో విపక్షాలు ఇదే విధంగా అనుసరించడంతో ప్రధానిమోడీ కాంగ్రెస్ శైలిపై తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తోందని, చిన్నదేశాలు ఓవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే భారత్ ఆరుదశాబ్దాలకాలం నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడూ కాంగ్రెస్ చూపించలేదని అదే మా హయంలో శాశ్వత పరిష్కారాలవైపు ముందుకు అడుగులువేస్తున్నట్లు ప్రధాని వివరించారు. కాంగ్రెస్‌పార్టీ నిరంతరం కుట్రలతోనే కొనసాగిందని అందువల్లనే ఓటర్లుతిరస్కరించారని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోపాటు విపక్షాలుకూడా ప్రధానిమోడీపైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. గౌతమ్ ఆదాని అభివృద్ధికి, ఆధాని గ్రూపు కంపెనీల వృద్ధికి మోడీతోపాటు ఆయన ప్రభుత్వం కూడా ప్రోత్సాహం ఇచ్చిందని, లోక్‌సభ, రాజ్యసభల్లో తాము ప్రస్తావించిన అంశాలకు ప్రధానినుంచి జవాబు రాలేదని పేర్కొన్నారు. ప్రధానిమోడీపైనా, ఆదానిపైనా తాను చేసిన ప్రసంగంలోని భాగాలను ఎందుకు తొలగించారని రాహుల్‌ప్రశ్నించారు. అలాగే కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ఇదే విధమైన ఫిర్యాదులుచేసారు. ఆదాని గ్రూప్‌నకు ఎల్‌ఐసి, భారతీయ స్టేట్‌బ్యాంకులవంటి ప్రభుత్వరంగ సంస్థలనుంచి పెట్టుబడులు సాధించిందని హిండెన్‌బర్గ్ ఆరోపణలుచేయడంతో మార్కెట్ విలువలు సగానికిపైగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆదాని వ్యవహారం పార్లమెంటు ఉభయసభలనను కుదిపేస్తోంది.

## 2 ఎమ్మెల్సీ సీట్లకు మార్చిలో పోలింగ్

≫ కూడా పోటీ చేస్తామని ప్రకటించి అభ్యర్థులను ప్రకటించాయి. ప్రస్తుతం మహబూబ్‌నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలిచారు. ప్రస్తుతం ఆయన పీఆర్‌టీయూ తెలంగాణ తరపున బరిలో కొనసాగనున్నారు. పీఆర్‌టీయూ టీఎస్ తరపున ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చెన్నకేశవరెడ్డిని అభ్యర్థిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అధికారికంగా ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల్లో ప్రధాన సంఘం టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థిగా రంగారెడ్డిజిల్లా మాజీఅధ్యక్షులు పి మాణిక్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఎస్‌టీయూ టీఎస్ అభ్యర్థిగా రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన భుజంగరావును ప్రకటించింది. గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్(జీటీఏ) నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్‌ను ప్రకటించింది. టీపీటీఎఫ్ అభ్యర్థిగా డాక్టర్ వినయ్ బాబును ప్రకటించింది. టీయూటీఎఫ్ నుంచి మాజీ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన మల్లారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బీసీటీఏ) తరపున విజయ్ కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ స్కూల్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు.లోకల్ క్యాడర్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌సీజీటీఏ) తరపున ఎస్ రవీందర్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. భారతీయ జనతాపార్టీ తరపున దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్స్ అధినేత ఏవీఎన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఏవీఎన్ రెడ్డికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) తమ సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా అభ్యర్థిఉండే అవకాశం ఉంది. తెలంగాణపీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షులు,టీపీసీసీ సభ్యులు అయిన గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశంఉంది. బిఆర్ఎస్ నుంచి ఈసారి అధికారికఅభ్యర్థి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేనట్టు తెలుస్తోంది.



గురువారం న్యూఢిల్లీలో అంత్యోదయ సర్వేలో మీడియాతో కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్

## 11న ఐపిఎస్‌ల దీక్షాంత్ పెరేడ్

≫ తేదీన ముస్సోరిలో శిక్షణ పూర్తి చేసుకుని అకాడమికి వచ్చారని ఇక్కడ అనేక అంశాలలో వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. పోలీసు అకాడమి ప్రారంభించి ఈ ఏడాదికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని ఆయన తెలిపారు. ఐపిఎస్ అధి కారులకు ఇచ్చే శిక్షణలో మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తున్నామని రాజన్ వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు డైరక్టర్లు అమిత్ గార్గ్, మధుసూదన్ రెడ్డి సహ ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్‌కు పోలీసు అకాడమి ముస్తాబయ్యింది. కేంద్ర హోం మ ంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా రానుండడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసు అకాడమి పరిసర ప్రాంతాలలో ఇప్పటికే భద్రతను పెంచారు.

**పరేడ్ కమాండర్‌గా కేరళ కేడర్ అధికారి షహెన్ షా**

ఇదిలావుండా ఈసారి దీక్షాంత్ పరేడ్‌కు కేరళ కేడర్ అధికారి షెహన్ షా నాయకత్వం వహిస్తున్నారు. 32 ఏళ్ల షెహెన్ షా ఇంతకు ముందు సిఐఎస్ఎఫ్‌తో, పాటు ఇండియన్ రైల్వే పోలీసు విభాగాల్లో ఉన్నత హోదాలో పనిచేశారు. అంతకు ముందు స్పోర్ట్స్ అకాడమి ఆఫ్ ఇండియాలో ఎనిమిదేళ్ల పాటు శిక్షణ పొంది దేశం తరపున అనేక పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. బెస్ట్ అథ్లెట్‌గా అనేకసార్లు నిలిచారు. ఈసారి పరేడ్ కమాండర్‌గా వ్యవహరించనున్న షెహన్ షాకు అత్యుత్తమ ఆ ల్ రౌండర్ ట్రోఫీతో పాటు మరికొన్ని అవార్డులు రాగా ఆయనతో పాటు మరో ఆరుగురికి వివిధ కేటగిరిల్లో అవార్డులు దక్కాయి. వీరికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా దీక్షాంత్ పరేడ్ నాడు ట్రోఫీలు అందించనున్నారు.

**తెలుగు రాష్ట్రాలకు ఏడుగురు నూతన అధికారుల కేటాయింపు**

కాగా కొత్త బ్యాచ్ నుంచి ఏడురుగు యువ అధికారులను తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ కేటాయించింది. ఇందులో తెలంగాణకు ఐదుగురు, ఎపికి ఇద్దరు వున్నారు. తెలంగాణకు కేటాయిం చబడిన వారిలో అంకిత్ కుమార్ శంకేశ్వర్ (యుపి), అవినాష్ కుమార్ (బిహార్), మహేష్ బాబా సాహెబ్ (మహారాష్ట్ర) శేషాద్రిని రెడ్డి (తెలంగాణ), శివం ఉపాధ్యాయ (యుపి) వుండగా ఎపికి కేటా యించబడిన వారిలో పంకజ్ కుమార్ మీనా (రాజస్తాన్), సురానా అంకిత్ మహావీర్ (తెలంగాణ) వు న్నారు.

## మీడియా అధినేత రాజేష్ అరెస్టు

≫ అరెస్టయ్యే వీలుందని సమాచారం. ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు అరెస్టు చేసిన అరబిం దో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లి, సమీర్ మహేంద్రు, బినోయ్ బాబు, విజయ్ నాయర్‌ల బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తన తీర్పును ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ తీర్పు గురువారం వెలువడాల్సి వుండగా వీరికి బెయిలు ఇవ్వరాదని ఈడీ అధికారులు కోర్టును కోరారు. మనీలాండరింగ్ కేసులో వీరిపై ఇంకా విచారణ కొనసాగుతోందని, ఈ సమ యంలో బెయిలు ఇస్తే కేసు విచారణపై ప్రభావం పడే వీలుందని ఈడీ అధికారులు కోర్టును కోరారు. ఈడీ అధికారుల అభ్యర్థలను పరిగణలోకి తీసు కున్న న్యాయమూర్తి తీర్పును వాయిదా వేశారు.

## మండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్

### 11న నామినేషన్లు.. 12న ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయింది. డిప్యూటీ చైర్మన్ ఎన్నికకు సంబంధించి ఈ నెల 11న నామినేషన్లను స్వీకరించనున్నారు. అనంతరం 12న మండలిలో డిప్యూటీ చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. అయితే భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) తరపున ఎమ్మెల్సీ బండ ప్రకాష్ పేరు ఆ పార్టీ ఖరారు చేసినట్టు తెలిసింది. తెలంగాణ శాసనమండలిలో భారాకు మెజారిటీ ఉన్న నేపథ్యంలో డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.

## వారం - వర్జ్యం

**10-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ
పంచమి తె.05-49; హస్త రా.09-41
శే.వర్జ్యం ఉ.06-58
తిరిగి వర్జ్యం తె.05-54 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడు తుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం:** అదనపు బాధ్యతలు ఉంటాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచన.

**మీనం:** స్థిరాస్తులు కొనుగోలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పేల్చుతారా?

≫ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకపై వచ్చిన ఆదాయాన్ని వివరించారు. 2004 నుంచి 2014 వరకు ఇసుకపై రూ.39.40కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ హయాంలో సంవత్సరానికి రూ.4కోట్ల రూపాయల ఆదాయం రాలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పుడు యేడాదికి రూ.800కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు.

ఇసుక పాలసీని ఇతర రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల విషయంలో ప్రధాని మోడి,కేంద్ర మంత్రులకు సిఎం కెసిఆర్ లేఖ రాసారన్నారు. నాలుగు బొగ్గు గనులను తమకే ఇవాలన్న విషయాన్ని లేఖలో పేర్కొన్నారన్నారు. కానీ నాలుగు బొగ్గు గనులను వేలం వేస్తున్నామని, అందులో పాల్గొన వచ్చని కేంద్రం చెప్పిందన్నారు.

సింగరేణి కార్మికులందరికి మాటిస్తున్నామని, అవసరమైతే ఎంత దూరమైనా పోతామని సింగరేణి ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచనలో ఉన్న కేంద్ర కుట్రను భగ్నం చేస్తామన్నారు. కార్మికులను, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని ఉద్యమానికి శ్రీకారంచుడతామన్నారు. బయ్యారం విషయంలో కేంద్రం నిసిగ్గుగా మాట తప్పిందన్నారు. బయ్యారం స్టీల్ నిక్షేపాలు లేవని కేంద్ర మంత్రి అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీకి ఏర్పాటుకు ప్రత్యామ్యాయం ప్రారంభిస్తామన్నారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కూడా జిందా, మిట్టల్‌తో ప్రాథమికంగా సంప్ర దింపులు ప్రారంభించామన్నారు. కేంద్రం రాక పోతే ప్రైవేటు రంగం ద్వారానైనా, సింగరేణితో కలిసి ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామన్నారు.

## 10% నిధులు విద్యకే

≫ కోట్లను తీసుకోనున్నామని.. బడ్జేటేతర నిధులు రూ. 2400 కోట్లను మన ఊరు - మన బడికి కేటాయించామన్నారు. సెకండ్ ఏఎన్ఎంలకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంత వేతనానిన రూ. 27,300 ఇస్తున్నామన్నారు.

కొత్తగా ఉద్యోగాల్లో చేరే వారి కోసం బడ్జెట్‌లో రూ. 1000 కోట్లను కేటాయించామన్నారు. అలాగే ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్న 11వేల మందిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించారు. ఆర్‌టీసీకి రూ. 1500 కోట్లను కేటాయించామన్నారు. రాష్ట్రంలో గత 8 ఏళ్లల్లో 1,42,000 ఉద్యోగాలను ఇచ్చామని మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు.

మంత్రి సమాధానం పూర్తికాగానే సభను ఆదివారానికి వాయిదా వేస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427659
2nd Prize Rs.7000/- 14458
3rd Prize Rs.3500/-
05551 11129 28115 33328 60615
75251 75521 88103 89357 98538
4th Prize Rs.200/-
0554 0627 1011 1538 2500 4911 5986
7376 8801 8823
5th Prize Rs.100/-
1589 2308 2708 2935 3747 6329 7926
7961 7967 8148
6th Prize Rs.50/-
0326 2190 3674 5230 6773 8003 9010
0446 2341 3681 5288 6795 8182 9025
0677 2526 3736 5384 7029 8207 9110
0830 2586 4095 5402 7034 8300 9292
0888 2596 4107 5524 7038 8511 9378
0994 2727 4271 5565 7092 8513 9494
1005 2737 4625 5897 7209 8523 9580
1156 2756 4918 6059 7211 8537 9628
1190 3065 5000 6118 7247 8643 9699
1318 3256 5001 6277 7334 8695 9914
1800 3335 5032 6279 7357 8702
1822 3452 5111 6284 7493 8890
1838 3478 5136 6381 7620 8895
1857 3502 5152 6505 7626 8976
2148 3531 5222 6743 7907 9004

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 735890
2nd Prize Rs.7000/- 81214
3rd Prize Rs.3500/-
13738 15575 19296 44701 49582
51342 58491 73871 73992 83123
4th Prize Rs.200/-
0977 2035 2199 3540 3803 4380 4434
5415 8475 8624
5th Prize Rs.100/-
1766 3714 4174 4982 5823 6261 6728
8476 9577 9807
6th Prize Rs.50/-
0000 1043 2654 4333 5931 7397 9252
0030 1067 2729 4355 5947 7631 9341
0072 1087 2915 4440 5965 7676 9351
0217 1159 2927 4619 5997 7697 9371
0238 1162 3012 4652 6154 7721 9501
0281 1336 3107 4721 6422 7962 9562
0294 1337 3290 4787 6463 8347 9593
0302 1371 3310 4795 6579 8419 9806
0336 1443 3339 4904 6635 8432 9842
0771 1547 3366 5032 6640 8667 9856
0835 1617 3383 5048 6694 8836
0867 1948 3389 5057 6921 8971
0884 2210 3395 5218 7069 8997
0928 2262 3435 5654 7078 9167
1025 2481 4006 5811 7136 9214

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 124185
2nd Prize Rs.7000/- 57117
3rd Prize Rs.3500/-
09238 24286 31797 39595 54029
55719 66580 71162 71195 97480
4th Prize Rs.200/-
2010 3878 4128 4162 4674 6644 6907
8718 9575 9731
5th Prize Rs.100/-
0170 0387 1033 1081 5137 5163 6199
7755 7860 8274
6th Prize Rs.50/-
0031 1388 2598 4246 6356 8014 9498
0211 1459 2680 4355 6457 8030 9530
0257 1575 2799 4406 6488 8033 9546
0277 1633 2938 4790 6494 8047 9657
0339 1694 3222 4876 6515 8174 9706
0369 1711 3259 4944 7349 8364 9759
0487 1885 3607 5141 7452 8497 9773
0532 1933 3656 5246 7463 8576 9788
0611 1942 3806 5310 7504 8845 9826
0829 2128 3829 5486 7536 8954 9936
0992 2157 3922 5530 7556 9296
0994 2203 3960 5596 7578 9340
1126 2250 4001 5800 7587 9363
1293 2341 4154 5956 7609 9372
1308 2469 4192 6215 7873 9477

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 958447
2nd Prize Rs.7000/- 58343
3rd Prize Rs.3500/-
04256 19612 25839 35794 42909
45590 48101 79339 82681 99145
4th Prize Rs.200/-
2047 2785 3860 4017 7184 8290 9207
9291 9800 9940
5th Prize Rs.100/-
1935 2710 3560 4703 5600 5668 6104
6543 7655 8128
6th Prize Rs.50/-
0047 1432 3553 5584 6735 7602 8943
0163 1542 3618 5609 6824 7626 9158
0178 1678 3675 5733 6897 7895 9159
0294 1789 3755 5814 6992 8061 9302
0636 1808 4147 5817 7070 8064 9333
0876 1881 4227 5894 7087 8304 9399
0944 2062 4239 6015 7103 8402 9643
0966 2085 4621 6085 7120 8437 9681
1145 2112 4829 6092 7158 8468 9890
1163 2174 4880 6130 7192 8555 9977
1200 2192 5043 6345 7302 8695
1275 2341 5077 6357 7337 8921
1326 2526 5282 6535 7392 8927
1343 3063 5459 6698 7474 8934
1413 3227 5526 6729 7567 8942

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 241374
2nd Prize Rs.7000/- 85209
3rd Prize Rs.3500/-
11730 14731 24548 27691 33291
44330 53860 67412 79942 81738
4th Prize Rs.200/-
1752 1806 3147 3387 6857 7322 8207
8812 8910 9293
5th Prize Rs.100/-
0912 1078 3120 4155 5246 7165 8807
9377 9549 9779
6th Prize Rs.50/-
0025 1606 2811 3901 4752 6685 8855
0095 1736 2858 3946 4832 6707 9120
0147 1952 2978 4090 4885 6727 9130
0221 1975 3014 4161 4938 7064 9270
0286 1976 3100 4197 4998 7225 9294
0299 1997 3183 4249 5132 7296 9523
0362 2012 3185 4362 5284 7306 9622
0443 2113 3218 4364 5345 7522 9707
0775 2283 3424 4369 5421 7564 9827
0946 2584 3445 4374 5488 7858 9896
1087 2607 3515 4499 5652 8021
1107 2640 3518 4586 5990 8030
1146 2664 3672 4622 6180 8150
1217 2675 3850 4638 6194 8713
1546 2809 3884 4643 6646 8756

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 354246
2nd Prize Rs.7000/- 79890
3rd Prize Rs.3500/-
08468 10745 10803 29314 35243
37020 44482 48687 66755 81684
4th Prize Rs.200/-
0496 0513 2238 5645 6227 6993 7710
7802 7854 9220
5th Prize Rs.100/-
3247 4031 4068 4742 4783 6945 8177
8330 8833 9592
6th Prize Rs.50/-
0041 1508 2875 3906 6276 7203 8862
0193 1630 3008 3979 6293 7243 8974
0272 1712 3056 3998 6377 7326 9062
0446 1814 3098 4000 6438 7365 9139
0465 1925 3122 4435 6471 7559 9303
0540 1928 3141 4620 6474 7633 9396
0585 2047 3339 4853 6608 7653 9812
0779 2073 3387 5005 6706 7669 9823
0931 2100 3412 5178 6759 8253 9888
1014 2107 3448 5305 6821 8294 9894
1052 2211 3545 5384 6824 8442
1053 2595 3623 5563 6940 8594
1111 2709 3671 5855 6942 8651
1170 2715 3723 6074 7019 8692
1218 2778 3792 6256 7152 8699

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 612120
2nd Prize Rs.7000/- 41663
3rd Prize Rs.3500/-
09699 15073 24786 38582 45487
53603 59691 66820 67476 99073
4th Prize Rs.200/-
0013 1349 3097 4013 4869 5033 5285
6507 8401 9538
5th Prize Rs.100/-
0123 0516 1265 2948 3025 4108 7096
9600 9733 9734
6th Prize Rs.50/-
0140 1759 3265 4891 6278 7505 9004
0210 1815 3287 4949 6354 7653 9090
0400 1819 3392 5069 6472 7659 9100
0528 2067 3425 5071 6508 7741 9203
0709 2096 3597 5258 6678 7813 9359
0775 2281 3857 5297 6723 8141 9490
0786 2338 3864 5309 6744 8185 9634
1194 2521 3896 5414 6818 8213 9646
1241 2565 4177 5851 6939 8331 9858
1326 2835 4194 5911 6957 8446 9936
1372 3051 4303 5918 6958 8572
1377 3084 4431 5932 7162 8658
1401 3135 4527 5948 7211 8714
1559 3205 4554 6200 7349 8911
1679 3232 4570 6239 7356 8994

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 249366
2nd Prize Rs.7000/- 14843
3rd Prize Rs.3500/-
01938 07122 11031 34195 38599
41238 53895 57067 59146 66393
4th Prize Rs.200/-
0127 0210 2431 3058 5656 6427 7600
8410 8526 9703
5th Prize Rs.100/-
1749 4453 5563 5720 6019 8585 8751
9294 9308 9938
6th Prize Rs.50/-
0059 0914 2527 3974 5157 7023 8501
0077 1054 2601 3987 5241 7070 8551
0108 1157 2749 4094 5653 7084 8664
0125 1205 2763 4433 5668 7139 8821
0190 1208 2803 4520 5729 7155 8855
0242 1389 2938 4527 5820 7311 9235
0249 1420 2971 4679 6210 7388 9243
0328 1484 3000 4725 6214 7416 9440
0401 1623 3063 4754 6288 7567 9442
0489 1632 3080 4775 6470 7788 9820
0524 1827 3204 4824 6481 7948
0584 1875 3212 4863 6486 8007
0632 2100 3500 4983 6705 8013
0651 2255 3578 5075 6813 8166
0754 2340 3811 5099 6919 8483

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 822905
2nd Prize Rs.7000/- 35837
3rd Prize Rs.3500/-
08796 21545 23861 24900 32822
48912 56822 74710 80101 96039
4th Prize Rs.200/-
1704 2268 3437 4021 4536 5306 6607
7315 7601 9395
5th Prize Rs.100/-
0275 1396 1742 2262 6989 8060 8651
8749 8984 9986
6th Prize Rs.50/-
0032 1057 2424 4001 5634 7328 9030
0091 1392 2541 4032 5674 7603 9108
0211 1395 2705 4142 5798 7785 9164
0293 1421 2759 4366 5857 7831 9230
0399 1431 2821 4396 5938 8106 9312
0533 1493 2874 4487 5989 8151 9346
0540 1504 2885 4588 6066 8158 9643
0690 1549 2890 4920 6109 8431 9683
0695 1607 2892 4953 6580 8487 9732
0729 1799 3130 5008 6613 8491 9832
0735 1828 3313 5199 7030 8579
0868 2022 3551 5217 7063 8582
0984 2237 3578 5340 7147 8704
0992 2374 3600 5407 7213 8899
0997 2418 3893 5415 7326 8940

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 538946
2nd Prize Rs.7000/- 48364
3rd Prize Rs.3500/-
05645 32237 35416 35662 44644
50469 60867 82412 84701 89675
4th Prize Rs.200/-
0448 0826 1270 3341 3758 6493 6861
7417 8522 8805
5th Prize Rs.100/-
0285 0579 1890 2262 6010 6200 7444
8698 9144 9523
6th Prize Rs.50/-
0056 2560 3597 4646 5974 7469 9154
0136 2586 3661 4706 6134 7950 9160
0481 2603 3842 4806 6232 7981 9171
0556 2618 3911 4930 6242 8058 9187
0914 2636 3934 4939 6392 8071 9308
1042 2824 3967 4976 6500 8185 9329
1045 2859 4259 4995 6682 8414 9357
1072 3103 4325 5027 6790 8472 9595
1353 3278 4345 5148 6842 8496 9665
1478 3298 4373 5345 6899 8709 9915
1619 3315 4381 5473 6954 8790
1636 3469 4513 5562 6977 8920
1642 3553 4543 5587 7042 8944
1653 3569 4587 5715 7179 9078
2114 3572 4607 5931 7288 9142

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 728720
2nd Prize Rs.7000/- 63219
3rd Prize Rs.3500/-
17348 28211 39409 39933 41606
52327 63820 74633 85760 96465
4th Prize Rs.200/-
0071 5846 6217 6277 6501 6553 6699
7416 8593 9094
5th Prize Rs.100/-
0382 0642 2386 2410 4015 4497 4888
5098 8059 8423
6th Prize Rs.50/-
0048 1929 3036 4356 5852 7887 9131
0129 1942 3178 4511 5952 7984 9159
0245 1986 3202 4661 6138 8086 9444
0472 2110 3215 4789 6242 8115 9586
0582 2130 3265 4927 6418 8269 9587
0699 2291 3417 4953 6430 8293 9589
0999 2384 3443 5152 6584 8359 9613
1006 2443 3586 5206 6723 8408 9621
1157 2495 3642 5330 6740 8475 9691
1280 2499 3702 5352 6961 8582 9843
1356 2587 3863 5613 7058 8777
1534 2773 3912 5689 7080 8849
1630 2836 3922 5704 7295 8879
1687 2958 4076 5770 7343 8896
1704 3030 4243 5777 7654 9003

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 638382
2nd Prize Rs.7000/- 73235
3rd Prize Rs.3500/-
16395 16908 27421 38809 49766
51512 62233 73451 84542 95213
4th Prize Rs.200/-
1769 2724 3321 5049 5920 6591 7634
9132 9420 9728
5th Prize Rs.100/-
0150 1748 2137 2244 4255 4894 5825
6390 6651 7862
6th Prize Rs.50/-
0015 1944 3111 4092 5376 6776 8446
0318 1985 3154 4166 5583 6845 8478
0479 2039 3174 4247 5656 7039 8573
0552 2056 3222 4327 5880 7055 8831
0598 2106 3279 4378 5886 7183 9059
0651 2128 3338 4390 5933 7241 9140
0804 2175 3460 4403 6097 7380 9197
0877 2204 3568 4463 6196 8023 9487
1007 2305 3570 4540 6304 8078 9886
1124 2483 3663 4561 6316 8138 9976
1138 2522 3835 4592 6377 8143
1418 2546 3836 4609 6378 8168
1767 2565 3857 4635 6467 8228
1794 2738 3928 4714 6552 8246
1795 3075 4056 5127 6678 8413

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 10, పేజీలు : 10+4 వెల : 6.50

మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి
5లో
'సుప్రీం'కు చేరిన అదానీ వ్యవహారం

# అంతా గాంధీలే.. ఏరీ నెహ్రూలు?



## రాజ్యసభలో ప్రధాని మోడీ ఎద్దేవా!

### వారు చల్లే బురదలోనూ కమలం వికసిస్తుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదాని వ్యవహారంపై పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ చర్చకు పట్టుబడుతున్న తరుణంలో రాజ్యసభలో గురువారం ప్రధాని మోడీ చేసిన ప్రసంగం ఆద్యంతం కాంగ్రెస్‌పై విమర్శలతో కొనసాగింది. మీరు ఎంతమేర బురదజల్లినా కమలం వికసిస్తూనే ఉంటుందని, మీరుజల్లిన బురదనుంచే మా కమలం వికసిస్తుందన్న అంశం గుర్తుంచుకోవాలని ఎద్దేవాచేసారు. గాంధీవారసులమని చెప్పుకునే నేతలు భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ అన్న సంగతి తెలిసిందేనని, గాంధీ అని పేరుపెట్టుకున్నవారు నెహ్రూ అని ఎందుకు పెట్టుకోరని ఆయన ప్రశ్నించారు. ఎక్కడయినా నెహ్రూ ప్రస్తావన తీసుకురాకపోతే వారు ఎంతో నిరాశకకు గురవుతారని, అలాంటి నాయకులు తమ పేర్లకు ఇంటిపేరుగా నెహ్రూపేరును ఎందుకు పెట్టుకోరని ప్రధానిమోడీ ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గురువారం రాజ్యసభలో మాట్లాడుతూ ≫2



# పేల్చుతారా?

## కూల్చడమే కాంగ్రెస్ విధానమా!

### ఆ పార్టీ వైఖరి ఏమిటో చెప్పాలి
### ఎవరు సిఎం అయితే వారిదే ప్రగతి భవన్
### కేంద్రం కుట్రను భగ్నం చేసి సింగరేణిని కాపాడుకుంటాం: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌కు చెందిన ఒక నాయకుడు ప్రగతి భవన్‌ను పేల్చివేస్తామని ప్రకటించడంపై ఆపార్టీ వైఖరి ఏమిటో చెప్పాలని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నిలదీశారు. ప్రగతి భవన్ పేల్చడమే వారి విధానమా అని ప్రశ్నించారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై కాంగ్రెస్ సభ్యులు చేసిన ఆరోపణలపై గురువారం మంత్రి మండిపడ్డారు. ధరణిని రద్దు చేయడం, ప్రగతి భవన్‌ను బద్దలు గొట్టడం, బాంబులతో పేల్చేయాలనడం కాంగ్రెస్ విధానామా అన్నారు. సిఎం ఎవరు అయితే వాళ్లు ప్రగతి భవన్‌లోనే ఉంటారని స్పష్టం చేశారు. గత 6 ఏండ్లలో 30 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగితే ఈ ఏడాదిన్నర కాలంలోనే 23.92 లక్షల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషనన అయ్యాయని వివరించారు. అన్నీ సవ్యంగా జరిగితే ఎవరూ మాట్లాడరని, ఏదోఎక్కడో ఒక చిన్న లోపం జరిగితే బూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని విమర్శించారు. ఫార్మాసిటీ భూముల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని అన్నారు. అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫార్మాసిటీలో భూములపై కాంగ్రెస్ అడ్డగోలుగా మాట్లాడి ఐ స్టాండ్ కరెక్టడ్ అని అందంగా ఇంగ్లీషులో చెబితే ఎలా అని ప్రశ్నిచారు. తప్పుడు వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీలో భూములను 8 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి 1.30 కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారనే కాంగ్రెస్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇది నిరాధరామైనవని, వాటిని ఉపసంహరించుకోవాలన్నారు. ఒక్క ఎకరం కాదు ఒక్క సెంటు కూడా ఇలా అమ్మిట్లు నిరూపించాలని తెలిపారు. నిరూపించకపోతే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అడ్డగోలుగా బ్లాక్ మెయిల్ దందాలు, పట్వారీ వ్యవస్థను తిరిగి తీసుకొచ్చేందుకే ధరణిని రద్దు చేస్తామంటున్నారని విమర్శించారు. సింగరేణిని ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ కుట్రను భగ్నం చేస్తామని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులతో పాటు అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ≫2



## రాజ్యసభ చైర్మన్ సీటులో పరుగుల రాణి

### పిటి ఉషకు అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పెద్దల సభలో అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రముఖ అథ్లెట్ పిటి ఉష గురువారం చైర్మన్ కుర్చీలో కూర్చొని, రాజ్యసభ కార్యకలాపాలను పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన విడియోను ఉష ట్విట్టర్‌లో షేర్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ చెప్పిన విధంగా గొప్పస్థానం ఇంకా గొప్పబాధ్యతను కలిగి ఉంటుంది. రాజ్యసభ సెషన్‌ను నిర్వహిస్తున్నప్పుడు నాకుఅలాంటి భావనే కలిగింది. ప్రజలునాపై ఉంచిన నమ్మకంతో ఈ ప్రయాణంలో మరింత పరిణితి సాధిస్తాను అని బాధ్యతలు నిర్వహిస్తోన్న విడియోను షేర్ చేశారు. దీంతో ఆమెకు అభినందన సందేశాలు వెల్లువెత్తాయి. గర్వంగా ఉంది ఉష. నువ్వు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నాం. మరోసారి చరిత్ర సృష్టించు. నువ్వు మహిళలందరికీ స్ఫూర్తి అంటూ పోస్టులు పెడుతున్నారు. రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమయంలో వైస్ చైర్‌పర్సన్స్ కమిటీలోని సభ్యులు ఎవరో ఒకరు సభా అధ్యక్ష బాధ్యతలు చూస్తారు. గతేడాది రాజ్యసభకు నామినేట్ అయిన పిటి ఉష. ఈ కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు. వయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా పేరొందిన ఆమె, ఆసియా గేమ్స్‌లో పలు మార్లు స్వర్ణ పతకం సాధించారు. 1984 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. భారత ఒలింపిక్ సంఘం తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

# 10% నిధులు విద్యకే



### ప్రతి గ్రామానికి ఫ్లోరైడ్ రహిత తాగునీటిని అందిస్తున్నాం
### 60 యేళ్లల్లో చేయని అభివృద్ధిని ఎనిమిదేళ్లల్లోనే చేసి చూపించాం
### శాసనమండలిలో బడ్జెట్‌కు సమాధానమిచ్చిన మంత్రి హరీష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యకు రూ. 29,616 కోట్లను కేటాయించినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శాసనమండలిలో చెప్పారు. బడ్జెట్ నిధుల్లో ఇది 10.20 శాతం అని తెలిపారు. విద్యకు తక్కువ నిధులు కేటాయించారని శాసనమండలిలో కొందరు సభ్యులు అనడంతో మంత్రి సమాధానమిచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై శాసనమండలిలో బుధవారం, గురువారం చర్చించగా.. చర్చల అనంతరం మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు. గురువారం శాసనమండలి సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే బడ్జెట్‌పై చర్చను కొనసాగించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. చర్చలో బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, ఎల్ రమణ, యాదవ రెడ్డి మాట్లాడారు. అనంతరం మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సకల జనుల సంక్షేమం, సమీకృత సమ్మిళిత సమగ్ర సుస్థిర అభివృద్ధి ఉందన్నారు. బడ్జెట్‌లో ఎక్కువ శాతం నిధులు పేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం నిధులు కేటాయించాం. రాష్ట్రం ఏర్ప డినప్పుడు జీఎస్‌డీపీ రూ. 4.50 లక్షల కోటున్న ఉంటే ఇప్పుడు రూ. 13.50 లక్షల కోట్లకు చేరిందన్నారు. కేంద్రం అప్పులు పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం జీడీపీలో 55.9 శాతం ఉంటే ప్రస్తుత సంవత్సరం 56.2 శాతానికి పెరిగింది. కేంద్రం నుండి 1.25 లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా.. గత ఏడాదిలో రూ. 38 వేల కోట్లు రాలేదన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పేరుతో రూ. 15,033 కోటన్ల మేర రుణాల్లో కోత పెట్టిందని మండిపడ్డారు. రైతుల మోటార్లకు మీటర్ల పెట్టకపోవడంతో రూ. 16,653 కోట్లను ఇవ్వలేదనానరు. విద్యుత్‌కకు సంబంధించి ఏపీ నుండి రూ. 17, 800 కోట్లు, ఎపికి ఇచ్చినట్లుగా ఎఫ్ఆర్‌బిఎం కింద రూ.17,800 కోట్లు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు రూ. 1,350 కోట్లను కేంద్రం ఇవ్వలేదని తెలిపారు. మిషన్‌భగీరథకు రూ. 19,205 కోట్లు.. మిషన్ కాకతీయకు రూ. 5 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినప్పటికీ కేంద్రం ఇవ్వలేదన్నారు. తమది రైతు రాజ్యం. రైతు కండ్లతో చూసి, రైతు హృదయంతో స్పందించి, రైతు మనసుతో ఆలోచించే ఒక రైతు బిడ్డ కేసీఆర్ నెలకొల్పిన రాజ్యమన్నారు. తెలంగాణలో ఎనిమిదేళ్లలో సాగుకు రూ. 1.92 లక్షల కోట్లుఖర్చు చేశామన్నారు. వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్‌లో కోతలే కోతలని.. ఎరువుల సబ్సిడీని రూ. 50 వేల కోట్లకు కోత పెట్టిందన్నారు. సూపర్ రిచ్ తదితర కార్పొరేట్ వర్గాలకు సర్ చార్జిని 37 శాతం నుండి 25 శాతానికి తగ్గించింది కానీ రైతు పథకాల్లో మాత్రం కేంద్రం కోతలు పెట్టిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరేళ్లలో మిషన్ భగీరథ అన్ని ఇళ్లకు త్రాగు నీరు ఇచ్చామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా వేసవిలో కూడా చెరువులు అలుగు పారుతున్నాయన్నారు. గత ఏడాది 500 ఏళ్లలో పడనంత వాన పడినప్పటికీ ఒక్క చెరువు కట్టలు తెగలేదన్నారు. ఇది మిషన్ కాకతీయ సాధించిన విజయమన్నారు. తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాల్లో కింది నుంచి 6వస్థానంలో ఉన్నామన్నారు. కేంద్రం ప్రతి మనిషిపై రూ. 1,39,956 అప్పుభారం మోపిందన్నారు. కేంద్రంలో ఇప్పటికే 19 లక్షల ఉద్యోగాలు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 4 లక్షల 7 వేల కోట్ల ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేసిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో కేవలం 3 డయాలసిస్ కేంద్రాలు ఉండగా.. ఇప్పుడు 104 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మన ఊరు- మన బడికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని కొందరు సభ్యులు ప్రశ్నించారని.. నాబార్డు ద్వారా రూ.1000 ≫2

# 2 ఎమ్మెల్సీ సీట్లకు మార్చిలో పోలింగ్

## 16న నోటిఫికేషన్


**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో ఖాళీ కానున్న 2ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) షెడ్యూల్‌ను జారీ చేసింది. ఈనెల 16న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీచేయనుంది. మార్చి13న పోలింగ్‌ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంతోపాటు.. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలను నిర్వహించనున్నారు. రెండు స్థానాలకు మార్చి 13న పోలింగ్‌ను నిర్వహించి.. మార్చి 16న కౌంటింగ్ నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఈసీఐ గురువారం విడుదల చేసింది. ఫిబ్రవరి 16న ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనుంది. ఫిబ్రవరి 23 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 24న స్క్రూటీని నిర్వహిస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 27 తుది గడువుగా ప్రకటించారు. మార్చి 13న పోలింగ్‌ను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. మార్చి 16న కౌంటింగ్ చేపడతారు. మార్చి 21 నాటికి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు ఈసీఐ షెడ్యూల్‌ను జారీ చేసింది. తెలంగాణలోని 2 ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని 13 ఎమ్మెల్సీ స్థానాలకు కూడా ఎన్నికలను నిర్వహించనున్నారు. ఏపీలో 2 ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, 3 పట్టభద్రుల ఎమ్మెల్సీలకు, 8 స్థానిక సంస్థల ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరగనున్నాయి.

**పోటీలో 15 మంది!**

మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికవేడి పెరిగింది. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన సంఘాలు ఎన్నికల ప్రచారంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నోటిఫికేషన్ నుంచి ఎన్నికల వరకు కేవలం నెలరోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఇకపై వారు ప్రచారాన్ని విస్తృతం చేయనున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. కొన్ని చిన్నచిన్న సంఘాలు, ఇతర అధ్యాపక సంఘాలు సైతం తాము ≫2

## వెయ్యి కోట్లతో మహీంద్రా వెహికల్ తయారీ కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి9:** మహీంద్రా అండ్ మహీంద్రా తన లాస్ట్ మైల్ మొబిలిటి ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం జహీరాబాద్‌లో ఉన్న తన ప్లాంట్‌కి అనుబంధంగా ఈ నూతన తయారీ ప్లాంట్ రానున్నట్లు తెలిపింది. గురువారం ఈ మేరకు మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా కంపెనీ తన లాస్ట్ మొబిలిటీ వ్యాపారంలో భాగంగా 3,4వీలర్ వాహనాలను తయారు చేయనున్నట్లు తెలిపింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ప్రకటన తర్వాత జరిగిన చర్చల్లో భాగంగా మహీంద్రా అండ్ మహీంద్రా ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రస్తుతం జహీరాబాద్‌లో ఉన్న తయారీ ప్లాంట్‌ను విస్తరించేందుకు ఈ అవగాహన ఒప్పందం ఉపకరిస్తుంది. సుమారు 1000కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ విస్తరణ ద్వారా 1000మందికి ఉపాధి ≫2



**మెరిసే నీళ్లు!:** టాంక్‌బండ్ జలసోయగాలకు మరింత మెరుగులు దిద్దారు. గురువారం ఏర్పాటు చేసిన అందమైన ఫౌంటేయిన్‌లతో హుస్సేన్‌సాగర్‌కు కొత్త కళ వచ్చింది.


# మీడియా అధినేత రాజేష్ అరెస్టు

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు.. ఐదుగురు నిందితుల బెయిలు పిటిషన్‌పై తీర్పు వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్‌స్కాంలో గురువారం మరోకీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఢిల్లీకి చెందిన చారియట్ మీడియా అధినేత రాజేష్ జోషిని అరెస్టు చేసింది. ఇదే కేసుకు సంబంధించి బుధవారం ఈడీతోపాటు సిబిఐ ఇద్దరిని అరెస్టు చేయగా తాజాగా మరొకరిని ఈడీ కటకటాల్లో నెట్టింది. దీంతో రెండు రోజుల్లో ముగ్గురు అరెస్టయినట్లయ్యిం ది. మరోవైపు ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి ఢిల్లీ తీహార్ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న ఐదుగురి బెయిలు పిటిషన్‌పై ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఫిబ్రవరి 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలిక్కర్ స్కాంలో ఈడీ దూకుడు పెంచింది. కొన్ని నెలలుగా విచారణకే పరిమితమైన ఈ విభాగం అధికారులు వరుసగా రెండు రోజుల్లో ఇద్దరు ఉన్నతస్థాయి వ్యక్తులను అరెస్టు చేసింది. గురువారం ఢిల్లీకి చెందిన చారియట్ మీడియా అనే సంస్థ అధినేత రాజేష్ జోషిని అరెస్టు చేయడంతోపాటు ఆయన్ను జైలుకు తరలించింది. రాజేష్ జోషి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో సన్నిహిత సంబంధాలు కలిగివున్నట్లు ఈడీ అభియోగం మోపింది. లిక్కర్ స్కాంలో మద్యం వ్యాపారుల నుంచి వసూలు చేసిన డబ్బులను గోవాలో ఎన్నికల కోసం ఆప్ ఖర్చు చేసిందని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ డబ్బులను రాజేష్ జోషి ఖర్చు చేసినట్లుగా ఈడీకోర్టుకు వెల్లడించింది. రాజేష్ జోషి అరెస్టుతో ఆప్‌కు చెందిన మరికొందరు నేతలు ≫2

## నాలుగు హైకోర్టులకు చీఫ్‌జస్టిస్‌ల నియామకం

### కేంద్ర న్యాయశాఖకు కొలీజియం సిఫారసులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** సుప్రీంకోర్టు కొల్లిజియం నాలుగు హైకోర్టులకు ప్రధా నన్యాయమూర్తులను నియమించాలని కేంద్రానికి సిఫారసుచేసింది. కొల్లిజియంలోని ఇతర సభ్యులు జస్టిస్ ఎస్‌కె కౌల్, కెఎంజోసెఫ్‌లు రెండురోజులక్రితమే సమావేశం అయిఅర్హులైన సీనియర్లనను పరిశీలించారు. జస్టిస్ అపరేష్‌కుమార్‌సింగ్ త్రిపుర హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించాలనిసూచించారు. వీరితోపాటే పాట్నా, హిమాచల్‌ప్రదేశ్, గువాహతి హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులనియామకానికి కూడా పేర్లను కొల్లిజియం సిఫారసుచేసింది. జస్టిస్ కె వినోద్ చంద్రన్‌ను పాట్నాహైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సబీనాపేర్లను సిఫారసుచేసింది. అలాగే జస్టిస్ సందీప్ మెహతాను గువాహతి హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా నియమించేందుకు కేంద్ర న్యాయశాఖకు సిఫారసులు పంపించింది. కొల్లిజియం సిఫారసులను సర్వోన్నత న్యాయస్థానం వెబ్‌సైట్‌లో కూడా అప్‌లోడ్‌చేసింది. ≫2



## 11న ఐపిఎస్‌ల దీక్షాంత్ పెరేడ్

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాక

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఇండియన్ పోలీసు సర్వీస్ (ఐపిఎస్) 74వ బ్యాచ్ అధికారుల దీక్షాంత్ పరేడ్ శనివారం నాడు జరగనుంది. నగర శివార్లలోని శి వరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమి (ఎన్‌పిఎ)లో జరగనున్న ఈ పరేడ్‌కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజ రు కానున్నారు. పరేడ్ సంబంధించిన వివరాలను అకాడమి డైరక్టర్ ఎ.ఎస్ రాజన్ గురువారం మీడియాకు వెల్లడించారు. అకాడమిలో ఈ సందర్భంగా జరిగిన స మావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పరేడ్‌లో 195 మంది అధికారులు పాల్గొంటున్నారని, ఇందులో 166 మంది ఐపిఎస్ అధికారులు కాగా 29 మంది విదేశీఅధికారులు వున్నారని తెలిపారు. విదేశీ అధికారుల్లో నేపాల్‌కు చెందిన వారు ఐదుగురు, భూటాన్‌కు చెందిన వారు ఆరుగురు, మాల్దీవులకు చెందిన వారు ఎనిమిది మంది, మారిషన్‌కు చెందిన వారు పది మంది వున్నారని ఆయన చెప్పారు. మొత్తం ఐపిఎస్ అధికారుల్లో 129 మంది పురుషులు కాగా 37 మంది మహిళలు వున్నారని ఆ యన వెల్లడించారు. ఈసారి దీక్షాంత్ పరేడ్ ఆలస్యం కావడానికి గత ఏడాది కరోనా వల్ల శిక్షణ ఆలస్యంగా మొదలయ్యిందని రాజన్ తెలిపారు. యువ ఐపిఎస్ అధికారులకు మొదట 15 వారాల పాటు ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి అకాడమిలో శిక్షణ ఇవ్వగా అనంతరం 50 వారాలు పోలీసు అకాడమిలో కఠిన శిక్షన ఇవ్వడం జరిగిందని, దీని తరువాత మరో 30 వారాలపాటు వారికి కేటాయించబడిన రాష్ట్రాలలో క్షేత్రస్థాయి శిక్షణ ఇచ్చామని, చివరగా పది వారాలు తిరిగి అకాడమిలో శిక్షణ ఇచ్చామని ఆయన తెలిపారు. 74వ బ్యాచ్ అధికారులు 2022 మార్చి 28వ ≫2

వార్త

కొన్ని విషయాలను వెళ్లగక్కేముందు ప్రవర్తన, ప్రదేశం, సమయం అనే మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-సాది

# ఫీజుల భారం తగ్గించలేరా?

ఒడ్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థల పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. మరొకపక్క ఈ ఫీజులభారం మోయలేమని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని సందర్భాల్లో రోడ్లెక్కుతున్నారు. పాలక పెద్దలను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. కానీ ఇవేమీ పట్టనట్లుగా కొన్ని యాజమాన్యాలు వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంకా పరీక్షలు పూర్తికాలేదు. పరీక్షలకు తేదీలు మాత్రమే ప్రకటించారు. కానీ వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. కొన్ని యాజమాన్యాలు ఫీజులు రెట్టింపు చేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కేజీకి లక్షలాది రూపాయలు వసూలు చేసేపాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమత అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఏయే పాఠశాలల యాజమాన్యాలు ఇలా అధికఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో గతయేడాది ఫిర్యాదు చేశారు. అంతకుముందు కూడా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులతో సంబంధిత అధికారులు, మంత్రులు చర్చలు కూడా జరిపారు. కానీ యాజమాన్యాలను మాత్రం ఈ దోపిడీ నుంచి అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల పేర్లతో వసూలు చేయసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా సంస్థలను అమ్ముకునే దుర దృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాల మోత కూడా పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోయింది. ఈ విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. కానీ రానురాను పెరిగిపో తుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సం బంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకపోయింది. అందుకే చట్టాల అవసరాలు అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతి దాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోనిప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్‌లు, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించు కోవడం లేదు. ఇరుకుగదుల్లో, గాలి, వెలుతురు లేకుండా ఉన్న భవనాల్లో నడుపుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి కూడా దాదాపు ఇరవైకి పైగా కళాశాలలకు గుర్తింపు లేదని ఆ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వేరే గుర్తింపు పొందిన కళాశాలల నుంచి పరీక్షలు రాయాలని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాలు ఇచ్చింది. ఇంతకాలం ఏమిచేసినట్టు? తీరా పరీక్షలు వస్తున్న సమయంలో ఆదేశాలు వస్తే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? పాఠశాలలు కూడా ఎన్నో అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహా టంగా బోర్డుపెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల ఒప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఎప్పుడో ఒకసారి విద్యాసంవత్సరం ఆరంభంలో అలాంటి పాఠశాలల్లో చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్ట లేకపోతున్నారో అర్థంకాదు. ఉన్నత విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామా న్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు అన్ని ఖర్చులతో కలిసి పది లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే లక్షలాది మందిఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. మెడికల్ సీటు ఎనభై లక్షలనుంచి కోటి వరకు అమ్ము కుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియంది ఏమీలేదు. అంతా బహిరంగమే. చదివినవారిని, చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగాచెప్తారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు



### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటి స్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి,నిజాయితీ,న్యాయం,మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టనివారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్ష సాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు,పాలొళ్లవంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో,అబద్ధమేమిటోతెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్‌చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్నిచిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందుధర్నాలు,గొడవ చేస్తున్న సందర్భాలుఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూచీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలు పెట్టారు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు,గూండాలు,అవినీతిపరులు, నేరచరితగలవారు కోటీశ్వరులను గెలిపించారు. వారిచేతులకి అధికారాన్ని అందించారు. ఇలా చేసి ప్రజలువాలా పెద్దతప్పుచేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మంత్రి ధర్మాన వ్యర్థ ప్రేలాపనలు!

చంద్రబాబు వస్తే ముందు తుపాకీ పేలేది వలంటీర్ మీదేనని మంత్రిధర్మాన బెదిరింపులు హాస్యాస్పదంగా ఉన్నాయి. వలంటీర్ల మీద విశ్వాసం లేకే వారి మీద నిఘా పెట్టారు. వారిపై ఓ చదువు, సంధ్యలేని మరో క్లస్టర్ ఇన్‌ఛార్జిని నియమించారు. అధికారంలోకి వస్తే వలంటీర్లకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు ఇప్పటికే చెప్పారు. నిజానికి ఈ వలంటీర్లుగా సేవలు కొనగిస్తున్న వారంతా వైకాపా కార్యకర్తలుకాదు. కుటుంబాలు గడవక వేన్నీళ్లకు చన్నీళ్ల తోడైనట్లుగా జీవనం కోసం గతిలేక విధులు నిర్వహిస్తున్నారు. వారి మీద వార్డు మెంబర్ల నుంచి మంత్రుల వరకు పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ ఒత్తిళ్ల తట్టుకోలేక గడచిన మూడు సంవత్సరాల్లో యాభైశాతం మంది గుడ్‌బై చెప్పారు. ఇంకా చెప్పాలంటే ఈ అసమర్థ పాలనతో వలంటీర్లతోసహా ఎవరూ సంతోషంగా లేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అందరిని ఆకర్షిస్తున్న ప్లాస్టిక్ దుస్తులు

ప్రధాని మోడీ నిన్నటి రోజున ధరించిన నీలిరంగు జాకెట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందుకు కారణం ఆ జాకెట్ వాడిపారేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేయడం. ఆ జాకెట్ ధరించి ప్రధాని మోడీ పార్లమెంటుకు హాజరు కావడం ప్రపంచఅధినేతలకు స్ఫూర్తిదాయకంకావాలి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈ జాకెట్‌ను ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో ప్రధానిమోడీకిబహుకరించింది. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న భారతదేశ ప్రధాని రీసైకిల్ చేసిన బాటిళ్లతో తయారైన వస్త్రం ధరించడం అందరికీస్ఫూర్తిదాయకం. కేవలం28 బాటిళ్లతో ఒక వ్యక్తికి అవసరమైన దుస్తులు తయారు చేయవచ్చని తయారీ సంస్థ తెలిపింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో,రాష్ట్రంలోనిరుద్యోగంరోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40ఏళ్లలో కెల్లా గరిష్ట స్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనామీ వారి వార్షిక నివేదికఆందోళన కలిగిస్తోంది. కరోనా సమయంలో మూతబడిన అయిదులక్షలచిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు,నగరాల్లో నిరుద్యోగశాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య అందేనా?

**ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాట కీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగ తులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపా ధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి.**

దండంరాజు రామచందర్ రావు

భారతదేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు, పునాదులు వంటివి కూడా. అలాంటి గ్రామాల్లో ఉన్న యువకులకు ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని దానముల కంటే విద్యాదానం గొప్పది. విద్య లేనివాడు వింత పశువు అను సామెతలు వాడుకలో ఉన్నాయి. అందుకోసం భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను విస్తృతస్థాయిలో ఏర్పాటు చేయాలి. ఫలితంగా అధిక యువ జనాభా ఆర్థిక వ్యవస్థకు దోహదకారిగా ఉంటుంది. గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో విద్య చాలావరకు మెరుగుపడింది. చాలా మంది పిల్లలకు పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల సంఖ్య, హాజరు రెండూ అత్యధిక స్థాయిలో ఉన్నాయి. పిల్లల ఉచిత, నిర్బంధ విద్య (ఆర్‌టిఇ) చట్టం, 2009 విద్యార్థులకు నాణ్యమైన విద్యకు భరోసా కలిగిస్తున్నది. ఈ చట్టం ఫలితంగా అన్ని ప్రాంతీయ, సాంస్కృతిక, సామాజిక ఆర్థిక సంస్థల్లో సవాళ్లు, విస్తారమైన మానవ వనరుల నిజమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, దేశాన్ని విద్యాపరంగా వెనుకబడి ఉంచకుండా దోహదం చేస్తున్నది. ప్రతి సంవత్సరం దాదాపు 30 మిలియన్ల మంది యువత దేశంలో జోడించబడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను సాధించకపోతే భారతదేశం అధిక యువజనాభా ఆర్థిక వ్యవస్థకు నిరోధకంగా ఉంటుంది. విద్యను మెరుగుపరచడం అనేది పెట్టుబడికి కీలకమైన అంశం. దాని యువ శ్రామికశక్తిని ప్రభావితం చేయడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ప్రాథమిక విద్యలోని బలహీనమైన పునాది లక్షలాది మంది పౌరుల జీవితాలను, వృత్తిని, ఉత్పాదకతను పెడదారిన నడిపిస్తుంది. జనాభాలో దాదాపు 80 శాతం మంది గ్రామీణంలో నివసిస్తున్నందున అక్కడ విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాఠశాలలకు హాజరయ్యే గ్రామీణ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఐదవ తరగతి తరువాత చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మంది విద్యార్థులు రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవలేకపోతున్నారని, సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని వివిధ నివేదికలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా గణితం పఠనం స్థాయి మరింత అతి తక్కువ స్థాయిలో ఉంటున్నది. భారతదేశంలోని గ్రామీణ విద్యావ్యవస్థను పీడిస్తున్న కొన్ని ప్రధాన సమస్యలు నాణ్యత, బోధనా అభ్యాస సౌకర్యాలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించినవి. ఉపాధ్యాయుల కొరత, గైర్హాజరు, బోధనలో నాణ్యతాలోపం నేరుగా అభ్యాసన ఫలితాలపై ప్రభావం చూపుతుండగా, తరగతి గదులు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, ఆటస్థలాలు,మరుగుదొడ్లు, నీరు మొదలైన వాటిలో పేలవమైన, సరిపోని మౌలిక సదుపాయాలు కూడా నాణ్యమైన విద్యను అందించడానికి, తయారు చేయడానికి ఆటంకం కలిగి



స్తాయి. ఫలితంగా పిల్లలు ఈ పాఠశాలపై ఆసక్తి కనపరచడం లేదు. భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడానికి ప్రాథమిక, గ్రామీణ స్థాయిలలో పునాది వేయాలి. కాబట్టి విద్య,నాణ్యత మొదటి నుండి అద్భుతమైనదిగా ఏర్పరచాలి. బోధనా విధానంలో ప్రతిభను పెంపొందించే విధానాల నుంచి విద్యావ్యవస్థలో పూర్తి సంస్కరణ అవసరం. ఉపాధ్యాయులు విద్యకు వెన్నెముక. ఉత్తమ ఉపాధ్యాయులను నియమించడానికి వారిని నిమగ్నమైన, ప్రేరణంగా ఉంచడానికి, వారిని మరింత జవాబుదారీగా చేయడం ద్వారా వారి గైర్హాజరీని తగ్గించడానికి, వారి నైపుణ్యాలను పెంపుదల చేయడానికి క్రమం తప్పకుండా సేవా శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. పాఠశాలల్లో ముఖ్యంగా గ్రామాలలో విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి, పాఠశాల పాఠ్యాంశాల్లో పాఠ్యేతర కార్యకలాపాలు, వినోదాత్మక అభ్యాస వ్యాయామాలు ఉండాలి. విద్య, పాఠ్యపుస్తకాలను ఆసక్తికరంగా మార్చాలి. వారి సంస్కృతి, వారి సంప్రదాయాలు, విలువలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా ఉండాలి. తద్వారా వారికి చదువుపై ఆసక్తి ఏర్పడుతుంది. ఉచిత విద్య ఉన్నప్పటికీ చాలా మంది డ్రాప్-అవుట్ల వెనుక ఉన్న కారణాలను కనుగొనాలి. ఎందుకంటే ఇది పురోగతి రహదారికి ఆటంకంగా ఉంటుంది. విద్య, ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఖచ్చితంగా సహాయకరంగా ఉంటుంది. వీధి నాటకాలు, తల్లిదండ్రులతో త్రైమాసిక ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి తన జీవితంలో రాణించగలడు. ఆడపిల్లల చదువుకు పెద్దపీట వేయాలి. మన దేశంలో బాలికా విద్య అభివృద్ధి చెందినప్పటికీ ఈ రంగంలో చాలాకృషి చేయాల్సి ఉంది. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాటకీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగతులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపాధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి. సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హత లేని ఉపాధ్యాయుల సమస్యను కూడా పరిష్కరించవచ్చు. గ్రామీణ పాఠశాలల్లో డిజిటల్ కంప్యూటర్, ఎయిడెడ్ విద్యను ప్రవేశపెట్టిన ప్రతిచోటా డ్రాపౌట్ రేట్లు చాలావరకు తగ్గాయి. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో అనేక కార్యక్రమాలు గ్రామీణ భారతదేశాన్ని సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. అత్యవసర భావంతో సరైన పరిష్కార చర్యలు చేపట్టాలి. గ్రామీణ పిల్లలకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించాలి. తద్వారా వారు దేశ నిర్మాణ ప్రక్రియలో పాల్గొనగలుగుతారు. భావి భారత పౌరులుగా ఎదగడానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని అనడంలో సందేహం లేదు. ●

# పేదలకు మరింత భరోసా ఇచ్చిన బడ్జెట్

సంపత్ గడ్డం

తెలంగాణ రాష్ట్రం అంతా ఉత్కంఠగా ఎదురుచూసిన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ దేశం నివ్వెరపోయేలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం 9 సంవత్సరాల్లోనే దేశ ప్రపంచ స్థాయి గుర్తింపును అందుకోగలిగింది. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువస్తున్న అనేక సంక్షేమ ఆవిష్కరణలు అనే విషయాన్ని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రం. నీళ్లు, నిధులు నియామకాల విషయంలో విద్య, ఉద్యోగ, రైతాంగాన్ని ఉమ్మడి రాష్ట్రంలో పూర్తిగా నిర్లక్ష్యం జరిగి నామరూపాలు లేకుండా తెలంగాణను విధ్వంసం చేసే ప్రయత్నం జరిగింది. కానీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే మాటను సాక్ష్యాత్కరిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి అభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. మానవీయ పథకాలలో గుణాత్మక మార్పుకోసం కెసిర్ అహర్నిశలు కృషి చేస్తున్నారనడానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటే సాక్ష్యంగా నిలుస్తుంది. కేంద్రం చేయని పని తెలంగాణ చేసి చూపుతుంది. దేశంలో ఉన్న ప్రభుత్వ పెద్దోళ్లకు అండగా నిలిచే ఎన్నికల పద్ధులతో వివక్షకు పాల్పడుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేదలను పెద్దోళ్లుగా నిలిపేలా ఈసారి బడ్జెట్ ఉండడం పేదలకు నిజంగా కొండంత ధైర్యాన్నిచ్చినట్లయింది. గత సంవత్సరం మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2లక్షల 56వేల కోట్లు కాగా ఈసారి అదనంగా దాదాపు మూడు లక్షల కోట్లకు దగ్గరగా 2 లక్షల 90వేల 396 కోట్లు ప్రవేశపెట్టి పేదల, బడుగు, బలహీన వర్గాల గుండెలకు అండగా నిలబడింది. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ ప్రగతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపచేసేలా ఆర్థికభరోసా ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి ఓ మోడల్ రాష్ట్రంగా అభివృద్ధి పరుచుకుంటూ సంపదను పెంచుతూ పేదలకు పంచుకుంటూ పోతుంది. ఎటువంటి అంకెల గారడీ లేదు. ఎటువంటి ప్రలోభాలులేవు. ఒకనాడు వ్యవసాయమంటేనే దండగా అని భావించే పరిస్థితులు. కరెంటు కష్టాలు, నీటి సమస్యలతో తల్లడిల్లిన నేల నేడు అన్నపూర్ణగా విరసిల్లుతుంది. యేటేటా రైతును రాజును



చేసేందుకు బడ్జెట్ ఉంచుతోంది. నాడు ఆత్మహత్యలు కలిగిన తెలంగాణగా ఉంటే నేడు తెలంగాణ రైతన్న దేశానికి అన్నం పెట్టేస్థాయికి ఎదిగారు. ఈసారి రైతాంగానికి కెసిఆర్ పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌సబ్సిడీలు మాఫీతోపాటు వ్యవసాయానికి 26వేల కోట్లు కేటాయించడంతోపాటు రైతురుణ మాఫీకి ఆరువేల కోట్లు కేటాయించి వారిని అగ్రస్థానంలో ఉంచారు. ఒకనాడు పేదోళ్లు చదవడానికి ఏ అవకాశం లేని తెలంగాణలో నేడు 1002 గురుకులాల ద్వారా ఐదు లక్షల మంది విద్యార్థులు ఇంగ్లీషుమీడియం విద్యనభ్యసించడం పేదోళ్ల ఇళ్లల్లో విజ్ఞానవంతమైన కాంతులు ప్రకాశించేలా కృషి జరుగుతుంది. అందుకోసం మరింత మెరుగైన విద్యాప్రమాణాలు పెంచి రేపటి గుణాత్మక సమాజానికి విద్యనే ప్రధాన ఆయుధం కాబట్టి విద్యాశాఖకు 19వేల 90కోట్లు కేటాయించడం తెలంగాణ విద్యారంగం అతితొందరలోనే ఆధునీకరణ సాధిస్తుందని చెప్పవచ్చు. వైద్యం అందక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని దిక్కులేని పరిస్థితుల్లో నుంచి నేడు సాంకేతిక ప్రమాణాలతో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందుతుంది. వైద్యం,ఆరోగ్య సంక్షేమానికి 12వేల కోట్లు కేటాయించడమంటే ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ముఖ్యంగా దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పు తెచ్చే పథకం దళితబంధు. ఒకప్పుడు ట్రాక్టర్, కారు డ్రైవర్లుగా ఉన్న దళితులు నేడు వాటికి యజమానులు అవుతున్నారు. 10 లక్షల యూనిట్‌తో దళితులను వ్యాపారవేత్తలుగా చేయడానికి కృషి ముమ్మరంగా సాగుతోంది. అందుకు 17,700 కోట్ల బడ్జెట్ ఉండడం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఎస్సీల సంక్షేమానికి ఎస్సీ ప్రత్యేకనిధి కింద 36వేల 750 కోట్లు కేటాయించడం శుభపరిణామం. ఎస్టీ ప్రత్యేక నిధి కింద 15వేల 233 కోట్లు, మహిళాశిశు సంక్షేమానికి 2131 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 2200ల కోట్లు కేటాయించి సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి గుండె నిబ్బరం ఇచ్చేలా తెలంగాణ సర్కారు మరోసారి రూపకల్పన చేయడం శుభపరిణామం. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారింది. తను ఎదుగుతూ ప్రపంచస్థాయి పరిశ్రమలకు తెలంగాణ వేదికగా నిలుస్తోంది. అడుగడుగునా దగాపడ్డ తెలంగాణ నేడు అద్భుత శక్తిగా అవతరిస్తుంది. ఆధునికతతో తెలంగాణ విజ్ఞానవంతంగా రాణిస్తుంది. పల్లెల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి పరిచయం చేస్తూ తెలంగాణ గొప్పశక్తిగా అవతరిస్తున్నది. అసలైన దేశ సంపదగా కృషి చేయాలి. ●

# ఎగువభద్ర నిర్మాణంతో ఎడారి కానున్న రాయలసీమ

డా.యం. సురేష్‌బాబు

బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేయకున్నా 29.5 టిఎంసి నీటిని వినియోగించుకోవడానికి అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటక ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కర్ణాటక ఎగువ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారిగా మారుతుంది. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడంతో తెలుగు రాష్ట్రాలకు నీటి కష్టాలు తప్పవు. కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది. నిత్యం కరవులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంతవరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే 'ఎగువభద్ర' వల్ల రాయలసీమఎడారిగా మారనున్నది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది. రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌనముద్రలో ఉన్నారు. రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిసి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నాయి. తుంగ,భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పైభాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో అప్పర్ భద్ర మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ,భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటకలోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు, 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చెరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టుప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ. 21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా ఉన్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను,అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసిలు, రెండవ దశలో 29.9 టిఎంసిల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్‌లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కింద ఉన్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ



మీద ఏమాత్రం గౌరవం లేని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అప్పర్ భద్ర నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటకలోని కరవుప్రాంతాలను అభివృద్ధి చేయడంకంటే ఈప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందడమే ప్రధానఅంశంగా ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం జరగడం లేదు. కృష్ణా,తుంగభద్ర నదులలో నీరుఉన్నా ప్రతియేటా రాయలసీమకు కరవు తప్పడం లేదు. ప్రభుత్వాలు ప్రకటనలు, బూటకపు వాగ్దానాలకే పరిమితమయ్యారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో సిద్ధేశ్వరం అలుగు ఉద్యమం స్ఫూర్తితో చట్టబద్ధ నీటిహక్కుల సాధనకు ప్రజా ఉద్యమం చేసి సిద్ధేశ్వరం అలుగు సాధించేవరకు పోరాడాల్సిన అవసరం ఉంది. దాదాపు శతాబ్దం పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం. ఫలితంగా రతనాల సీమగా ఉండాల్సిన రాయలసీమ నేడు కరవుసీమగా మారి ప్రపంచం ముందు సాయం కోసం దీనంగా నిలబడిన దైన్యస్థితి. రాయలసీమకు నికరజలాల కేటాయింపులో అన్యాయం జరిగింది. అదే సందర్భంలో 133.7 టిఎంసిలలో కనీసం సగం నీటిని కూడా వాడుకోలేకపోతున్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కి ఉన్న 32.5 టిఎంసిలలో 17,18 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. ఎల్‌ఎల్సీ 29.5 టిఎంసిలలో 11 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. కెసి కెనాల్‌కు 39.9టిఎంసిలు ఉండగా ప్రభుత్వం కాకి లెక్కలుచెప్పి 50,60టిఎంసిలు డ్రా అవుతున్నట్లు చూపిస్తున్నారు. కాని వాస్తవంలో 15 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. భైరవానితిప్ప 4.9 టిఎంసిలలో కేవలం 0.5 టిఎంసిలు వాడుకుంటున్నారు. ఎన్‌ఆర్బీసీలో 19 టిఎంసిలు ఉన్నా అందులో ఉపయోగించుకుంటున్నది 7,8 టిఎంసిలు మాత్రమే. స్థూలంగా చెప్పాలంటే రాయలసీమకు అధికారికంగా హక్కుగా ఉన్న 133.7 టిఎంసిలలో దాదాపు సగం అంటే 65 టిఎంసిలను వాడుకోవడం లేదు. దీని ఖరీదు వరిపంట అయితే కనీసం 5,6లక్షల ఎకరాలు, అదే డ్రిప్ లాంటి వ్యవసాయం అయితే 13లక్షల ఎకరాలు పంట నీటిని వాడుకోలేని పరిస్థితి. ఇవికాక శ్రీశైలంలోని క్యారి ఓవర్ కింద 60 టిఎంసిలు, పట్టిసీమ నిర్మాణం ద్వారా 45 టిఎంసిలు, పులిచింతల ద్వారా ఒప్పందం మేరకు 54 టిఎంసిలు, వాడుకోవాలి. అంటే దాదాపు 159టిఎంసి ఇంకా రాయలసీమ వాడుకోవడానికి అవకాశం ఉంది. అధికారికంగా ఉన్న 133.7 టింఎసిలనే వాడుకునే ఏర్పాట్లు లేనప్పుడు ఇంకా అవకాశం ఉన్న 159 టిఎంసిలను ఎలా వాడుకోవాలి. నీటి నిల్వ చేసుకునే ఏర్పాట్లు తగినంతగా సీమలో లేవు. అవకాశం ఉన్న శ్రీశైలంలో 854 అడుగుల ఎత్తుకు నీటిని ఉంచకుండా 69 జిఓ ద్వారా 834 అడుగుల వరకు నీటిని కృష్ణాడెల్టాకు తీసుకువెళ్లుతుండడం వలన సీమకు నీటి కష్టాలు వచ్చాయి. అందుకే జి.ఓ 69ని రద్దు చేసి శ్రీశైలం నీటి మట్టాన్ని 854 అడుగులు ఉండేలా చూడాలి. శ్రీశైలంకి 86 కిలోమీటర్ల పైన 860 అడుగుల ఎత్తులో సిద్ధేశ్వరం అలుగును నిర్మించాలి. సీమపైన ఇతర రాష్ట్రాలు ప్రాజెక్టులు కడుతున్నాయి. అవి తర్వాత కాలంలో నికర జలాల ప్రాజెక్టులుగా మారిపోతే సీమకు నీటిమీద కనీస హక్కుకోల్పోతుంది. శ్రీశైలం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం పూడికవల్ల 140 టిఎంసిలు తగ్గింది. శ్రీశైలం భద్రత రీత్యా ఒత్తిడి తగ్గించాల్సిన అవసరాన్ని సిడబ్ల్యూసి ఎప్పుడో గుర్తించింది. పోలవరం పూర్తి అయితే కృష్ణాడెల్టా అవసరం తీరుతుంది. కనుక రాయలసీమ శ్రీశైలం నీటిని వినియోగించే అవకాశాలు తక్కువ. తెలంగాణకు నాగార్జున సాగర్ ద్వారా99.5 టిఎంసిల నీటిని శ్రీశైలం నుంచి నీరు తీసుకునే హక్కు ఉంది. ప్రారంభంలో ఆ నీటిని తీసుకుంటే కనీస నీటి మట్టం నిర్వహణ సాధ్యంకాదు. అందువలన రాయలసీమ నీటి అవసరాలకు సిద్ధేశ్వరం ఖచ్చితంగా కీలకం. దాన్ని సాధించుకోవడం రాయలసీమ ప్రజల కర్తవ్యం. ●

# మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి

## సుప్రీంకు ముస్లిం పర్సనల్ లాబోర్డు కీలక సూచన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశంలోని మసీదుల్లో ముస్లిం మహిళలను నమాజ్ చేసుకునేందుకు ప్రస్తుతం అనుమతించడం లేదు. మరోవైపు దేశంలో మహిళల్ని ఇలా అడ్డుకోసం లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవుతున్నాయి. దీంతో ప్రార్థనాస్థలాల్లో మహిళల్ని అడ్డుకోవడం సరికాదని గతంలోనే పేర్కొంది. ఈ కారణంతోనే కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానంలోనూ మహిళల ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో మసీదుల విషయంలోనూ ముస్లిం పర్సనల్ లా బోర్డు అభిప్రాయం కోరింది. దేశంలోని మసీదుల్లో మహిళల్ని నజామ్ చేసుకునేందుకు అనుమతించడవచ్చా లేదా అనే అంశంపై తమ అభిప్రాయాన్ని అఫిడవిట్ రూపంలో చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు ముస్లిం పర్సనల్ లా బోర్డును కోరింది. దీనిపై స్పందించిన అః ల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు, మసీదుల్లోకి నమాజ్ చేసేందుకు మహిళల ప్రవేశానికి అనుమతి ఉందని గురువారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే పురుషుల్ని, మహిళల్ని ఒకే వరుసలో నమాజ్ చేసేందుకు అనుమతించే విషయంలో మాత్రం అభ్యంతరాలు ఉన్నాయని వెల్లడించింది. ఇది ఇస్లాం సుత్రాలకు విరుద్ధమని తెలిపింది. మసీదుల్లో మహిళల్ని నమాజ్‌కు అనుమతించేట్లయితే వేర్వేరు ప్రాంగణాల్లో అనుమతించాలని సుప్రీంకోర్టుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచించింది. ఇస్లాం మత గ్రంథాలు, సిద్ధాంతాలు, మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుంటే, మసీదుల్లో నమాజ్ కోసం మసీదుల్లోకి మహిళల ప్రవేశం అనుమతించవచ్చని ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎక్కడ కొత్త మసీదులు నిర్మించినా మహిళలకు తగిన స్థలం కల్పించే అంశాన్ని గుర్తుంచుకోవాలని బోర్డు ముస్లిం సమాజానికి కూడా విజ్ఞప్తి చేసింది. 2020లో ఫర్హా అన్వర్ హుస్సేన్ షేక్ అనే మహిళ సుప్రీంకోర్టులో మహిళలకు మసీదుల్లో నమాజ్‌కు అనుమతించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దేశంలోని మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశాన్ని నిషేధించే చర్యల్ని చట్టవిరుద్ధమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌ను మార్చిలో సుప్రీం కోర్టులో విచారించబోతోంది.

# సుప్రీంకు చేరిన అదానీ వ్యవహారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ సంస్థలపై హిండెన్‌బెర్గ్ నివేదిక దేశంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని లేదా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని గత కొన్ని రోజులుగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బెర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో ఓ కమిటీని ఏర్పాటు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం ముందు అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై శుక్రవారం విచారణ జరుపుతామని తెలిపింది. దీనిపై గత వారం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ గ్రూప్ సంచలన నివేదిక ఇచ్చిన ఆ సంస్థ మార్కెట్ విలువ పతనానికి కారణమైన హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ యజమాని నాథన్ అండర్సర్, అతడి అనుచరులపై దర్యాప్తునకు ఆదేశించాలని సీనియర్ న్యాయవాది ఎంఎల్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై కూడా శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడు తోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.


# త్రిపుర ఎన్నికల్లో 45 మంది కరోడ్‌పతులు

**అగర్తలా, ఫిబ్రవరి 9:** త్రిపుర అసెంబ్లీకి ఈనెల 16న జరగనున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న 259 మంది అభ్యర్థుల్లో 45 మంది కోటీశ్వరులున్నారు. 41 మందిపై క్రిమినల్‌కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్‌ప్రకటించింది. కోటీశ్వరుల్లో అధికార బిజెపికి చెందిన అభ్యర్థులు 17 మందివరకూ ఉంటే టిప్రామోతాకి చెందినవారు తొమ్మిది మంది, సిపిఎం అభ్యర్థులు ఏడుగురు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుఆరుగురు కోట్లకు పడగలెత్తితే తృణమూల్‌కాంగ్రెస్‌కు చెందిన వారు నలుగురు ఉండగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా కోటీశ్వరులేనని ఆనివేదిక చెప్పింది. త్రిపుర ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్‌వర్మ 15.58 కోట్ల ఆస్తులతో అత్యంత ధనవంతునిగా ఉన్నారు. 13.90 కోట్ల ఆస్తులతో రాష్ట్రముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్‌సాహా నిలిచారు. ఇక 41 మంది అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థుల్లో ఏకంగా ఏడుగురిపై క్రిమినల్‌కేసులున్నాయి.

# టర్కీకి రావద్దు.. సాయం పంపితే చాలు

## పాకిస్థాన్‌కు ముఖంమీదనే చెప్పిన టర్కీ

**ఇస్లామబాద్,ఫిబ్రవరి 9:** భూకంపబాధిత టర్కీ దేశంలో పర్యటించి తమ సానుభూతి సాయం అందచేసేందుకు వెళ్లాలని ప్రయత్నించిన పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు చుక్కెదురయింది. భూకంపపీడిత తమ దేశంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పాక్‌ప్రధానికి ఆతిథ్యం ఇచ్చేందుకు టర్కీ ప్రస్తుతం తుర్కియే సిద్ధంగా లేదని ఆదేశంనుంచి సందేశం రావడంతో పాక్ ప్రభుత్వ పెద్దలు అవాక్కయ్యారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు తుర్కియే మిత్రదేశం



కావడంతో ప్రధాని షరీఫ్ ఆదేశానికి స్వయంగా వెళ్లి సంఘీభావం ప్రకటించాలని నిర్ణయించారు. అయితే తుర్కియే దేశం ఇప్పటికే భూకంపం దెబ్బకు ఎంతమంది చని పోయారో తెలియదు, భారీ స్థాయిలో ఆస్తినష్టం వాటిల్లింది. సహాయక చర్యలకే సమయం సిబ్బంది చాలడంలేదు మీరు ఇక్కడ ఏముందనిచూసేందుకు వస్తారు. మీకు విఐపి సాంప్రదాయాలు ఇచ్చే పరిస్థితి లేదు మీకు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం ప్రస్తుతంసుముఖంగా లేదని పాక్ ప్రధానికి ముఖంమీదనే చెప్పినట్లు ఆదేశం సందేశం పంపించింది. తన మిత్రదేశంనుంచి ఇలాంటి సందేశం వస్తుందని పాక్ ఎంతమాత్రం ఊహించలేదు. పాక్ సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ మాట్లాడుతూ ప్రధాని షరీఫ్ అంకారా బయలుదేరి వెళతారని, తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌ను కలిసి సంఘీభావం తెలుపుతారని ప్రధాని పర్యటన కారణంగా ఎపిసి సమావేశం వాయిదాపడిందని చర్చించి తర్వాత తేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. కానీ కొద్ది గంటల తర్వాతే తుర్కియే ప్రధాని ప్రత్యేక సహాయకుడు ఆజమ్‌జమీల్ ట్వీట్ ఆశ్చర్యం అనిపించింది. షరీఫ్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం సుముఖంగా లేదని ఆమె తెలిపారు. సహాయక సిబ్బందిని పంపిస్తే చాలని మీరు రానవసరం లేదని ఆమె ట్వీట్‌చేసారు. దీనితో తమ ప్రధాని టర్కీ పర్యటన వాయిదాపడిందని పాకిస్థాన్ కవర్‌చేసుకోవాల్సి వస్తోంది.

# భారతీయ పౌరసత్వం వదులుకున్న వారు 16 లక్షలు

## తొమ్మిదేళ్లలో యేటికేడాది పెరుగుతున్న దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** విదేశాంగశాఖపరిధిలో నమోదయిన వివరాలప్రకారం 2011నుంచి సుమారు 16 లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ పార్లమెంటుకు వివరించారు.



2018లో ఈ సంఖ్య 1,34,561 మంది కాగా 2019లో 1,44, 017మంది, 2020లో 85,256, 2021లో 1, 63,370 మందివరకూ భారతీయ పౌర సత్వాన్ని త్యజించారని ఆయన తెలిపారు. గత ఏడాది అక్టోబరువరకూ చెప్పాలంటే 1,83,741 మంది తమ భారతీయపౌరసత్వం వదులుకున్నారని తెలిపారు. 2011నుంచి మొత్తంగా సాలీనా కలిపిన గణాంకాలు 16,21,561 మంది భారతీయ పౌరసత్వం వదులుకున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు మినహా ఇతర దేశాలనుంచి భారతీయపౌరసత్వం తీసుకున్నవారు 2015లో 93మంది, 2016లో 153, 2017లో 175, 2018లో 129, 2న019లో 113, 202027, 2021 42 మంది భారతీయ పౌరసత్వం తీసుకోగా గత ఏడాది మొత్తంగా 60 మంది భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తుచేసుకున్నట్లు తెలిపారు.

# ఆటో లారీ ఢీ: ఐదుగురు విద్యార్థులు మృతి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 9:** ఛత్తీస్ ఘర్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. కాంకేర్‌జిల్లా భాను ప్రతాప్‌పూర్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. మరో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. భాను ప్రతాప్‌పూర్ కాంకేర్‌మధ్యకోరేర్ సమీపంలో ఆటోను లారీఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు గాయ పడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం సంఘటనా స్థలానిక ఇచేరుకుని దర్యాప్తుప్రారంభించింది. ప్రమాదంపై కేసును కూడా నమోదుచేసారు.

# భారత్‌పై ఆంక్షలు విధించబోం

## రష్యా చమురు కొనుగోలుపై అమెరికా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** రష్యా నుంచి చమురు దిగుమతుల్ని భారత్ గణనీయంగా పెంచుకుంటోంది. ఈ విషయంలో పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లకు ఏమాత్రం తలొగ్గకుండా వ్యవహరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో ఆయా దేశాలు రష్యా చమురుపై విధించిన ఆంక్షల్ని భారత్ అవకాశంగా మార్చుకుంది. పలు దేశాల నుంచి వ్యక్తమైన విమర్శలకు స్వతంత్ర విదేశాంగ విధానంతో గట్టిగా బదులిస్తోంది. తాజాగా అమెరికా ఈ వ్యవహారంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు విధించే ఆలోచనేమీ లేదని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖలో ఐరోపా, యురేషియా వ్యవహారాలను పర్యవేక్షించే అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ కరెన్ డాన్‌ఫ్రెడ్ చెప్పారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు చాలా బలమైనవని తెలిపారు. ఉక్రెయిన్ ప్రజలకు భారత్ అందిస్తున్న మానవతా సాయాన్ని డాన్‌ఫ్రెడ్ కొనియాడారు. ఇది యుద్ధాలకు సమయం కాదని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ప్రధాని మోడీ హితవును కూడా స్వాగతిస్తున్నామన్నారు. **అందుకే ఆంక్షలు విధించబోం:** మాస్కో నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోళ్లపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఈ దశాబ్దం చివరికల్లా రష్యా చమురు, గ్యాస్ 50శాతానికి తగ్గిపోతుందని డాన్‌ఫ్రైడ్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలపై ప్రత్యేక ఆంక్షల వల్ల అంతర్జాతీయంగా పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చునని తెలిపారు. అందుకే రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎలాంటి ఇబ్బందిలేదని స్పష్టం చేశారు. రష్యా చమురుపై విధించిన ఆంక్షల ఫలితం ఇప్పటికే కనిపిస్తోందన్నారు. ఆ దేశ బడ్జెట్‌లో లోటు ద్వారా ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. **రష్యా నుంచే 28శాతం:** రష్యా నుంచి మన దేశానికి ముడిచమురు దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరాయి. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకర్ వొర్టెక్సా ఇటీవల వెల్లడించింది.


తెలంగాణ ప్రభుత్వం
**సూపరింటెండెంట్ వారి కార్యాలయము, నీలోఫర్ ఆసుపత్రి, హైదరాబాద్**
ఆర్.సి.నెం. Plg/NHW&C/2023 **సంక్షిప్త టెండరు** తేదీ: 09.02.2023
ఈ ఆసుపత్రికి సంబంధించిన పాడయిపోయిన పరికరాలు మరియు సర్వీసు చేయ వీలులేని వస్తువుల కొనుగోలు కోసం పేరొందిన కంపెనీలు/సంస్థల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములు ఈ ఆసుపత్రి యందు 13.02.2023 నుండి 20.02.2023 వరకు రూ. 2000/- చెల్లింపు మీదట పొందవచ్చును. టెండరు ఫారముల అమ్మకము: 13.02.2023. సమర్పణకు చివరి తేదీ: 21.02.2023. సీల్డు టెండర్లు తెరచుట: 22.02.2023న ఉ.11.00గం.లకు ఈ ఆసుపత్రి యొక్క బోర్డురూము యందు.
DIPR.No.3475-DP/CL/Advt/1/2022-23 తేదీ: 09.02.2023 సం/-. సూపరింటెండెంటు.



తెలంగాణ ప్రభుత్వం
**మునిసిపల్ కౌన్సిల్, బొల్లారం వారి కార్యాలయం, సంగారెడ్డి జిల్లా.**
ఆర్.నెం. E1/ /BOLM/ కొటేషన్/2022-23 **కొటేషన్ ప్రకటన** తేదీ:08.02.2023
పనిపేరు: బొల్లారం మునిసిపాలిటీ యందు MGF 2022-23 క్రింద వివిధ సామర్థ్యాలు గల (HP) యొక్క V6 ల సరఫరా మరియు డెలివరీ మరియు ఇతర ఓపెన్‌వెల్ మరియు సబ్‌మెర్సిబుల్ పంపుసెట్లు. సీల్డు కొటేషన్ల సమర్పణకు చివరి తేదీ: 13.02.2023, సమయం: మ. 3.00గం.లు. ఏదేని ఇతర వివరములకు బొల్లారం మునిసిపాలిటీని పనివేళల యందు సంప్రదించవచ్చును. సంప్రదించాల్సిన మొబైల్స్:9949689529. అసిస్టెంట్ ఇంజనీరు:7569034801.
DIPR.No.12383-PP/CL/Advt/1/2022-23 తేదీ: 09.02.2023 సం/-. కమిషనరు, బొల్లారం మునిసిపాలిటీ.



తెలంగాణ ప్రభుత్వం
**తూప్రాన్ మునిసిపాలిటీ కార్యాలయము, తూప్రాన్, మెదక్ జిల్లా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన**
వ.నెం.1. నిట్ నం. E1/NIT/MCT/2022-23, వివరము: తూప్రాన్ మునిసిపాలిటీ యందు నిర్దిష్టపరచిన అభివృద్ధి పనులను నిర్వహించుట. అంచనా విలువ (రూ.లక్షలలో): 34.60 లక్షలు. బిడ్‌ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 10.02.2023న మ.12.30 గం.లు. బిడ్‌ల స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం: 17.02.2023న మ.12.30గం.లు. అధికారి పేరు, చిరునామా & కార్యాలయ ఫోన్ నెం.పి.సాయిరాంరెడ్డి, MAE, ఫోన్ నెం.9866079691. తదుపరి వివరముల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్లాట్‌ఫాం https://tender.telangana.gov.in ను చూడగలరు. లేదా మేడ్చల్ మునిసిపల్ కార్యాలయాన్ని సంప్రదించగలరు.
DIPR.No.12368-PP/CL/Advt/1/2022-23 తేదీ: 09.02.2023 సం/-. మునిసిపల్ కమిషనర్, తూప్రాన్ మునిసిపాలిటీ.



**బహిరంగ వేలం ప్రకటన**
లేక్ లైన్ రేంజి, జవహర్‌నగర్ యందలి రెవిన్యూ సర్వే నెం. 84 పార్ట్, సింగాయిపల్లి గ్రామము 85 పార్ట్, తూముకుంట గ్రామము 361/8 పార్ట్, 361/9 పార్ట్, 260/పార్ట్ మరియు కౌకూరు గ్రామము 102/పార్ట్‌ల యందు 814 నెం.ల పచ్చని/ఎండిపోయిన చెట్ల నరికివేత మరియు తొలగించుటకు డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ సర్కిల్, కోర్ట్ కాంపౌండు, ఎస్.పి.రోడ్. సికింద్రాబాద్-500 003 యందు 20.02.2023 తేదిన ఉ.11.00గం.లకు బహిరంగ వేలము నిర్వహింపబడును. ఆసక్తి గల బిడ్డర్లు తెలుపబడిన చెట్లను మరియు ప్రదేశాన్ని సందర్శించేందుకు మరియు పరిశీలించేందుకుగాను స్థానిక మిలిటరీ అధికారి (మొబైల్ నెం. 9494357032) అనుమతితో అలా చేయవచ్చును. వేలమునకు సంబంధించి నియమ నిబంధనలను 15.02.2023 నుండి 17.02.2023న ఉ.11.00గం.ల నుండి సా.16.00 గం.ల వరకు ఈ కార్యాలయము నుండి ఏదేని పని దినాలలో పొందవచ్చును.
సం/-
(కపిల్ గోయల్, IDES)
డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి తరఫున
T&AP సర్కిల్, సికింద్రాబాదు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 108, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,748

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 108 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,748 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,219మంది కోలుకోగా 1781 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,748కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా,79,88,724 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది.అందులో 67,57,153మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.077 చేరింది.అందులో 40,32,654మంది కోలుకున్నారు. 40,309 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,691కి చేరింది.అందులో 35,56,610 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రాజకీయ చైతన్యం ఉన్న త్రిపురలో ఓటరుగా నమోదుకు అవాంతరాలెన్నో!



## 16న రాష్ట్రంలో పోలింగ్ 29వ యేట ఓటరుగా గుర్తింపు కార్డు వచ్చింది: శరణార్థి ధర్మేంద్రరియాంగ్

**హాడుక్‌లావో, ఫిబ్రవరి 9:** త్రిపురలో రాజకీయ చైతన్యం, స్పృహ ఎక్కువగా ఉన్నప్పటికీ ధర్మేంద్ర రియాంగ్ (29) ఇప్పటికీ ఓటు హక్కు పొందగలిగాడు. అయితే ఆయన తనకు 18 యేళ్లు రాగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంతగానో ప్రయతి ్నంచినా తాను ఏ రాష్ట్రానికి చెందినవాడో స్పష్టత లేదు. దాంతో ఆయన ఓటరుగా నమోదు కావడానికి ఇంతకాలం పట్టింది. అలాగే. జనవరి 2020లో జరిగిన చతుర్భుజ ఒప ్పందం వరకు దాదాపు 40 వేల మంది ఇతర బ్రూ గిరిజన తెగల ప్రజల మాదిరిగా ధర్మేంద్రరియాంగ్ కూడా తన ఎన్నికల గుర్తింపుపై ఉన్న అనిశ్చితిని తొలగించుకునేందుకు రెండు రాష్ట్రాలు మిజోరం, త్రిపుర మధ్య తిరుగుతూనే ఉన్నారు. ప్రస్తుతానికి వస్తే ఈ నెల 16న త్రిపురలో ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నో అవంతరాల తర్వాత తాను మిజోరంలో ఓటరుగా తన ఓటు హక్కును వినియోగించుకో బోతున్నాను. ఓటు వేయగలుగుతున్నందుకు తానెంతగానో అనుభూతి చెందుతున్నానని ధర్మేంద్ర రియాంగ్ అన్నారు. తిరువనంతపురంలోని ఓ హోటల్‌లో వంటమనిషి పనిచేసే ధర్మేంద్ర రియాంగ్ ఎంతో ఆనందంగా తన ఫొటోతో కూడా ఓటరు గుర్తింపు కార్డు ప్రదర్శిస్తున్నాడు. బ్రూ గిరిజన తెగకు చెందిన శరణార్థి కుటుంబాల్లో ఒకటైన రియాంగ్ కుటుంబంలోని అయిదుగురు నటుంబస్తిలోని హాడుక్‌లావోలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతం జాతీయ రహదారి 8కి మూడు కిలోమీటర్ల దూరంలోని త్రిపురకు చెందిన దలాయ్ జిల్లాకు దారి తీస్తుంది. కొత్తగా ఏర్పరచిన నివాస ప్రాంతంలో 11 కుటుంబాలకు పాట్లు కేటాయించగా ఆ కుటుంబాల్లో రియాంగ్ కుటుంబం కూడా ఒకటి. ఈ ప్రాంతంలో దాదాపు 60 కుటుంబాలకుపైగా ప్లాట్లు కేటాయించారు. త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల నుంచి దాదాపు 75 కిమీ దూరంలో హాడుక్‌లావో నటున్‌బస్తీ ఉన్నది. మిజోరాం రాష్ట్రంలో మమిత్ జిల్లాలోని గ్రామం నుంచి నటున్‌బస్తీకి వెళ్లాంటే ప్రజా రవాణా సదుపాయం ద్వారా ఆరు గంటలు పడుతుంది. ఈ గ్రామంలోనే ధర్మేంద్రరియాంగ్ పుట్టారు. రియాంగ్‌కు ఇప్పుడు ప్రాంతం గురించేమీ గుర్తులేదు. 1997లో గిరిజన జాతుల మధ్య చెలరేగిన హింస, విధ్వంసం కారణంగా బలవంతంగా రియాంగ్ కుటుంబం అక ్కడ నుంచి త్రిపురలోని సహాయ పునరావాస శిబిరానికి వెళ్లిపోవాల్సి వచ్చింది. నైసింగ్‌పారాలోని సహాయ పునరావాస శిబిరంలో తమ కుటుంబం ఉన్నప్పుడు తాను కేరళ నుంచి అతికష్టంగా 30 రోజులు సెలవు తీసుకుని వచ్చే వాడిని. ఓటరు గుర్తింపు కార్డ పొందడానికి తాను ఈ ప్రాంతంలో అంతకు మూడింతల సమయాని ్న గడిపాను. మొత్తానికి తాను ఓటరు గుర్తింపు కార్డు పొందానని ఈ నెల 16న తాను ఓటు వేయబోతున్నట్లు ధరేం ద్ర రియాంగ్ తెలిపారు. మిజోరాం రాష్ట్రానికి పక్కనే ఉన్న ఉత్తర త్రిపుర జిల్లాలోని కాంచన్‌పూర్, పానీసాగర్ సబ్‌డివిజన్లలోని ఆరు పునరావాస శిబిరాల్లో నైసింగ్‌పారా కూడా ఒక పునరవాస శిబిరం. అయితే ఈ శిబిరాల్లో తలదాచుకున్నవారిలో శరణార్థుల్లో తొలుత వచ్చిన శరణార్థులు దలాయి జిల్లాలోని హాడుక్‌లావో, దుక్‌లాయి గ్రామాల సమీపంలో 2021 సంవత్సరం ఏప్రిల్‌లో స్థిరనివాసం ఏర్పచుకున్నారు. రాష్ట్రంలోని 80వేల కొత్త ఓటర్లలో దాదాపు 5,645 బ్రూ గిరిజన తెగ కుటుంబాలకు చెందిన 14,054 మంది ఉన్నారని త్రిపుర ప్రధాన ఎన్నికల అధికారి కిరణ్‌కుమార్ దినకర్‌రావు గిట్టె అన్నారు. అయితే బ్రూ గిరిజన తెగల ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకునే ప్రక్రియ కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

# కొలీజియం సిఫారసులు అవసరమైతే వెనక్కి పంపించవచ్చు




## పార్లమెంటులో న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థపై కేంద్రం వర్సెస్ సుప్రీంకోర్టుమధ్య నలుగుతున్న వివాదం నేపథ్యంలో కొల్లిజియం సిఫారసులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు పార్లమెంటులో తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు కొల్లిజియంవ్యవస్థకు 10 ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని కోరినట్లుకేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటించారు. ఈ పది ప్రతిపాదనల్లో కొల్లిజియం తనముందున్న సిఫారసులనే మూడు కేసులకు చేసిందని, మిగిలిన ఏడు ప్రతిపాదనలను కొల్లిజియం అదనపు సమాచారం హైకోర్టుకొల్లిజియంనుంచి కోరిందని చెప్పారు. సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థ సిఫారసు చేసిన పది ప్రతిపాదనలను ఇటీవలే తిరిగి పరిశీలించాలని వెనక్కిపంపించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి వచ్చిన వివిధ నివేదికలు, సమాచారం ఆధారంగా కొల్లిజియం సిఫారసులు పునఃపరిశీలనచేయాలనికోరినట్లు తెలిపారు. గతంలో కూడా కేంద్రం కొన్ని కొల్లిజియం సిఫారసులను వెనక్కిపంపించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. గతంలోకూడా ఇలా వెనక్కిపంపించిన ప్రతిపాదనలను కొల్లిజియం మరోసారి పరిశీలనచేసిందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల విధానంలో హైకోర్టు చీఫ్‌జస్టిస్ పంపించిన ప్రతిపాదనలను సుప్రీంకోర్టుద్వారా న్యాయశాఖకు వస్తుందని అన్నారు. ఇద్దరు అత్యంత సీనియర్లుగా ఉన్న న్యాయమూర్తులను సుప్రీంకోర్టు నియామకాలకు సిఫారసులు అందుతాయన్నారు. అభ్యర్థులపై వచ్చిన సమగ్ర సమాచారం ఆధారంగా కేంద్ర న్యాయశాఖమంత్రి ఈ సిఫారసులను అంగీకరించడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం సమాచారాన్ని భారత ప్రధాన న్యాయమూర్తికి పంపించి ఆయన సలహా కోరతామని, తదనంతరం ప్రభుత్వం హైకోర్టులనుంచి వచ్చిన ఈప్రతిపాదనలన్నింటినీ సుప్రీంకోర్టు కొల్లిజియంకు పంపించడం జరుగుతుందని కిరణ్ రిజిజు వెల్లడించారు.

# వాజ్‌పేయి మాటలు ఇంకా రికార్డుల్లోనే

## ప్రసంగ పదాల తొలగింపులపై ఖర్గే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అమెరికాకు చెందిన హిండెన్‌బెర్గ్ సంస్థ అదానీ గ్రూప్‌పై ఇచ్చిన నివేదిక రాజకీయ దుమారం రేపుతూనే ఉంది. దీనిపై ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనేతలు పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. ఇప్పటికు రాహుల్ గాంధీ విమర్శల్లోని కొన్ని పదాలను తొలగించగా, తాజాగా మల్లికార్జున ప్రసంగం విషయంలోనూ అదే పరిస్థితి ఎదురైంది. దీనిపై ఆయన రాజ్యసభ చైర్మన్‌ను ప్రశ్నిం చారు.' నా ప్రసంగంలో ఎవరి పట్లా అమర్యాదకరమైన, నిందారోపణలు ఉన్నాయని నేను అను కోవట్లేదు. అందులోని కొన్ని పదాలను వక్రీకరించారు. మీకు అనుమానం ఉంటే, దాన్ని ఇంకో రూపంలో స్రాతవించి ఉండాల్సింది. కానీ మీరు ప్రసంగంలోని కొన్ని పదాలు తొలగించాలని చెప్పారు. గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, మారో మాజీ ప్రధాని పివి నరసింహారావుకు వ్యతిరేకంగా వాడిన పదం ఇంకా రికార్డుల్లో ఉంది' అని ఖర్గే గుర్తుచేశారు. అలాగే బుధవారం ప్రధాని ప్రసంగంపై ఖర్గే మీడియాతో మాట్లాడారు.' అదానీ అంశంపై మేం అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదు. ఆయన ఎప్పుడూ వాస్తవ సమస్యను దారిమళ్లిస్తూ మాట్లాడతారు' అని విమర్శలు చేశారు.

## చైనా చొరబాట్లపై ఆధారాలతో మాట్లాడాలి అధిర్‌రంజన్‌కు అమిత్‌షా క్లాస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత్‌లోకి చైనా చొరబాట్లు పెరుగుతున్నాయంటే లోక్‌సభలో విపక్షనేత అధిర్‌రంజన్‌చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రంగా వ్యతిరేకించారు. వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా మాట్లాడవద్దని, అధికారిక పత్రాలుంటే వాటి ఆధారంగా వ్యాఖ్యలుచేయాలని హోంమంత్రి హితవు పలికారు. పార్లమెంటులో వాస్తవాధీనరేఖ వెంబడి చొరబాట్లపై ఎందుకు చర్చించడంలేదని అధిర్‌రంజన్ లోక్‌సభలో చర్చకు తెరతీసారు.


CSB Bank

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 17th February, 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 08-02-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | Secunderabad | DESIBOYINA SUBBA RAO | 7045255 | 3 | 1402833.28 | 264.6 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

**Authorised Officer**
**CSB Bank**

TELANGANA | 10 February 2023

# మార్చి 22 నుండి శ్రీరామనవమి తిరునవాహ్నిక బ్రహ్మోత్సవాలు



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వైదిక కమిటీ గురువారం శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నికబ్రహోత్సవాల వివరాలు వెల్లడించింది. శుభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధ చతుర్ధశి + పూర్ణిమ బుధవారం వరకు అనగా 22.03.2023 నుండి 05.04.2023 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవములు జరుగనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధదశమి శుక్రవారం వరకు అనగా 22.03.2023 నుండి 31.03.2023 వరకు పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక ప్రయుక్త ద్వాదశకుండాత్మక చతుర్వేదసహిత శ్రీరామాయణ మహాక్రతువు జరుగనుందని తెలియజేశారు.

## ● 30న శ్రీరామనవమి ● 31న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవం

ఈ బ్రహోత్సవాలలో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు జరిగే క్రతువులను దేవస్థాన వైదిక వివరంగా వెల్లడించింది. 22.03.2023న పాడ్యమి, బుధవారం, శోభకృత్ నామ సంవత్సరాది "ఎఉగాది" పండుగ, సాయంత్రం నూతన పంచాంగ శ్రవణం, తిరువీధిసేవలు ప్రారంభం అవుతాయని, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక ప్రయుక్త ద్వాదశ కుండాత్మక చతుర్వేద సహిత శ్రీరామయణ మహాక్రతువు అంకురార్పణము జరుగనుందని తెలిపారు. 26.03.2023న పంచమి, ఆదివారం, ఉదయం ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం బ్రహ్మోత్సవ అంకురారోపణము, తిరువీధిసేవ, కల్పవృక్ష వాహనం కార్యక్రమాలు జరుగుతుందని పేర్కొన్నారు. 27.03.2023న షష్టి, సోమవారం, ఉదయం ధ్వజపట, భద్రకమండల లేఖనము, సాయంత్రం గరుఢాధివాసం, శేషవాహనంపై తిరువీధిసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా 28.03.2023న సప్తమి, మంగళవారం ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుఃస్థానాచర్చనము, సాయంత్రం భేరీ పూజ, దేవతాహ్వానము, బలిహరణం, హనుమద్వాహన సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 29.03.2023న అష్టమి, బుధవారం సాయంత్రం ఎదుర్కోలు సేవ, గరుఢ వాహన సేవ నిర్వహించనున్నారు. 30.03.2024న "ఎశ్రీరామనవమి, గురువారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నాం 12.30 నిమిషాల వరకు శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవము జరుగునని, సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం చంద్రప్రభ, వాహనసేవ, గజ వాహన సేవ జరుగునని పేర్కొన్నారు. 31.03.2023న ధర్మరాజ దశమి, శుక్రవారం "ఎపుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవము, శ్రీరామాయణ మహాక్రతు పూర్ణాహుతి, రాత్రి రథోత్సవము జరుగునని తెలిపారు.

01.04.2023న సర్వ ఏకాదశి, శనివారం సాయంత్రం సదస్యం (మహాదాశీర్వచనం), రాత్రి సింహవాహన సేవ జరుగునని, 02.04.2023 ద్వాదశి, ఆదివారం రాత్రి తెప్పోత్సవం, చోరోత్సవం, అశ్వవాహన సేవ జరుగునని తెలిపారు.

03.04.2023న ద్వాదశి + త్రయోదశి, సోమవారం రాత్రి ఊంజల్ సేవ, హంసవాహన సేవ జరుగునని పేర్కొన్నారు. అదేవిధంగా 04.04.2023 త్రయోదశి + చతుర్దశి, బుధవారం ఉదయం వసంతోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహన సేవ, 05.04.2023 చతుర్ధశి + పూర్ణిమ, బుధవారం ఉదయం చక్రతీర్ధం, సూర్యప్రభ వాహనం, సాయంత్రం పూర్ణాహుతి, సార్వభౌమ సేవ, శేషవాహన సేవ, ధ్వజావరోహణం, ద్వాదశప్రదక్షిణలు, ద్వాదశశారాధనలు, శ్రీపుష్పయాగం వంటి క్రతువులు జరుగునని తెలియజేశారు.

### బ్రహ్మోత్సవాల వేళ భక్తులు గమనించాల్సినవి ఇవే

పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక సందర్భంగా నూతన వాహనాలతో తిరువీధి సేవలు జరుగుతాయని, మార్చి 22 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల కారణంగా నిత్య కళ్యాణాలు, నిర్వహించరని దేవస్థాన వైదిక కమిటీ పేర్కొంది. అదేవిధంగా మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు దర్బార్ సేవలు కూడా జరుపబడవన్నారు. 26వ తేదీ నుండి ఏ ప్రిల్ 11 వరకు పవళింపు సేవలు నిర్వహించని ఆ కమిటీ తెలిపింది. ఏప్రిల్ 12న నూతన పర్యంకోత్సవం, 27న పునర్వసు శ్రీరామపునర్వసు దీక్షావిరమణ, సాయంత్రం రథోత్సవం, 28న పట్టాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు గమనించాలని కమిటీ పేర్కొన్నది.

# నగర రూపురేఖలు మార్చేందుకు ఎస్ఆర్‌డిపి పనులు

## మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరిధిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 48 వ్యూహాత్మక రహదారి పనులను చేపట్టామని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు సుధీర్‌రెడ్డి, కెపి వివేకానంద, గాంధీ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.



హైదరాబాద్ నగర వ్యాప్తంగ సిగ్నల్ ఫ్రీ కోసం ఎస్ఆర్‌డిపి పనులను చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే 48 పనులు చేపట్టామని, అందులో 42 జిహెచ్ఎంసి, ఒక హెచ్ఎండిఎ, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్ఏఐ, ఇతర ద్వారా ఐదు పనులను చేపట్టినట్లు తెలిపారు.34 జిహెచ్ఎంసి, ఒకటి హెచ్ఎండిఏ, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్ఏఐ ద్వారా ఒక పనిని పూర్తిచేసినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పనులను పూర్తి చేయాలని ఆశిస్తున్నామన్నారు. సికింద్రాబాద్-పారాడైస్, ప్యాట్నీ- కరీంనగర్ మార్గంలో డిఫెన్స్ కారణంగా పనులు ఆగిపోయాయని, ఈ సమస్యలను పరిష్కరిస్తారని ప్రశ్నించారు. ప్రగతినగర్, బాచుపల్లి తదితర ప్రాంతాలలో ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలన్నారు. హెచ్ఎండిఏ పరిధిలో హైరైజ్ భవనాలు వస్తున్నాయని, దీనికి అనుగుణంగా 10, 20 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ దశలో రూ.4300కోట్లతో 36 ఉన్నాయన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేవాలయాల విషయంలో చర్యలు తీసుకోవాలని, అవసరమైన గుజరాత్ మోడల్‌లో చట్టం తీసుకుని రావాలని సభ్యులు సుధీర్‌రెడ్డి మంత్రిని కోరారు. దేవాలయాలు దుమ్ముధూళిలో ఉండాలని ఎవరూ కోరుకోరని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. అల్కాపురి మార్గంలో ఫ్లైఓవర్ నిర్మించాలన్నారు. అదేవిధంగ డిఫెన్స్ భూములు ఉన్న చోట ఏవిధంగా ముందుకు పోవాలన్న అంశంపై చర్చిస్తున్నట్లు తెలిపారు.

# తల్లి తల నరికిన కసాయి

### జనగామ జిల్లాలో దారుణం

### పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

### భూపంచాయతీ కారణమంటున్న గ్రామస్తులు

**జనగామ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఓ వ్యక్తి ఆస్తి విషయంలో కన్నతల్లిని కత్తితో తలనరికిన సంఘటన గురువారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55)కు కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్య ఉన్నారు. భర్తరాజయ్య పదేళ్ల క్రితం చనిపోయాడు. వీరికి పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మణెమ్మ కుమార్తె లావణ్య ఇటీవల భద్రాచలానికి చెందిన ఓర్సు సాయిని ప్రేమ వివాహం చేసుకుంది. ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలోమణెమ్మ తలకు గాయమై ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని బుధవారం రాత్రి ఇంటికి చేరుకుంది. మిగిలిన ఆరు ఎకరాల భూమిని కుమారెడికి తెలియకుండా మణెమ్మ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈవిషయం కన్నప్పకు తెలిసింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచినచన తల్లి కొడుకుల మధ్య గురవారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో క్షణికావేషంలో ఈ హత్యకు దారితీసిందని తెలిపారు. హత్యచేసిన అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. ఇదిలి ఉండగా ఘటన స్థలానికి జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాసయాదవ్ చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 17 సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాలు పూర్తి

## ● మిగిలిన వాటి పనులు వేగవంతం: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయాల కోసం రూ.1581.62కోట్లు ప్రతిపాదనలు ఉంచినట్లు వాటిలో రూ.1000.53కోట్లు ఖర్చుచేసినట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆరూరు రమేష్, పద్మాదేవేందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలు 17 పూర్తయ్యాయి. మిగలిన వాటిని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. మార్చిలోపు మెదక్ ఐడిఓసి పూర్తిచేస్తామని, అధికారులతో సమావేశం నిర్వహించాలని సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అడిగారని, త్వరలోనే అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవలే ఖమ్మం కలెక్టరేట్ భవనాలకు ప్రారంభించామని, ఇక్కడి ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు వచ్చారని, ఈ భవనాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. తమ దగ్గర కూడా ఇలాంటి లేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కలెక్టరేట్ భవనాలకు అనుమతులు ఇచ్చినట్లు, వీటిలో 17 పూర్తయ్యాయని,11 పురోగతిలో ఉన్నాయన్నారు. త్వరలోనే వీటిని పూర్తిచేస్తామన్నారు.

వరంగల్‌లో అజాంజాహీ మిల్స్‌లో నిర్మించేందుకు ఎంచుకున్నామని, 25 ఎకరాలలో నిర్మించాల నుకున్నామన్నారు. కానీ అక్కడి మిల్స్ ఉద్యోగులు తమకు స్థలం కావాలంటూ కోర్టును ఆశ్రయించడంతో పెం డింగ్‌లో పడింద న్నారు. ఆరు ఎకరాలకు సం బంధించి కోర్టులో ఉందని, త్వరలోనే సదసు ఉద్యోగులకు ఇతర ప్రాంతాలలో స్థలం అలాట్‌చేసి సమస్యను పరిష్కరించి కలెక్టరేట్ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

### ధరణి రద్దు చేయాలనే నిర్ణయం వెనుక కుట్ర

ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని శాసనసభా వ్యవహారాల మంత్రి వి ప్రశాంతరెడ్డి ఆరోపించారు. బడ్జెట్ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు గురువారం మంత్రి సమాధానమిస్తూ ధరణిని రద్దుచేసి మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకవచ్చినట్లయితే లాబీయింగ్, పైరవీలు, అక్రమాలకు అవకాశం ఉంటుదన్న ఉద్దేశ్యం ఉన్నట్లు కన్పిస్తోందన్నారు.

ధరణి ద్వారా 24 లక్షల లావాదేవీలు జరిగినాయని చెప్పారు. ధరణికి సంబంధించి 90 శాతం సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పారదర్శక పాలన తీసుకొచ్చేందుకు జిల్లాలు, మండలాల వంటి వాటిని పునర్వవస్థీకరించినట్లు వివరించారు. పేదల రైతులకు సంబంధించి ధరణి ద్వారా 2 లక్షల మందికి, అలాగే సింగరేణి కార్మికుల ఇళ్ల పట్టాలు 20 వేల మందికి రెగ్యులర్ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో 44 కాలనీలకు నామమాత్ర రుసుముతో త్వరలోనే రెగ్యులర్ చేస్తామని స్పష్టం చేశారు. ఇక సాదాబైనామాలకు సంబంధించి 9 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మరో 9 లక్షల దరఖాస్తులు కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వన్‌ఫాస్ట్ సెల్యూషన్ కింద సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

# లగ్నపత్రిక రోజు దరఖాస్తు చేసుకుంటే పెళ్లిరోజే చెక్కు ఇస్తున్నాం

## మంత్రి గంగుల కమలాకర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద ఆడబిడ్డల పెండ్లిండ్లకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ ద్వారా రూ.లక్షా 1116 ఆర్థిక సహాయం అందజేస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాల కార్య క్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. లగ్న పత్రిక పెట్టుకున్న రోజు కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకుంటే పెళ్లి రోజే కళ్యాణ మండపంలో ఆర్థిక సహాయం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తున్నామన్నారు.చాలామంది పెళ్లి తరువాత దరఖాస్తు చేసుకో వడం వల్ల వాటిని 15 రోజుల్లో పరిశీలించిన తరువాత అందిస్తున్నామన్నారు. ఎక్కడా కూడా ఆర్థిక సహాయం అందజేయడంలో జాప్యం జరగడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 1.5 లక్షల ఆదాయం ఉన్నవారికి, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల ఆదాయం ఉన్న వారికి కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.



కేంద్రమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# బిసి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసిల విద్య, ఉద్యోగ, శిక్షణ ,అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య భేటీ కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి 15డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అలాగే జనాభా గణనలో కులగణన జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిరిజర్వేషన్లలను 34శాతం నుంచి 52శాతానికి పెంచాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ ,భద్రత కల్పించడానికి బిసియాక్ట్ తీసుకురావాలన్నారు. అంతేకాకుండా కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా హర్దీప్‌సింగ్ పూరి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని ప్రధానిమోదీతోపాటు ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఎన్.మారేష్, భాషయ్య, రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల్లో ఇంజినీరింగ్ పట్టభద్రులే అధికం

## మహిళా అధికారుల శాతం 23

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** శనివారం జరగనున్న 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొననున్న ప్రొబేషనరీల్లో ఇంజనీరింగ్ పట్టభద్రులే అ ధికంగా వున్నారు. మొత్తం 166 మంది ఐపిఎస్ అధికారుల్లో 114 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులే కావడం విశేషం. అంటే వీరి శాతం 69 శాతంగా వుంది. వీరి తరు వాత ఆర్ట్స్‌లో 22 శాతం మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 13గా వుంది. వీరి తరువాత సైన్స్‌లో 17 మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 11గా వుంది. కామ ర్స్‌లో నలుగురు పట్టభద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. వైద్య శాస్త్రంలో ఇద్దరు పట్టభద్రులు కాగా వీరి శాతం ఒకటిగా వుంది. ఇతర విభాగాల్లో ముగ్గురు పట్ట భద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. కాగా మొత్తం ఐపిఎస్ అధికారుల్లో 129 మంది పురుషులు కాగా వీరి శాతం 77గా వుంది. మహిళా అధికారులు 37 మ ంది కాగా వీరి శాతం 27గా వుంది. ఇక వయస్సు అంశాన్ని పరిశీలిస్తే 28 ఏళ్లు దాటిన వారు ఈసారి 72 మంది వుండగా వీరి శాతం 43గా వుంది. 25 నుంచి 28 ఏళ్ల వయస్సు కలిగిన వారు 79 మంది వున్నారు. వీరి శాతం 48గా వుంది. 25 ఏళ్లలోపు వున్నవారు 15 మంది మాత్రమే వున్నారు. వీరి శాతం కేవలం తొమ్మిది శాతంగా వుంది. ఈసారి దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొంటున్న వారిలో గతంలో ఏదైనా రంగంలో పనిచేసిన అనుభవం కలిగిన వారు 95 మంది వుండగా వీరి శాత ం 57గా వుంది. గతానుభవం లేని వారు 71 మంది వుండగా వీరి శాతం 43గా వుంది.

# రైతులకు 10 గంటలు కూడా నాణ్యమైన కరెంటు అందడం లేదు

## 13న విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా

## కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన కరెంటు కేవలం 10గంటలు కూడా అందడం లేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులకు సాగుకు కరెంటు ఇవ్వడం లేదని, అసెంబ్లీలో చర్చకు కూడా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి బృందం అడిగితే కనీసం చర్చకు అవకాశం ఇవ్వనందున నిరసనగా ఈనెల 13వ తేదిన తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ముందు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు 24గంటలకు ఉచిత కరెంటు ఇస్తున్నామని గప్పాలు కొట్టుకుందన్నారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. కనీసం 10గంటలు కూడా అందడం లేదన్నారు. ఉండే కరెంటు కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కెసిఆర్ ఆయన తాబేదారు మంత్రులను దిక్కుమాలిన ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు.

దాదాపు నెల రోజులుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నా ప్రభుత్వ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సరిగ్గా పది గంటల కూడా విద్యుత్ అందక రైతులు నానా ఇబ్బందులు పడుతుటే మంత్రులు మాత్రం ఏ మాత్రం సిగ్గు, ఎగ్గు లేకుండా శాసనసబలో 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామంటూ కారుకూతలు కూరుస్తున్నారన్నారు. మైక్రో ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని, డ్రిప్ కోసం వేలాది రైతులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. బడ్జెట్ మాత్రం రూ.1.25కోట్లు కేటాయిం చారన్నారు. వ్యవసాయ పనిముట్ల కోసం కూడా పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పంటల భీమా పథకాన్ని కూడా పూర్తిగా వదిలేశారని, దీనికి ఒక్కపైసా కేటాయించలేదన్నారు. సంప్రదాయ పంటలైన పసుపు, చెరుకు పంటలకు బడ్జెట్‌లో ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. రైతులను ఆదుకోవడానికి ఏ మాత్రం ఆలోచన చేయలేదన్నారు.

# సమస్యల ధరణిని రద్దు చేస్తాం

## ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువు
## అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సమస్యలకు నిలయంగా, లోటుపాట్లతో ఉన్న ధరణిని రద్దు చేయాలన్నదే తమ పార్టీ నిర్ణయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. శాసనసభలో రెవెన్యూ, రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, పౌర సరఫరాలు, ఎక్సైజ్ శాఖల డిమాండ్లపై గురువారం చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలను పరిష్కరిస్తార ని ఎదురు చూస్తున్నా అవి కావడం లేద న్నారు. హక్కు పత్రాలకు సంబంధించి రైతుల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ధరణి పోర్టల్ పనితనానికి ఇది నిదర్శనమన్నారు. సాగుదారులైన రైతుల పేర్లు ఇందులో కనిపించడం లేదని, మ్యూటేషన్ వంటి అన్ని అంశాలు తప్పుల తడకగా ఉన్నాయని తెలిపారు. తమ భూములు ధరణిలో కనిపించక నలుగురు రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారన్నారు. ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువుగా ధరణి మారిందని విమర్శించారు. భూములు అమ్ముకున్న వారికి సంబంధించిన పేర్లు మళ్లీ ధరణిలో ఉండటంతో వాటిని మళ్లీ ఇతరులకు విక్రయిస్తున్నారని తెలియచేశారు. తప్పొలకు సంబంధింది 5 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ధరణి సమస్యలతో తహసీల్దారు హత్యకు గురయ్యారని వాపోయారు. సర్వే నెంబర్లు, యాజమాన్య పేర్లు, తప్పుడు విస్తీర్ణం ఇలా అన్నీ తప్పుల తడకగా ఉన్నాయని వెల్లడించారు. మాజీ సైనికులకు ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను రూ. 8లక్షలకు తీసుకుని వాటిని ఫార్మసిటీ కింద 1.30 కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో పేదలకు పంపిణీ చేసిన 22 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనుక్కి తీసుకుందని, వాటిని తిరిగి ఇచ్చివేయాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలతో ఒక కమిటీని వేసి ధరణిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి బడ్జెట్‌లో ఘనంగా కేటాయింపులు చేస్తున్నా, ఖర్చుకు వచ్చే సరికి కోతలు పెడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈవిధంగానే గిరిజన సంక్షేమ శాఖలో 2019-20 నుండి వరుసగా 16, 31, 26 శాతం ఇలా ఖర్చు చేయకుండా మిగుల్చుకుంటున్నారని ఆరోపించారు. ఇక బిసిల విషయంలో మొత్తం బడ్జెట్ 2.90 లక్షల కోట్ల రూపాయలకు గాను కేవలం రూ. 6 వేల కోట్లను మాత్రమే కేటాయించారని, దీన్ని రూ. 20 వేల కోట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. బిసి ఫెడరేషన్లకు నిధులు కేటాయించడం లేదని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గిరిజనుల పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, రైతులకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు నిమిత్తం రైతులకు చెల్లించాల్సిన రూ. 300 కోట్ల బకాయిలను విడు దల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 8లక్షల కొత్త రేషన్‌కార్డు దర కాస్తు లను మంజూరు చేయాలని, బెల్ట్ షాపులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమం పట్ల అంకితభావం

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సంక్షేమం, అభవృద్ధిలో తెలంగాన రోల్ మోడల్‌గా ఉందని చెప్పారు. వివిధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా శాసనసభలో గురువారం మంత్రి సమాధానమిస్తూ కేంద్రం నుండి ఎటువంట సహకారం లేకున్నా తెలంగాణ ప్రగతిలో దూసుకుపోతోందన్నారు. దారిద్ర్యం అనుభవిస్తున్న దళితుల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధును తీసుకొచ్చారని చెప్పారు. దళిత చైతన్య జ్యోతి స్ఫూర్తితో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దళిత కుటుంబానికి ఉపాధి కల్పన కోసం 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా గ్రాంట్‌గా ఇస్తున్నామన్నారు. అనివార్యంగా దెబ్బతిన్న లబ్దిదారుల కుటుంబాలను ఆదుకునేందుకు దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దళిత బంధు ద్వారా మినీ డైరీలు, గొర్రెలు, మేకలు, ట్రాక్టర్లు, సెంట్రింగ్ తదితర స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ దళిత బంధు కింద 38,323 మంది లబ్దిదారులకు 4,191.8 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లఓ 17,700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.

# మార్చి చివరి వారం నుంచి గొర్రెల పంపిణీ

## ● జీవాల పెంపకానికి 75 శాతం సబ్సిడీ
## ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు డిడి కట్టిన వారితో పాటు కొత్త వారు కూడా డిడిలు కట్టాలని అందరికి గొర్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం 75శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, 25శాతం లబ్దిదారుల భరించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గొర్రెల పెంపకానికి ప్రాదాన్యత ఇస్తుందన్నారు. దాదాపు ఐదు వేల కోట్లకు పైగా ఖర్చుచేస్తుందని, రూ.1250 లబ్దిదారులకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5.5లక్షల నుంచి 10.88లక్షల మెట్రిక్ టన్నుల మాంసం పెరిగిందన్నారు. రెండవ విడుత గొర్లను ఎప్పటికి ఇస్తారు? అంటూ సభ్యులు ధర్మారెడ్డి, రవిశంకర్, సండ్ర వెంకటవీరయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రూ.5000కోట్లతో ఈ ప్రాజెక్టును తీసుకున్నామన్నారు. సొసైటీలు కూడ చాలా తక్కువగా ఉండేవన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఇస్తామన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. పలు ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నామన్నారు. ప్రారంభంలో కొన్ని సమస్యలు ఉండేవని, ఇప్పుడు సద్దుమణిగాయన్నారు. పక్క రాష్ట్రాల నుంచి సంపద తెచ్చుకోవాలన్నారు. తెలంగాణలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కొన్ని వేల సంఖ్యలో గొర్లు వచ్చాయని, ఇప్పుడు ఎగుమతి చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. మార్చి చివరి వారి నుంచి ఏప్రిల్ మొదటి వారంలో గొర్లపంపిణీ ఉంటుందన్నారు. అమ్ముకోవడం కాదు, సంపదను పెంచుకోవాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. 1.25 లక్షల యూనిట్ ధర్ ఉంటే దాన్ని 1.75లక్షలకు పెరిగిందన్నారు. మార్చి చివరి వారం నుంచి గానీ, ఏప్రిల్ నుంచి ప్రారంభించి నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తామన్నారు.




# ప్రజాసమస్యలపై చర్చించేందుకు సిద్ధంగాలేని సర్కారు

## గొంతు పోయేలా అరిచినా స్పీకర్ పట్టించుకోవడం లేదు : భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ ఇచ్చిన వాయిదా తీర్మాణాన్ని స్పీకర్ తిర్కరించడాన్ని సిఎల్పీ నేత భట్టివిక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, సీతక్కలతో కలిసిన ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని అన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నా మంటున్న ప్రభుత్వం కనీసం నాలుగు గంటలైనా ఇవ్వడం లేదన్నారు. ఇదే విషయంపై చర్చకోసం గొంతు పోయేలా అరిచినా స్పీకర్ పట్టించుకోవడం లేదని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్నా స్పీకర్ కనీసం తమవైపు చూడటం లేదని అందుకే నిరసన తెలుపుతూ సభనుంచి భయటకు వచ్చామని చెప్పారు. ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రైతులకు కరెంట్ ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని తాము ఇచ్చిన తీర్మాణాన్ని స్పీకర్ చూడకుండానే తిరస్కరించారన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ డిస్కంలు విద్యుత్ ఎక్స్చేంజ్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం ముందు పెట్టిందా లేదా అని ప్రశ్నించారు. కరెంట్ గురించి చర్చించాలని వాయిదా తీర్మాణం ఇస్తే పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు 24గంటల విద్యుత్ ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు.

# 24 గంటల విద్యుత్ సరఫరా అబద్ధం

## రైతులకు 8-9 గంటలకు కూడా రావట్లేదు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** విద్యుత్‌పై అసెంబ్లీలో మంత్రులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్‌ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ..24గంటల విద్యుత్ ఇస్తున్నట్లు సభలో పచ్చి అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. కనీసం 8,9గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. రైతులు సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ సభ్యులు కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలని అప్పుడైనా ధర్నాలు కనపడతాయని ఎద్దేవా చేశారు. కరెంట్ కోతలు నిజం తెలుసుకునేందుకు గ్రామాలకు అఃలపక్షాన్ని తీసుకెళ్ళాలని డిమాండ్ చేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ..మంత్రులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని విమర్శించారు. కనీసం రోజుకు 13గంటల కరెంటన ఇచ్చి ..రైతులను ఆదుకోవాలన్నారు. కరెంట్ కోతలపై చర్చ జరగాలని జీవన్‌రెడి డిమాండ్ చేశారు.

# నేటి నుంచి ప్రజాగోస-బిజెపి భరోసా

## 11వేల శక్తి కేంద్రాల్లో కార్యక్రమాలు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సి న సమయం ఆసన్నమైందని అందుకే శుక్రవారం నుంచి ప్రజా గోస బిజెపి భరోసా యాత్రకు శ్రీకారం చుట్టినట్లు బిజెపి నేతలు ప్రకటించారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సిఎం కెసిఆర్ ఫక్తు రాజకీయాలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. తన కుటుంబ సభ్యులు కుంభకోణాలు చేస్తూ అవినీతి రారాజులుగా వెలుగొందుతూ ప్రజల సొమ్ము స్వాహా చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు, బాగోగులు పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె దించాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా గోస- బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ, రాష్ట్ర నాయకులు అన్ని నియోజకవర్గాల్లో ముఖ్యఅతిథులు పాల్గొం టున్నారన్నారు. ఉదయం 10గంటలకు కుకట్‌పల్లి జరిగే కార్నర్ మీటింగ్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, మహబూబ్‌నగర్ నియోజ కవర్గంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, సనత్‌నగర్ నియోజక వర్గంలో సాయంత్రం సునీల్ బన్సాల్, శేరిలింగంపల్లిలో బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్‌రావులు పాల్గొంటారని అన్నారు.

# ఐదు రోజుల్లో ప్రాక్టికల్ పరీక్షలు

**ఇప్పటి వరకు ఏర్పాటు కాని, జిల్లా పరీక్షల కమిటీలు**

**పట్టించుకోని ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు**

**కమిటీల ఏర్పాటుపై స్పందించని బోర్డు కార్యదర్శి**

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతాయి. మరో 5 రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానున్నప్పటికీ ఇప్పటి వరకు జిల్లా పరీక్షల కమిటీ(డీఈసీ)లను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేయలేదు. ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం ఇంటర్ బోర్డు డెక్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్‌లోని ప్రాక్టికల్ పరీక్షలతోపాటు.. వార్షిక పరీక్షల నిర్వహణ కోసం ప్రతి ఏడాది డెక్ లను ఏర్పాటు చేస్తారు. పరీక్షలకు కనీసం 10 రోజుల ముందుగా ఏర్పాటు చేస్తే గానీ అందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కమిటీలు పర్యవేక్షించుకోవడానికి అవకాశం ఉంటుంది. కానీ పరీక్షలకు మరో 5 రోజులే సమయం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కూడా కమిటీలను ఏర్పాటు చేయలేదు.

కమిటీలను ఏర్పాటు చేస్తే .. ఆయా కమిటీలు పరీక్షా కేంద్రాలను ఎంపిక చేస్తాయి. ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాటు చేసిన కేంద్రాలను పరిశీలించి వాటిలో ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించడానికి తగిన సౌకర్యాలు ఉన్నాయా? లేదా? అనేది పరిశీలిస్తారు. అలా పరిశీలించిన అనంతరం పరీక్షలకు సంబంధించిన కేంద్రాలను ఫైనల్ చేస్తారు. ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా పరీక్షల కమిటీలే వార్షిక పరీక్షలకు కూడా కొనసాగుతాయి. కానీ ఇప్పటి వరకు జిల్లా పరీక్షల కమిటీలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేయలేదు. ఎన్ని ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తారనేది కూడా ఇప్పటి వరకు ప్రకటించలేదు. జిల్లా పరీక్షల కమిటీలకు ఆయా జిల్లా ఇంటర్ విద్యాధికారులు(డీఐఈవో) ఛైర్మన్లుగా ఉంటూ.. జిల్లాలోని సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, సీనియర్ ఫ్యాకల్టీతో కలిపి కమిటీని ఏర్పాటు చేస్తారు. పరీక్షా కేంద్రాలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఇద్దరు ప్రిన్సిపాల్స్‌ను.. ఇద్దరు సీనియర్ లెక్చరర్లను కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారు. ఈ కమిటీలు ప్రాక్టికల్ పరీక్షలతోపాటు.. వార్షిక పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తాయి. గతంలో జిల్లా పరీక్షల కమిటీల్లో సీనియారిటీని కాకుండా తమకు ఇష్టమైన వారిని కమిటీలో సభ్యులుగా నియమించారని.. ఈసారి అలా కాకుండా సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని జిల్లా పరీక్షల కమిటీలను ఏర్పాటు చేయాలని కొద్ది రోజుల క్రితం ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు ఇంటర్ బోర్డు కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. కానీ ఇప్పటి వరకు కూడా జిల్లా పరీక్షల కమిటీలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేయలేదు.

**కమిటీలపై స్పందించని ఇంటర్ బోర్డు కార్యదర్శి**

రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన జిల్లా పరీక్షల కమిటీ(డీఈసీ)లను ఎప్పటి లోగా ఏర్పాటు చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను వార్త ప్రతినిధి ఫోన్‌లో సంప్రదించగా.. స్పందించలేదు. ఎప్పటిలోపు కమిటీలను ఏర్పాటు చేస్తారని ఫోన్ ద్వారా సంక్షిప్త సమాచారం(ఎస్ఎంఎస్) రూపంలో కోరినప్పటికీ కూడా స్పందించలేదు.

# మాదకద్రవ్యాల కట్టడిలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రికార్డు

- యేడాది కాలంలో 13 మంది విదేశీయులు సహా 198 మంది డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు
- ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సిబ్బందికి నగదు రివార్డులు అందించిన కొత్వాల్



కొత్వాల్ నుంచి నగదు రివార్డులు అందుకుంటున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:** మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపేందుకు ఏర్పాటైన హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడుతోంది. గత ఏడాది అంటే 2022లో జంట నగరాలలో 104 మాదకద్రవ్యాల కేసులకు సంబంధించి 13 విదేశీ డ్రగ్స్ స్మగ్లర్లతో పాటు 185 మంది స్వదేశీ డ్రగ్స్ స్మ గ్లర్లను కటకటాల్లో నెట్టింది. ఇదే సమయంలో పది మంది మాదకద్రవ్యాల రవాణా దారులను కూడా జైలుకు పంపింది. దీంతో పాటు మాదకద్రవ్యాలకు బానిసలుగా మా రిన 1075 మందిని కూడా అరెస్టు చేసింది. ఇందులో అనేక మంది స్మగ్లర్లుగా కూ డా వున్నారు. అరెస్టయిన విదేశీ స్మగ్లర్లలో ముగ్గురు నైజీరియన్‌లతో పాటు ఇద్దరు ఐ వరీ కోస్ట్ దేశాని కి చెందిన వారు, సుడాన్‌కు చెందిన వారు ఒకడు వున్నారు. గోవాతో పాటు ముంబాయిలో తిష్ట వేసిన మాదకద్రవ్యాల మాఫియా డాన్ ఎడ్విన్ సహా పలువురిని ఈ విభాగం అరెస్టు చేసింది. ఈ విభాగం చేబట్టిన అనేక ఆపరే షన్ల వల్ల గోవా, ముంబాయిలో డ్రగ్స్ మాఫియా పునాదులు కుప్పకూలాయి. మాదకద్రవ్యాల స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ సిబ్బందికి ఈ సందర్భంగా గురువారం కొత్వాల్ ఆనంద్ నగదు రివార్డులతో సత్కరించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి, పరిపాలనా విభాగం డిసిపి సునితా రెడ్డి, నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌స్పెక్టర్లు రమేష్ రెడ్డి, రాజేష్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ వింగ్ అద్భుతంగా వుందని కొనియాడారు. ఇదే సమయంలో ప్రజలు కూడా తమ వంతుగా మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని, వీటికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలని ఆయర కోరారు.

## సచివాలయ ప్రారంభోత్సవ వేడుకలపై

# మంత్రులు, ఎమ్మెల్యేలతో మంత్రి కెటిఆర్ సన్నాహక సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** సచివాలయ ప్రారంభోత్స వ వేడుకలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరా బాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులతో గురువారం అసెంబ్లీ లాబీల్లో సమావేశమయ్యారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సచివాలయ ప్రారంభ అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి 10వేల మంది హాజరయ్యేలా చూడాలన్నారు. జన సమీకరణ కోసం ఈనెల 13న గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రతి నియోజకవర్గానికి ఇన్‌చార్జీలుగా నియమిస్తామన్నారు. ఇన్‌చార్జ్‌లు 13 నుంచి 17 వరకు వారికి కేటాయించిన నియోజకవర్గాల్లోనే ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. సచివాలయ ప్రారంభోత్స వ, పరేడ్ గ్రౌండ్ సభను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అష్టావధాని అష్టకాల నృసింహా రామశర్మ కన్నుమూత

## సిఎం కెసిఆర్, మంత్రి హారీశ్‌రావు సంతాపం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 9:** ప్రముఖ సాహితీవేత్త, ఆధ్యాత్మిక వేత్త, అష్టావధాని అష్టకాల నృసింహారామ శర్మ(80) కన్ను మూశారు. గురువారం ఉదయం శర్మకు గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. నృసింహారామ శర్మ అష్టావధానిగా ప్రఖ్యాతి గడించారు. అష్టావధానంతో సమకూరిన డబ్బుతో అనంతసాగర్‌లో సరస్వతి ఆలయాన్ని కట్టించారు. అష్టావధాని అష్టకాల నృసింహారామ శర్మ మరణం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ సంతాపం ప్రకటించారు. ఆధ్యాత్మిక, సాహితీవేత్తగా ఆయా రంగాలకు వారు చేసిన సేవలు చిరస్మరణీయమని సిఎం పేర్కొన్నారు. అష్టకాల అథ్యాత్మిక సాహిత్య కృషి... సిద్దిపేట ప్రాంత కీర్తి ప్రతిష్ఠలను మరింతగా ఇనుమడింప చేశాయన్నారు. వారితో తనకున్న అనుబంధాన్ని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అష్టకాల నృసింహారామశర్మ మృతి పట్ల మంత్రి హారీశ్‌రావు సంతాపం ప్రకటించారు.



శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాధవానందస్వామి

# 'కల్మషంలేని మనసుతో అలోచిస్తే ప్రశాంత జీవితం మన సొంతం'

**సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ప్రశాంతతో కూడిన జీవితం సాగలంటే కల్ముషంలేని మనసుతో అలోచించాలని మాధవానందస్వామి ఉద్బోదించారు. సంగారెడ్డి సమీపంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానము తృతీయ వార్షికోత్స వ కార్యాక్రమాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగే కార్యాక్రమాలలో భాగంగా గురు వారం రెండో రోజు కార్యాక్రమాలకు మాధవానంద సరస్వతీస్వామి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అలయంలో పూజలు నిర్వ హించి, భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలో పూజలు నిర్వహించే భక్తులు, ఇక్కడ మనసులో నిలుపునే ప్రశాంతతను బయటి ప్రపంచంలో కూడ ఆచరిం చాలని, నిస్వార్థంతో సేవలేచేసే వారి మనుసులు ఏప్పుడు ప్రశాంతంగా ఉంటాయని అన్నారు. ప్రజలు ఇగోల నుండి బయటకు రావలని సూచించారు. వాసవిమాత వైశ్యులకే పరిమితంఅనే భావననుండి బయటకు రావాలని, వాసవీమాత అందరికి ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా మాధవానంద స్వామి కరకమలములతో, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ రచించిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ శతకం పుస్తకాన్ని ఆవిష్క రించారు. పుస్తక రచయిత శంకరనారాయణతో పాటు, కార్యాక్రమానికి పుల్లూరు ప్రకాష్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ అధ్యక్షత వహించగా, తోపాజి అనంతకిషన్ శ్రీవాసవి మహాసంస్థాన్ చైర్మేన్ మరియు తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్య క్షులు ముఖ్యఅతిథిగా .డాక్టర్ మహేశ్వరశర్మ సిద్దాంతి విశిష్ట అతిథిగా, రాయరావు విశ్వేశ్వర్‌రావు ఆత్మీయ అతిథి, కార్యాక్రమ నిర్వహణ బాధ్యులుగా, దోర్బల బాలశేఖరశర్మ సీనియర్ జర్నలిస్టు, కవి, రచం ఏత పుస్తక సమీక్షను నిర్వహించారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

- పిఆర్‌టియు టిఎస్ ఆవిర్భావసభలో ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ .. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నట్టు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ 52వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయం దగ్గర పీఆర్‌టీయూ జెండాను రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి ఎగురవేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ సంఘం రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, గోవర్ధన్ యాదవ్, ఇన్నారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీఆర్‌టీయూ టీఎస్ పనిచేస్తుందన్నారు. సంఘం పోరాటల ఫలితంగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రామీణప్రాంత హెచ్‌ఆర్ఏ, ప్రసూతి సెలవులు, 101 పద్దు ద్వారా వేతనాలు, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, పీఎస్‌హెచ్ఎం పోస్టుల మంజూరు, జీవో ఎంఎస్ నంబర్ 40 ద్వారా ఎంఈవో మరియు ప్రధానోపాధ్యాయులకు అధికారాలు తదితర ఎన్నో చారిత్రక జీవోలు సాధించిన సంఘం పీఆర్‌టీయూ టీఎస్ అని తెలిపారు.

ప్రస్తుత తరుణంలో 30 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ, 61 సంవత్స రాలకు ఉద్యోగ విరమణ వయసు పెంపు సాధించడమే కాకుండా ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన బదలీలు, పదోన్నతుల షెడ్యూల్ కేవలం తమ సంఘం కృషి వల్లనే సాధ్యమైందని తెలిపారు.

మార్చి 13న జరగనున్న హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ బలపరచిన గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. సంఘానికి విశిష్ట సేవలు అందించిన నాయకులు ద్యావ నరసింహారెడ్డి, మాలె సంజీవరెడ్డిలను సన్మానించినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ తెలిపారు.




# గురుకుల విద్యార్థులకు పరికరాలు అందచేసిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సామాజిక సేవా బాధ్యత కింద ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి వాటిని పంపిణీ చేసింది. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్‌కు చెందిన లేడీస్ క్లబ్ ప్రశిడెంట్ నూపూర్ జింగ్రాన్ వికారాబాద్ జిల్లా రాజీవ్ గృహ కల్పలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో భేటీ అయ్యారు. విద్యా సౌకర్యాలు వంటి వాటిపై చర్చించారు. తదుపరి బ్యాగులు, వాటర్ బాటిళ్లు, పుస్తకాలు, పెన్సి ళ్లు, న్యూట్రిషన్ లంచ్ ప్యాకెట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. కాగా దతుపరి వికారాబాద్‌లోఇ లక్ష్మి అనంత పద్మనాభ ఆలయంనకు వాటర్ కూలర్‌ను అందచేశారు. ఆయా కార్యక్రమాల్లో నూపూర్ జింగ్రాన్‌తో పాటు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రామకృష్ణ, ఎస్‌బిఐ వికారాబాద్ సిఎ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్‌ఎంల రెగ్యులైజేషన్‌కై ఎఐటియుసి చలో అసెంబ్లీ

- 300 మందికిపైగా బలవంతపు అరెస్ట్




కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎంల సర్వీసులను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేస్తున్న యూనియన్ నాయకులు, ఏఎన్‌ఎంలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 3500మంది రెండవ ఏఎన్‌ఎంలను జీఓ నంబరు 16లో చేర్చి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్‌ఎంల సర్వీసులను రెగ్యులర్ చేయాలని, సమానపనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్‌చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఛలో అసెంబ్లీ పోలీసుల నిర్బంధాలు, బలవంతపు అరెస్టులతో ఉధృక్తంగా మారింది. నిన్నటి నుండే మండలాలు, జిల్లాల్లో అరెస్టులపర్వం కొనసాగుతున్నా నిర్బంధాలను దాటుకొంటూ వందలాదిగా తరలివచ్చిన ఏఎన్‌ఎంలు నారాయణగూడలోని ఏఐటియుసీ కార్యాలయానికి చేరుకున్నారు. రెండవ ఏఎన్‌ఎంలను జీఓ నంబరు 16లో వెంటనే చేర్చి ఎటువంటి షరత్తులు విధించకుండా రెగ్యులర్ చేయాలని, వెయిటేజీ వద్దు... రెగ్యులేషన్ ముద్దు... మేము యంత్రాలం కాదు మనుషులమేనంటూ పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహాలు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలుచేస్తూ ప్రజలతో మమేకమై మాతా శిశుసంరక్షణ ఆస్పత్రి ప్రసవాలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నిర్మూలనకు పాటుపడుతున్నారని, ప్రజారోగ్య కార్యక్రమాలు అమలు, మాతాశిశు మరణాల సంఖ్య తగ్గుదల, జాతీయస్థాయిలో రాష్ట్రం ఆరోగ్యరంగంలో 3వస్థానం సాధించేందుకు రెండవ ఏఎన్‌ఎంలదే కీలకపాత్ర అన్నారు. కొవిడ్-19 మహమ్మారిని అదుపుచేసే క్రమంలో వ్యాధిపై పూర్తి అవగాహనా రానిరోజుల్లో మరణాల సంఖ్య అధికంగావున్న దుస్థితిలో వైద్యసిబ్బంది ప్రాణాలను ఫణంగాపెట్టి విధులే పరమావధిగా ప్రతీఇంటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధి కట్టడికి సంపూర్ణ సేవలనందించి ప్రథమ వరుసలో నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ రెండవ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తోట రామాంజనేయులు మాట్లాడుతూ అనేక సమస్యలతో సతమతమవుతున్న రెండవ ఏఎన్‌ఎంలు న్యాయమైన హక్కుల కోసం ఛలో అసెంబ్లీకి పూనుకుంటే విచ్చలవిడిగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ, మరికొంతమందిని పోలీస్‌స్టేషన్లో దిగ్బంధించారని, జిల్లాల్లో, మండలాల్లో అరెస్టుచేసిన ఏఎన్‌ఎంలను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు 300మందికిపైగా ఏఎన్‌ఎంలను అక్రమంగా అరెస్టుచేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల మమత, ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ, ఉపాధ్యక్షులు పద్మ, సావిత్రి, కోశాధికారి వసంత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PR డివిజను, ఆర్మూరు వారి కార్యాలయం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన నిట్ నెం. 71 నుండి 94/2022-2023, తేదీ: 06.02.2023.
పనుల సంఖ్య (24) పనుల పేర్లు: ఆర్మూర్ నియోజక వర్గంలో వివిధ ప్రదేశాల్లో ఎస్‌సి కమ్యూనిటీ హాళ్ళు, కమ్యూనిటీహాళ్ళు, మరియు చర్చి నిర్మాణము, నిజామాబాద్ జిల్లా, ముప్కాల్‌మండలంలో వివిధ పాఠశాలల యందు విద్యుద్దీకరణ మరియు త్రాగునీటి సరఫరా, పెద్ద మరియు చిన్న మరమ్మతులు. మొత్తం ECV: 301.2 లక్షలు. టెండర్లను దిగువ సంతకందారు ఆహ్వానించుచున్నారు. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను 13.02.2023 నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు చివరి తేదీ ఆన్‌లైన్ యందు ప్రతీ నిట్‌కు ఎదురుగా తెలుపబడిన తేదీ నుండి (7) పనిదినములుగా ఉంటుంది. తదుపరి వివరములను www.tender.telangana.gov.in చూడవచ్చును.
DIPR.No.3471-DP/CL/Advt/1/2022-23 తేదీ: 09.02.2023 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PR డివిజను, ఆర్మూరు.

# పేద విద్యార్థుల చదువుకోసం మాస్టారు పోరాటం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్ (తెలుగు), , వాతి (తమిళ్) శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్తామీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో



భారీ అంచనాలు నెలకొన్నాయి.. తాజాగా హైదరాబాద్‌లోని ఎఎంబి సినిమాస్‌లో ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. హీరో ధనుష్, సంయుక్తా మీనన్, దర్శకుడు వెంకీ అట్లూరి తదితరులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన రోజుల అన్నారు. ఇది నా మొదటి తెలుగుసినిమా అని చెబుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకపుడు తెలుగు సినిమా, తమిళ సినిమా , కన్నడ సినిమా, హిందీసినిమా అనేవాళ్లని, కానీ ఇపుడు ఇండియన్ సినిమా అనటం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకథ చాలా బాగుంటుందని అన్నారు. నాకు ఇంతమంచి సినిమా ఇచ్చినందుకు వెంకీఅట్లూరి గారికి ధన్యవాదాలు అన్నారు. చినబాబుగారికి, నాగవంశీ గారికి, త్రివిక్రమ్ గారికి, సంయుక్తమీనన్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వెంకీ మాట్లాడుతూ, లాక్‌డౌన్ సమయంలో ఈ కథ రాసుకుని వంశీ గారికి విన్పించటం జరిగిందని ఆయనకు నచ్చిందన్నారు. ధనుష్ కథ చెప్పటానికి రమ్మన్నారని, ఈసినిమా ఆయన చేసినా చేయకపోయినా ఆయనకు కథ చెప్పానన్న సంతృప్తి నాకు చాలా అనుకున్నానని, కానీ ఆయన కథ వినగానే ఈసినిమా చేస్తున్నానని అనటంతో సంతోషం వచ్చిందనాన్రు. కార్యక్రమంలో సంయుక్తామీనన్, హైపర్ ఆది తదితరులు మాట్లాడారు.

# నాని 'దసరా' నుంచి సెకండ్ సాంగ్



నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. మాస్–అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్..కు మంచి స్పందన వచ్చింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా మేకర్‌స దసరా సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. వాలెంటైన్స్‌డేకు ఒక రోజు ముందు ఫిబ్రవరి 13న ఓరి వారి..అనే హార్ట్‌బ్రేకింగ్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర




# 'అమిగోస్' బ్లాక్‌బస్టర్ హిట్ గ్యారెంటీ

రాజేంద్ర అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ , నందమూరి కల్యాణ్‌రామ్ అమిగోస్ అనే సినిమాను చేశారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈసినిమాను ఈనెల 10న భారీస్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.. ఈనేపథ్యంలో ఈసినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. హీరో కళ్యాణ్‌రామ్ మాటాడుతూ, మైత్రీ నా హోమ్ బ్యానర్ వంటిదే అన్నారు.. రొటీన్‌కు భిన్నంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా సినిమా చేశానని

## నందమూరి కళ్యాణ్‌రామ్

అన్నారు. తప్పకుండా పెద్ద హిట్ అవుతుందన్నారు.. ఒక దర్శకుడిగా రాజేంద్రగారు ఎంతగా కష్టపడ్డారనేది నేనుచేశానని అన్నారు.. ఈసినిమాను ఆయన పేరెంట్స్‌కు అంకితం చేస్తున్నా మని అన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ఇవాళ ఉదయమే ఎన్టీఆర్ గారు ఈసినిమానుచూశారని అన్నారు.. పెద్ద హిట్ అవు తుందని అన్నారు.. బింబిసార చూసిన తర్వాత ఆయన చెప్పిన మాటనే నిజమైందన్నారు. అలాగే ఈసినిమా కూడ ఆయన చెప్పినట్టుగానే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.




# కాన్సెప్ట్ చాలా బాగుంది: సాయిధరమ్‌తేజ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ మంచి అంచనాలను క్రియేట్ చేసింది.. ఈ తరుణంలో ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ,



ఈసినిమా నెంబర్ సైబర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుండటంతో ఒక సైబర్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడారని, కిరణ్ అబ్బవరం ను స్టేజ్‌మీదకు ఆహ్వానించి తనకు ఇష్టమైన పర్సన్ అని చెప్పుకొచ్చారు.. కాన్సెప్ట్ సినిమాలు ఆడుతున్నాయని, అనే ఒక లైన్ ఉంటే ఈసినిమా కచ్చితంగా ఆడుతుందని అన్నారు. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉందన్నారు. ప్రముఖ నటుడు సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈసినిమా కాన్సెప్ట్ చాలా బాగుందన్నారు. బన్నీవాసు, అరవింద్‌గారు మంచి సపోర్ట్‌చేశారన్నారు. ఈసినిమా టీం అందరికీ చాలా థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్‌కు నేను పెద్ద ఫ్యాన్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మురళికిశోర్, నిర్మాత బన్నీ వాసు, దర్శకుడు హరీశ్ శంకర్, దర్శకుడు మారుతి, హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడారు.

## అందరికీ ప్రతిసీన్ నచ్చుతుంది

అవికా గోర్ .. 'చిన్నారి పెళ్లికూతురు'తో అందరికీ సుపరిచితం.. ఉయ్యాల జంపాలా హీరోయిన్‌గా తెలుగుతోపాటు పలు చిత్రాలు పెర్ఫామెన్స్‌కు అవకాశం ఉన్న పాత్రలనుచేసిన అమ్మాయిగా తెలిసింది.. ఇపుడు పాప్‌కార్న్ సినిమాలో హీరోయిన్‌గా నటించటమే కాకుండా ఈచిత్రానికి ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు.. అవికా గోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పిస్తున్నారు. ఆచార్య క్రియేషన్స్,అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మించారు. ఈనెల 10న ఈచిత్రం విడుదల కానుంది..అవికాగోర్ మీడియాతో మాట్లాడారు.



**పాప్‌కార్న్ మూవీ ఎలా మొదలైంది?**

మా దర్శకుడు మురళి ఈ స్క్రిప్టుతో వచ్చారు. కాన్సెప్ట్ గురించి చెప్పారు.. చాలా ఆసక్తికరంగా అన్పించింది.

90శాతం లిఫ్ట్‌లో జరిగే కథ.. ఓ నటిగా నాకు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఆద్యంతం హీరోను, నన్ను చూస్తూ కూర్చోవాలి.. ఇది చాలా టఫ్ ..ఎందుకంటే ఇపుడు ఆడియెన్స్‌కు మంచి కంటెంట్ కావాలి.. లేకంటే మాస్ మసాలా కావాలి. వాటి రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఈ కథను చెప్పారు. నటిగా నాకు ఎగ్జయిటింగ్‌గా అన్పించిన విషయం కూడ అదే.. నేనెపుడూ ఛాలెంజెస్‌ను తీసుకోవటానికి సిద్ధంగానే ఉంటాను. నేను గతంలో చేసిన సినిమాల్లోనూ స్క్రిప్టుకు ప్రాధాన్యంఉంటుంది.. నా నటనకు స్కోప్‌ఉంటుంది. అలాగే ఈ చిత్రంలోనూ నాకు, హీరోకి ఎక్కువ డైలాగులు ఉంటాయి.. సీన్‌ను బట్టి చేయటానికి చాలా సపోర్టింగ్ ఆర్టిస్టులు ఉండరు.. కామెడీ అయినా, ఏడుపు అయినా మేమిద్దరమే చేయాలి.. అంతగా అందరినీ మెప్పించాల్సిన అంశాలు ఉండటంతో ఈసినిమా చేయటానికి నేను రెడీ అనిచెప్పాను.

**కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?**

కథ వినగానే, నా పరంగా ఎక్కువ టైమ్, అటెన్షన్ ఇవ్వాల్సిందేనన్న విషయం అర్థమైంది.. నటిగా సెట్‌కి వెళ్లిచెప్పింది చేసి వచ్చేస్తాం..కానీ నిర్మాతగా అయతే అన్నీ విషయాలను పట్టించుకుంటాం.. సినిమా ఎలా రావాలి? ఎలా ప్రమోట్ చేయాలి? స్క్రిప్టు ఇంకా ఎక్కువ మందికి రీచ్ కావాలంటే ఇంకేచేయెచ్చు.. ఇలాంటివన్నీ ఆలోచిస్తాం. నేను నిర్మాతని కావాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. ఈసినిమా కథవిగానే, ఇదే పర్ఫెక్ట్ టైం అన్పించింది.. అందుకే ఫస్ట్‌స్టెప్ వేశాను.

**సినిమా చూశాక ఇండస్ట్రీవారు ఏమన్నారు?**

నాగార్జున, చైతన్య,నిచల్, వీళ్లందరూ చాలా ఆనందంగా ఫీలయ్యారు. పోస్టర్ చూసినపుడు నేన వాళ్లతో ఈ విషయం చెప్పినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. ఎందుకంటే ఈ వయసులో నేను ఫక్తు కమర్షియల్ సినిమాలు చేస్తూ హ్యాపీగా డబ్బులు పోగేసుకోవచ్చు. కానీ నేను ప్యాషన్‌తో చేస్తున్నాననే విషయం వాళ్లకు అర్థమైంది.. జనాలు నన్ను కేవలం మాస్ సినిమాల్లో నటిగా చూడదలుచుకోవటం లేదు. అంతకు మించి కోరుకుంటున్నారు. అందుకే నేను కూడ ఇష్టపడి చేయగలుగుతున్నా. ఎక్కడికి పోతావు చిన్నవాడా లో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు.

**తెలుగులోకి వచ్చి పదేళ్లవుతుంది.. మీరు హ్యాపీయేనా?**


చాలా హ్యాపీ. చాలా మంచి పాత్రలు చేశా.. థాంక్యూలో నేను చైకి రాఖీ కట్టాను.. చాలా మంచి క్యారెక్టర్ ఇది.. హ్యాష్‌ట్యాగ్ బ్రో వల్ల మనిషిగా నాలో చాలా మార్పులొచ్చాయి.. ఏ పాత్ర చేసినా దాని వల్ల మనలో మార్పు చూసుకుంటాం.. నేను అలా మంచి విషయాలను అర్థం చేసుకుని నన్ను నేను మలచుకుంటాను.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

తెలుగు సినిమాలు కొన్ని చేస్తున్నా... త్వరలోనే అనౌన్స్‌మెంట్లు వస్తాయి.. హిందీలో మహేష్‌భట్, విక్రమ్ భట్ సినిమా ఖ1920'లో చేస్తున్నా.. మేలో ఆసినిమా విడుదల కానుంది.

# 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్

రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రుద్రుడు.. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ సరికొత్తగఆ ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజి కల్ ప్రమోషన్స్‌ను స్టార్ చేశారు.. ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. పాడాద పాటెలం .. ఫిబ్రవరి 11న విడుదల చేస్తున్నామని తెలిపారు.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది.



# ఫిలించ్ఛాంబర్, నిర్మాతల మండలి ఎన్నికల్లో స్వార్థపరులకు ఓటు వేయకండి: నట్టి కుమార్

దర్శకరత్న దివంగత దాసరి నారాయణరావు మెడిక్లెయిమ్ పాలసీని నిర్మాతల మండలి 1100 మంది సభ్యులకు వర్తింపజేశారని, నిరంతరం పర్శిమ బాగుకోసం పాటుపడిన దాసరి లాంటి పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాల్సిన కొందరు నేటి సినీ పెద్దలు అలాంటి వాటికి తిలోదకాలు ఇచ్చే స్థితికి చేరుకోవటం దారుణమని ప్రముఖ నిర్మాత నట్టికుమార్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 7 లక్షల మెడిక్లెయిమ్ పాలసీని కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుడికి అందజేయాలని డిమాండ్ చేశారు. నిధులు తక్కువగా ఉంటే కనీసం 5లక్షలు పాలసీ అయినా అందరికీ వర్తింపజేయాలని సూచించారు.



**పార్లమెంట్ ఆవరణలో 'దాసరి' విగ్రహం ఏర్పాటు చేయాలి**

చిత్ర పరిశ్రమ నిలబడటానికి దాసరి లాంటి పెద్దలు కారణమని అన్నారు. కాపు, బలిజ, తెలగ, తదితర కులాల పక్షాన అలాగే రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేయటంతోపాటు సినీరంగానికి దర్శకరత్న దాసరి నారాయణరావు చేసిన విశేష సేవలకు గుర్తించి ఆయన విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో పెట్టాలని అన్నారు. అలాగేహైదరాబాద్ ఫిలింనగర్‌లోనూ, పుట్టిన ఊరు పాలకొల్లులో దాసరి పేరుతో ప్రత్యేకంగా పార్కులను నిర్మించేలా వివిధ రాజకీయ పక్షాలకు, పార్టీల నేతలకు ఆయన విజ్ఞప్తిచేశారు. తామే సినీ పెద్దలమని చెప్పుకునే కొందరు సినీ పెద్దలు పూర్తిగాస్వార్థ రాజకీయాలు చేస్తూ, చిన్న సినిమాలను చంపిస్తూ, చిన్న నిర్మాతల వినాశనానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. త్వరలో జరగబోయే తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఎన్నికలు ఇంకా నిర్మాతల గిల్డ్, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సినిమా పరిశ్రమతోఉన్న సంబంధాలకు సంబంధించిన అంశాలపై ఆయన ప్రస్తావించారు. 21 మంది నిర్మాతలు కేవలం వారి స్వార్థంకోసం గిల్డ్ అని వేరే కుంపటి పెట్టుకుని కూడ తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై కూడ పెత్తనం చెలాయించటం ఎంతవరకు కరెక్ట్ అనిఅన్నారు. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, స్రవంతి రవికిశోర్ వంటివారు అక్కడా తమదే రాజ్యం..ఇక్కడా తమదే రాజ్యం అన్నరీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు.

# 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాస్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ రూప శ్రీనివాస్, సాయి ప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఇంతకు ముందు ఎంతోమంది దర్శకుడు, నిర్మాతలు స్వయంగా రామ్ గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు



ప్రొఫెసర్ నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అద్దంకి దయాకర్ ఈచిత్రంలో నటించటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షనన కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరిపంజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అనాన్రు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని అర్థం అవుతోందన్నారు. పూరిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ తదితరులు మాట్లాడారు.

# శివరాత్రి కానుకగా... 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.

యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య, హిందోలా చక్రవర్తి , పూజ, సిమ్రాన్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.. ఈ చిత్రా నికి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వం వహిస్తున్నారు.. తుమ్మల ప్రసన్నకుమార్ నిర్మాత. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18న విడుదల కానుంది.. తాజా గా ఫిల్మ్‌ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడారు.. ఇప్పటి వరకు రాని కామెడీ , హారర్ థ్రిల్లర్ మూవీ అన్నారు. మంచి సినిమా అవుతుందనే నమ్మ కం ఉందన్నారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, దర్శకుడు రేలంగి నరసింహారావు చేస్తున్న 76వ చిత్రమన్నారు. చక్కని కథతో తెరకెక్కించారని అన్నారు.. మా టీం అంతా డబ్బు కోసం కాకుండా ఇది మన సినిమా అని అప్యాయంగా పనిచేశారని అన్నారు. కాశ్మీర్, హైదరాబాద్ ప్రాంతాల్లో మంచి లొకేషన్లలో చిత్రీకరించినట్టు తెలిపారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. ఇందులో కామెడీ, హారర్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయన్నారు. యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య హిందోళా చక్రవర్తి, రఘు కుంచె, సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామారావు, రామసత్యనారాయణ కాదంబరి కిరణ్ పాల్గొన్నారు.



## పర్యావరణ, మహిళా సాధికారతకు..



చిన్నప్పుడే గుండెకు శస్త్రచికిత్స.. ఆ తర్వాత క్యాన్సర్‌పై పోరాటం, భర్త మరణం.. ఇలా జీవితం విసిరిన ప్రతి సవాల్‌నీ నవ్వుతూ స్వీకరించారామె. మనం బతుకుతూ, మరో పదిమందికి చేయూతవ్వడంలోనే సంతృప్తి అనే ఆవిడ.. జీరోవేస్ట్ పద్ధతిలో జీవనం సాగిస్తూ పర్యావరణ పరిరక్షణకూ, మహిళా సాధికారతకూ దారి చూపిస్తున్నారు. ఆమే ఇందౌర్‌కి చెందిన పద్మశ్రీ గ్రహీత 'జనక్ పాల్తా మెక్ గాల్లిగాన్. ఆమె స్ఫూర్తిదాయక ప్రయాణమిది.

పంజాబీ కుటుంబంలో పుట్టి పెరిగిన జనక్ పాల్తా మెక్‌గిల్లిగాన్ బాల్యమంతా చండీగఢ్‌లో సాగింది. పదిహేడేళ్ల వయసులో గుండె జబ్బు బారిన పడ్డారామె. ఆంగ్ల సాహిత్యంలో పిజి, పొలిటికల్ సైన్స్‌లో ఎంఫిల్, పిహెచ్‌డి చేశారు. సితార్‌లో సంగీత విశారద్ పట్టా అందుకున్నారు. చదువుకుంటూ, ఆ తర్వాత కూడా పిఎస్ ఆఫీస్, చంఢీగఢ్ హైకోర్టు, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాల్లో పనిచేశారు. ఆ సమయంలోనే ఐరిష్ దేశానికి చెందిన జేమ్స్ మెక్‌గిల్లగాన్‌తో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నారు. జీవితమంటే మనం బతకడమే కాదు పదిమందికీ దారి చూపించాలి అనే మనస్తత్వం కలిగిన ఈ జంట మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పనిచేయాలనుకున్నారు. ఆ దిశగా 'బర్లీ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ విమెన్' ఏర్పాటుతో మొదటి అడుగు వేశారు. చదువుకి దూరమైన గ్రామీణ, గిరిజన మహిళలకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పన దిశగా పనిచేస్తుంది ఈ సంస్థ.



బర్లీ అనేది మధ్యప్రదేశ్ భిలాలా అనే గిరిజన తెగలో సాధారణంగా వినిపించే స్త్రీ పేరు.

**ఆహ్వానంతో...** 1992లో పాల్తాకు రియో డిజనీరోలో జరిగిన మొట్ట మొదటి ఎర్త్ సమ్మిట్‌కు ఆహ్వానం అందింది. అక్కడే ఆమె ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ సమస్యలను తెలుసుకున్నారు. ఆ రోజే పుడమికి హాని చేసే పనులు చేయకూడదని నిర్ణయించుకున్నారు. ఆ మార్పు తన ఇంటి నుంచే మొదలు పెట్టాలనుకున్నారు. ఇందౌర్‌లో జిమ్మి 'మెక్‌గిల్లిగాన్ సెంటర్ ఫర్ సబ్‌స్టాన్షియల్ డెవలప్‌మెంట్' సంస్థను స్థాపించారు. ఆమె సారథ్యంలో వెయ్యి గ్రామాల్లోని లక్షా యాభై వేలకు పైగా యువతకు ఆరువేలకు పైగా గ్రామీణ, గిరిజన మహిళలకు సౌరశక్తిని ఉపయోగించి వంటచేయటంలో శిక్షణనిచ్చారు. స్థానికుల కష్టసుఖాలను పంచుకునే జనక్‌ని 'దీదీ' అని అక్కడి వారంతా ఆప్యాయంగా పిలుచుకుంటారు.

**మహిళలకు చేయూతగా...** చిన్నప్పుడే గుండె సంబంధిత సమస్య నుంచి గటెక్కిన ఆమె 2007లో క్యాన్సర్ బారిన పడ్డారు. తన జీవనశైలిని ఆహ్లాదంగా మార్చుకొనేందుకు తన సంస్థనీ. నివాసాన్ని సనావాడియాకు తరలించి అక్కడ జీరోవేస్ట్ విధానంలో భవన నిర్మాణం పూర్తి చేశారు. సోలార్, విండ్ పవర్ స్టేషన్ల నిర్మాణంతో తన ఇంటికి కావలసిన విద్యుత్‌ను సమకూర్చుకోవడమే కాదు..మరో యాభై ఇళ్లల్లో దీపాలు వెలిగించారు. సోలార్ దీపాలూ, కుక్కర్ల వినియోగాన్ని స్థానిక మహిళలకు నేర్పించడం ద్వారా 20-30 మైళ్ల దూరం వంట చెరకు కోసం నడిచి వెళ్లే పని తప్పించారు. ఈ లోగా జరిగిన ఓ ప్రమాదంలో తాను గాయాలపాలయ్యారు. భర్త జిమ్మీని దూరం చేసుకున్నారు. ప్రస్తుతం జనక్‌కి 74 ఏళ్లు. ఆవిడ సామాజిక సేవను గుర్తించిన భారతప్రభుత్వం 2015లో పద్మశ్రీతో గౌరవించింది. ప్రకృతికి హాని చేయకుండా తాను జీవించడమే కాకుండా ఇతరులకూ అందులో శిక్షణనిస్తున్న జనక్ జీవితం నిజంగా స్ఫూర్తిదాయకమే కదా! ❑

## బాబోయ్ బస్సు ప్రయాణం !



**బస్టాండ్‌లో స్వాతి** బస్‌కోసం ఎదురుచూస్తోంది. అప్పటికే చాలాసేపటి నుంచి బస్ వచ్చినట్లుగా లేదు. చాలామంది ప్రయాణికులు పోగై ఉన్నారు. ఇంతలో ఒక బస్ వచ్చింది. అప్పటికే బస్ పూర్తిగా నిండిపోయింది. అందుకే డ్రైవర్ బస్టాప్‌లో కాకుండా ముందుకు దూసుకెళ్లి ఆపాడు. స్వాతి ఒక్కసారిగా హుసేన్‌బోల్ట్‌ను గుర్తుచేసుకుని పరుగులు తీస్తూ బస్‌ను క్యాచ్ చేసింది. అసలు యుద్ధం అప్పుడే మొదలైంది. సీనియర్ సిటిజన్ సీటు కోసం ఒకామె ఒక టీనేజ్ అమ్మాయితో పోట్లాడుతోంది. మగవారు వస్తే లేస్తారు, ఆడవారు వస్తే లేవరు, అంటే ఆడవాళ్లలో సీనియర్ సిటిజన్స్ ఉండరా? కాస్త గట్టిగా అడిగేసరికి ఆమె లేచి సీటిచ్చింది. కాలేజీ అమ్మాయిలు కొందరు తమ బ్యాగులన్నీ కూర్చున్నవారి ఒడిలో పడేసారు. చేతిలో సెల్‌ఫోన్ల ప్రపంచంలో మునిగిపోయారు. వారి బరువు నంతా పక్కవారిపై వేసేసి, చాటింగ్‌లో బిజీబిజీగా అయిపోయారు. కండెక్టర్ 'టిక్కెట్...టిక్కెట్' అంటున్నా.. బస్ పాస్ ఉందా? లేక టిక్కెట్టా ఏమీ చెప్పడం లేదు. చిరాకొచ్చిన కండెక్టర్ 'అమ్మా ఆ సెల్‌ఫోన్లు తర్వాత ముందు టిక్కెట్టా? పాసా? చెప్పండి లేదంటే బస్ దిగండి' అన్నాడు. 'పాస్...పాసే అంకుల్' అంటూ అమ్మాయిల కేకలు. ఫుట్‌బోర్డుపై నిలబడ్డ ఒకమ్మాయి సెల్‌ఫోన్లో మాట్లాతూనే ఉంది. కోపమొచ్చిన డ్రైవర్ బస్‌ను ఆపేసి, 'నువ్వు ముందు ఆ సెల్‌ఫోన్ బ్యాగులైనా పెట్టు, లేదంటే మాట్లాడిన తర్వాతే బస్ ఎక్కు' అంటూ కోప్పడ్డాడు. స్వాతి వీటన్నిటిని గమనిస్తూనే ఉంది. ఎప్పుడూ మామూలుగా జరిగే విషయాలే ఇవి అనుకుని, మౌనంగా నిలబడి బయట చూస్తోంది. కాళ్లు నొప్పితో లాగుతున్నాయి. నిలబడే ఓపిక లేకపోయినా తప్పదని నిలబడింది. ఒక ముసలావిడ సీటులేక దారిలోనే కింద కూర్చుంది. మరొక లావుపాటి మహిళ కూడా కింద కూర్చుంది. బాగా లావుగా ఉంది. కాళ్లుచాపుకుని ఉంది. స్వాతికి ఎందుకో మనసు బాధగా అనిపించి, సీట్లో ఉన్న ఒక టీనేజ్ అమ్మాయిని 'కాస్త ఈ పెద్దావిడకు సీట్ ఇవ్వండి, చూడండి కింద కూర్చుంది' అంది.



అందుకు ఆ అమ్మాయి 'నేను చాలాదూరం వెళ్లాలి, ఇవ్వలేనని' నిక్కచ్చిగా చెప్పింది. ఎవరూ ఎవరిని గమనించే పరిస్థితి లేదు. సెల్‌ఫోన్లు వచ్చాక నిజంగా మానవత్వం పలుచబడిపోతున్నదని అనుకుంది స్వాతి. బస్టాపులో మాత్రం మగవారే ఇంట్లో పనులన్నీ చేసేసి వస్తారు అనేలా ఉన్న రెండు,మూడు బెంచీలను వారే స్వాధీనం చేసుకుని కూర్చుంటారు. ఇక బస్సు ఎక్కిన తర్వాత నిలబడడం తప్ప కూర్చోవడం అరుదుగా జరుగుతుంది. మీకంటే నేనేమీ తీసిపోను అని డ్రైవర్ కూడా ఫోన్‌లో మాట్లాడూ డ్రైవింగ్ చేస్తున్నాడు. మధ్యమధ్యలో జేబులో పెట్టుకుంటున్నాడు. ఇంతలో ఒకమ్మాయి తన స్టాప్ వచ్చిందని అందరిని తోసుకుంటూ ముందుకు వెళ్లింది.

'నా చున్నీ..నా చున్నీ' అంటూ అరుస్తుంది. జనాల్లో ఆమె చున్నీ ఇరుక్కునిపోయి లాగుతున్నా రావడం లేదు. మరొక అమ్మాయి 'అబ్బా! నా జుట్టు' అంటూ కేకలు వేసింది. 'ఈ బస్సులో వచ్చేదానికంటే నడచుకుంటూ వెళ్లడం ఉత్తమం' అంటూ ఓ మధ్యవయసు మహిళ గొణుగుతోంది. 'నా బ్యాగులో ఉన్న పర్సు పోయిందని' ఓ మహిళ ఏడుస్తోంది. అందులో డబ్బులతోపాటు విలువైన బ్యాంకు, ఇతర గుర్తింపు కార్డులున్నాయని అరుస్తూ నే ఉంది. 'ఏంటి కండెక్టర్ మీకంతా తమాషాగా ఉందా? మీ సార్‌కి చెప్పి నాలుగు బస్సులు వేయిస్తే మీ సొమ్మేమి పోతుంది. చూడండి రోజూ ఇలాగ ఇబ్బందులు పడుతూ ప్రయాణించాలా? వారికేం ఎసీ కార్లో తిరుగు తారు. మా బాధలు వారికి అర్థం కావు, మీరైనా చెప్పాలికదా' ఉగ్రరూపంతో స్పీచ్ ఇచ్చింది. 'ఇక పండుగలొస్తే ఊర్లోకి ఈ బస్సులనే పంపిస్తారు. మాకెమో తక్కువ జేస్తారు, ఇదిగో ఇలా నరకం చూపిస్తారు, అధికారులు నిద్రపోతున్నారా? మా బాధలు వారికి పట్టవా?' అని ఒక అమ్మాయి ఆవేదన, ఆక్రోశంతో ఊగిపోయింది. 'అమ్మా! మేం ఏం చెప్పినా వారు నమ్మరు, మీరే డిపోకు వచ్చి, మీ బాధల్ని చెప్పుకోండి' కండెక్టర్ వివరణ ఇస్తున్నాడు. 'ఉద్యోగం చేయడం ఒక పోరాటం అయితే, ఈ బస్సులలో ప్రయాణం చేయడం మరో యుద్ధం' అని స్వాతి వారి మాటలకు మద్దతుగా చెప్పింది. 'ఏంది అమ్మా ఇందాకటి నుంచి చూస్తున్నాను, ఆ ఫోన్ మౌకంలో పడి, నామీదే పడుతున్నావ్! మాయదారి ఫోన్లు, కాస్త కూడా మెదడు పనిచేయదు' కాస్త కటువుగానే మాట్లాడింది ఓ పల్లెటూరి మహిళ. బస్సు డ్రైవర్లు కూడా మేం ఏమీ తీసిపోం అని బస్టాపుల్లో క్షణాలు మాత్రమే బస్సులను ఆపేస్తారు. దిగమని కేకలు వేస్తుంటారు. కొందరైతే ప్రయాణీకులను కసురుకుంటూ తమ కోపతాపాలను ప్రదర్శిస్తుంటారు. వారూ ప్రయాణీకుల ప్రవర్తనా విధానాలను చూసి, విసుగు తో డ్యూటీలు చేస్తున్నట్లు ఉందని, మహిళా బస్సుల సంఖ్యను పెంచితే బాగుంటుందని స్వాతి అనుకుంది. పెరిగిన పెట్రోలు, డీజల్ ధరలతో సొంత వాహనంలో కంటే పబ్లిక్ బస్సుల్లోనే ప్రయాణం సుఖమైనదని చాలా మంది అనుకుంటున్నందువల్లే బస్సులకు డిమాండ్ పెరిగిం ది. ఇలా ఆలోచిస్తుండగానే తన బస్టాప్ వచ్చేసింది. హమ్మయ్య! అంటూనే ఇంటివైపు అడుగులేసింది స్వాతి. ❑

## కందతో ప్రయోజనం

కందా, బచ్చలి.. కందకూర.. ఇలా రుచిలో అద్భుతంగా ఉండే ఈ కూర, పోషకాల్లోనూ అద్భుతమే తెలుసా?

- కొవ్వు తక్కువగా ఉండి.. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఈ ఆహారంలో ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ ఆహారం చర్మం



ముడతలు పడకుండా కాపాడుతుంది.
- దీనిలో పెద్దమొత్తంలో ఉండే పీచు శరీరంలోని వ్యర్థాలని బయటకు నెట్టేసి కాలేయాన్ని కాపాడుతుంది. పొట్టలో నులిపురుగులు వంటివి లేకుండా చేస్తుంది.
- కంద సహజసిద్ధమైన ప్రొబయాటిక్ ఆహారం. జీర్ణక్రియకు అవసరమైన మంచి బ్యాక్టీరియాని బతికించి జీర్ణశక్తి పెంచుతుంది.
- మధుమేహంతో బాధపడేవారిలో.. ఈ ఆహారం ఒక్కసారిగా చక్కెర స్థాయిలు పెరగకుండా చూస్తుంది.
- సహజసిద్ధమైన పెయిన్‌కిల్లర్‌గా పనిచేసే కందని చర్మరోగాలున్నవారు తినకపోవడమే మంచిది. రుచి ఎంత బాగున్నా ఎక్కువగా తినకపోవడమే మేలు. ❑

## రేగుతో అందం.. ఆరోగ్యం

ఔషధ గుణాలు పుష్కలంగా ఉండే రేగుపండు లోని ఎ,సి విటమిన్లు సహా పొటాషియం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. రేగుపండు రుచికే కాదు, అందం.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ ముందుంటుంది.

శరీరానికి కావాల్సిన పోషకాలు ఈ పండులో పుష్కలంగా ఉంటాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి హృద్రోగాలను దరికి చేరనివ్వకుండా ఇది కాపాడుతుంది. మెనోపాజ్‌లోకి అడుగుపెట్టేటప్పుడు డి విటమిన్ తగ్గి ఎదురయ్యే కండరాల సమస్యలకు రేగుపండుతో చెక్ పెట్టోచ్చు. నెలసరిలో అధికస్రావాన్ని ఈ పండు తీసుకోవడం ద్వారా తగ్గించొచ్చు. రక్తహీనత సమస్యనూ.. దూరం చేస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ పండ్లను తీసుకొంటే, వీటిలోకి కాల్షియం ఫాస్పరస్ ఎముకలను దృఢంగా ఉంచి సమస్యకు దూరంగా ఉంచుతాయి. కీళ్లకు సంబంధించిన పలురకాల అనారోగ్యాలకు ఈ పండు ఔషధంలా పని చేస్తుంది.గర్భిణీలకెదురయ్యే వికారం, వాంతులు వటి సమస్యలకు ఇది ఉపశమనాన్నిస్తుంది.



**అందానికి...** రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు రేగుపండ్లలో ఉండటంతో చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. దీంతో ముఖచర్మం మెరుపులీను తుంది. ముఖంపై గీతలు, ముడతలను రానివ్వకుండా చర్మాన్ని మృదువుగా ఉంచుతాయివి. ముందస్తు వృద్ధాప్యఛాయలను దరికి చేరనీయవు. వీటిలోని పోషకాలు శిరోజాలను రాలకుండా పరిరక్షిస్తాయి. వీటిని సీజన్‌లో తీసుకొంటే, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. కొవ్వు, కెలోరీలు తక్కువగా ఉండే ఈ పండ్లను తీసుకోవడంవల్ల అధికబరువు సమస్య దరి చేరదు. అలాగే రక్తంలో గ్లూటానిక్ ఆమ్లాన్ని విడుదలయ్యేలా చేసి మెదడును చురుకుగా పనిచేసేలా చేస్తాయి. రక్తప్రసరణ సజావుగా జరిగి ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు దరిచేరవు. నిద్రలేమికి దూరంగా ఉండొచ్చు. కాలేయానికి సంబంధించిన సమస్యలకూ.. దూరంగా ఉండొచ్చు. వీటి లోని పీచు జీర్ణాశయం పనితీరును మెరుగుపరిచి అజీర్తిని తగ్గిస్తుంది. ❑

## అందానికి ఆవిరి మంత్రం !



ముఖం అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు. ఇందుకోసం మనకు తెలిసిన అన్ని బ్యూటీ టెక్నిక్‌లూ పాటించేస్తాం. వాటన్నింటినీ పక్కన ఉంచి ఈసారి ఆవిరి పట్టి చూడండి. కచ్చితంగా మీ మోము మెరిసిపోతుంది.

- చర్మం లోపలి పొరల్లో పేరుకున్న దుమ్మూ, ధూళీ, ఇతర మలినాలను శుభ్రపరచడానికి ఆవిరి ఉపయోగ పడుతుంది. సాధారణంగా బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌ని తీయాలంటే నొప్పి తప్పదు. కానీ ఆవిరి పడితే.. వాటిని సులువుగా తీసేయొచ్చు. మృతకణాలు బయటికి వచ్చేస్తాయి. ఫలితంగా మొటిమలు తగ్గుతాయి.
- ఆవిరి చర్మానికి తేమనందిస్తుంది. అలాగని ఎక్కువ సేపు పెడితే.. నూనె స్రవించే సహజ గ్రంథులు పొడి బారిపోతాయి. అని ముడతలకు దారి తీయొచ్చు.
- మోము సహజ మెరుపుతో కనిపించాలంటే.. ఆవిరి పట్టాలి. ఇది రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. ఫలితంగా కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో చర్మం యౌవనంగా కనిపిస్తుంది. ❑

### చెలి చిట్కా




అరకప్పు వెనిగర్‌కు నీళ్లు కలపండి. ఈ నీటిలో ముంచి వస్త్రంతో ఫ్రిజ్‌ను శుభ్రపరచండి. పదార్థాల తాలూకు దుర్వాసనతో పాటు మరకలూ పోతాయి. ❑

## జుట్టు బలానికి ..

జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !



- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తల స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపుతో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑

## కారే రాజుల్

'కారేరాజుల్ రాజ్యముల్‌గల్గవే?నారేరీ? సిరిన్‌మూట గట్టుకొని పోయిరే? గరోవ్వన్నతిన్ పొందరే! భూమిపై నిన్ పేరైన గలదే' అన్న ఆనాటి మహాభాగవత కర్త పోతన రాసిన రచనలో, ఆలోచింపతగ్గ అనేక సూక్తులు నిబిడీకృతమై ఉన్నాయి. అంటే ఎవరు ఏమి చేసినా పది మందికి మంచిని పంచేలా, ఉండాలి కానీ వారి వారి స్వార్థాల కోసం ఉండకుడదనే సత్యం ఈ పద్యం తెలుపుతుంది. బలి, శిబి, కర్ణుడు, హరిశ్చంద్రుడు, వారి దానబలిమితో పురాణాలలో ప్రసిద్ధిగాంచారు. దైవ బలం లేనిదే మానవులు సాధించేది ఏదీ ఉండదు. లక్ష్యాలు, సమాజ సేవాపరంగా, పరోపకార కారణాలుగా, ఈర్ష్యా ద్వేషాలకు అతీతంగా ఉంటే వ్యక్తులు కారణ జన్యులుగా భూమిపై పేరొందగలరు. భగవంతుడిని ఏదో కావాలనే ధ్యాసతో కొలవకుండా ఉంటే అన్నీ తెలిసిన ఆయనే మన అభీష్టాలు నెరవేర్చగలడు. పత్రం, పుష్పం ఫలం, తోయం, అనే ఈ నాలుగు అంశాలతో ఆర్భాటాలతో కాకుండా శక్తి మేరకు చేసే పూజలతో, దేవుడు భక్తులను కరుణిస్తాడు. తీర్థయాత్రలు, పుష్పయాగాలు, భారీగా హోమాలు, ఆధునికమైన ఏర్పాట్లతో దేవాలయ నిర్మాణాలు చేసి ప్రతిభ చాటుకోవడం కన్న భక్తి ప్రధానమైన కార్యాచరణలు, పేదసాదలకు అందించే సహాయాలు, ఆదరణలతో. భగవతుడి కృప పొందవచ్చు. కేవలం కలిమితో బలం పొందగలమనే భావన, అవివేకం, అహం అంతకన్నా ప్రమాదం. అన్నీ నేనే అనుకునే వారందరూ తామొనరించిన హానితో బలిచక్రవర్తిలా, అధఃపాతాళానికే పోతారు. భోగభాగ్యాలను తృణప్రాయంగా ఎంచి, భక్తి మార్గంలో పయనించిన, పోతనవంటి మహానుభావులు తమ పాండిత్యాన్ని భగవంతుడిచ్చిన వరంగా అనుకుని పేరుప్రతిష్టల కోసం, పాకులాడకుండా, రాజదాస్యానికి బానిసలు కాలేదు. తమ రచనలు భగవదర్పితం చేసారేకానీ, ధననిమిత్తంగా వాటిని వాడుకోలేదు. చివరకు నిరసించిన రాజులందరు ఈ మహానుభావుల పాదాక్రాంతులై పురాణాలలో నిలిచారు. పూచికపుల్ల కూడా మనతో రాదని తెలిసినా అనుక్షణం ధనార్జనకై దుష్ట కార్యాలు చేసే వారిని, పైసాయే పరమాత్మ అనుకునేవారికి దైవానుగ్రహం దుర్లభం, దురదృష్టవశాన నేటి పవిత్ర పుణ్యక్షేత్రాలన్నీ, కృత్రిమత్వంతోనిండి, ధనవంతుల పరమై సామాన్యలకు దర్శనభాగ్యాలు కూడా కరనయినాయి. బ్రేక్ దర్శన బలాలు ఎక్కువయ్యాయి. కానీ ఇవన్నీ నీటి బుడగలైన అశాశ్వతాలు. లయకారుడైన ఈశ్వరుడికి ఇవేమీ అక్కరలేదు. ఆయన నిరాడంబరుడు, సృష్టి స్థితి లయకారుకులైన త్రిమూర్తులతో ఒకడై జ్యోతిర్లింగ స్వరూపుడై భక్తులందరి ఆరాధనలతో నిత్యపూజలు గైకొంటూ స్మశాన వాసిగా ధ్యానముద్రతో ఉంటాడే కాని రాజసింహాసనాలతో కూచుని ఉండడు. అందుకే ఆయన రాజుకాని, రాజుగా జన్మానికి శివరాత్రి చాలు అనే 'ధోరణితో ఉండే నిరాకారుడు, దేవుడే మహారాజు.

**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం


## ఆత్మీయులకు చిరుకానుకలు

స్నేహితులకు, బంధువులకు ప్రత్యేకమైన రోజులకు అంటే పుట్టిన రోజు, పెళ్లిరోజు, కొత్త సంవత్సర వేడుకకు కానుకలతో వేడుక చేసుకోండి.

**ఆమె చిత్రంతో...** మీ స్నేహితురాలి ఫొటో ముద్రించిన క్యాలెండర్, పోస్టర్, దుప్పటి (బ్లాంకెట్), కాఫీమగ్గు లాంటి కానుకేదైనా ఇవ్వండి. లేదంటే సెంట్‌బాటిల్ లాంటిది ఇవ్వండి. వీలైతే కలిసి ఏదైనా ఊరు వెళ్లి రండి. ఇలాంటివి మదుర జ్ఞాపకాలుగా మిగులుతాయి.

**ఫ్యాన్సీ నగలు..** మీ నేస్తానికి గాజులూ గొలుసులంటే మక్కువనుకోండి. ఫ్యాన్సీ నగలు వేల రకాల్లో దొరుకుతాయి. చేయాల్సిందల్లా ఆమెకి నచ్చే రంగులూ ఆకృతులకు తగ్గట్టుగా ఎంపిక చేయడం.

**హస్తకళలు..** కొందరికి హ్యాండీక్రాఫ్టులు తెగ నచ్చుతాయి. అలాంటివారికి నూలు లేదా నారతో తయారైన పర్సు, హ్యాండ్‌బ్యాగ్, కప్పులు లాంటివి బహూకరించండి.



**అలంకరణ సామగ్రి..** కొందరికి డెకొరేటివ్ పీసెస్ నచ్చుతాయి. అలాంటి ఆసిక్తి ఉంటే బొమ్మలు, అలంకరణ సామగ్రి, పెయింటింగులు లేదా వాల్ హ్యాంగింగులు ఇవ్వొచ్చు.

**మొక్కలు :** మొక్కను మించిన కానుక లేదు. ఇది సజీవంగా ఉండి గొప్ప అనుభూతినిస్తుంది. కనుక ఆమె అభిరుచీ, ఆసక్తికి తగిన మొక్కను ఇచ్చేయండి.

**తినుబండారాలు..** అబ్బా.. ఉన్న వస్తువులతోనే పిచ్చెక్కిపోతోంది. ఇంకా కొత్తవొద్దు బాబోయ్ అంటారు కొందరు. మీ ఆత్మీయురాలు ఆ కోవకి చెందితే లంచ్ లేదా టీ పార్టీ ఇవ్వండి. ఆమెకిష్టమైన ఆహార పదార్థాలు చేసిపెట్టండి లేదా తెప్పించండి. కబుర్లు కలబోసుకుంటూ విందు ఆరగించండి. మీరు పంచుకున్న ఆనందం ఏడాదంతా తీపి గుర్తుగా ఉండిపోతుంది.

**గ్రీటింగ్ కార్డు...** ఏదిచ్చినా దాంతోబాటు గ్రీటింగ్ కార్డు మర్చిపోవద్దు. మీ నెచ్చెలి పట్ల మీకున్న అభిమానాన్ని మాటల్లో వ్యక్తపరచండి. అంత కవిత్వం రాయలేనంటారా.. అయితే ఒక పొయెటిక్ కార్డును కొనివ్వండి. పరిచయస్థులు వందలమంది ఉన్నా మనసుకు దగ్గరైన వాళ్లు కొద్దిమందే ఉంటారు. మన కష్టం, సుఖం, ఆనందం, ఆందోళన ఏదైనా వాళ్లతోనే పంచుకుంటాం. మరి కొత్త సంవత్సర వేడుకను అలాంటి ఆత్మీయ వాతావరణంలో చేసుకుంటే మరింత సంతోషమేగా! ❑

## ట్రాక్టర్‌తో పొలం దున్నిన ధోనీ

**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ రైతు అవతారం ఎత్తాడు. ధోనీ ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నినఫోటోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెటర్‌గా ఆర్మీ మేజర్‌గా ఇటీవలే పోలీస్ అధికారిగా



విభిన్న అవతారాల్లో కనిపించిన ధోనీ రైతు లుక్‌లో చూడటంతోఅభిమానులు హర్షంప్రకటించారు. కొత్తది నేర్చుకోవడం బాగుంది. అయితే పనిపూర్తిచేయడానికి మాత్రం చాలా సమయం పట్టింది అంటూ ధోనీ తన ఇన్‌స్టాలో పోస్టుచేసిన ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ధోనీకి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అందుకే ఛాన్స్ వస్తేచాలురైతుగా మారిపోతాడు. తరచూ విభిన్న ఫోజులతో తన ఇన్‌స్టాను నింపేస్తూ అభిమానులను అలరించే ధోనీ ఇపుడు తన వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నుతూ కనిపించాడు.

## కోన భరత్‌కు ఎపిసీఎం బెస్ట్ విషెస్

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుమ్యాచ్‌లో అరంగేట్రంచేసిన తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు ఇతర నేతలనుంచి ప్రశంసలు లభించాయి. వెటరన్ బ్యాటర్ ఛటేశ్వర్‌పుజారానుంచి టెస్టుక్యాప్ అందుకున్నాడు వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన భరత్. రిషబ్ పంత్‌కు ప్రమాదం కారణంగా క్రికెట్‌కు దూరం కావడంతో ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లలో ఒకరు అరంగేట్రంచేయడం తప్పనిసరి అయింది. తొలి



టెస్టులో భరత్‌కే టీమ్‌మేనేజ్‌మెంట్ మొగ్గుచూపించింది. ట్విట్టర్‌లో భరత్‌ఫోటోను షేర్‌చేసిన సిఎం జగన్ ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో మనలో ఒకడయిన కోనభరత్ భారత క్రికెట్ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. నాశుభాకాంక్షలు తెలుగు జెండా ఉన్నతంగా ఎగురుతూనే ఉంటుందని ట్వీట్‌చేసారు. మాజీ సిఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కూడా భరత్‌ను అభినందించారు.







# తొలిరోజే మ్యాచ్‌ను పట్టేసిన టీమిండియా

### 177 పరుగులకే ఆసీస్ ఆలౌట్

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలిటెస్టులో మొదటి రోజు ఆటముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ వందపరుగులకే ఆలౌట్ అయిపోగా మొదటి ఇన్నింగ్స్ ఆడిన భారత్ జట్టు ఈరోజు ఆటముగిసేసమయానికి 77/1తో నిలిచింది. బౌలింగ్‌లో ఆసీస్‌నుతక్కువ స్కోరుకే ఆలౌట్‌చేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 69 బంతుల్లో 56 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, ఒకసిక్స్‌తో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ కూడా పరుగులు లేకపోయినా క్రీజులోనిలిచాడు. కెఎల్‌రాహుల్ 71 బంతుల్లో 20 పరుగులుచేసి ఒక ఫోర్‌సాధించాడు. కొద్దిసేపట్లో ఆటముగుస్తుం దనగా ఆరంగేట్రం బౌలర్ మర్ఫీకి రిటర్న్‌క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. భారత్‌ప్రస్తుతం వందపరుగులు వెనుకంజలో ఉంది. మూడోసెషన్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను ఆసీస్ బౌలర్లు కట్టడిచేయలేకపోయారు. కమ్మిన్స్‌వేసిన తొలి ఓవర్‌లోనే రోహిత్ మూడు ఫోర్లుబాది బోణీచేసాడు. మరో ఓపెనర్ రాహుల్ మాత్రం ఇబ్బంది పడ్డాడు. ఫామ్‌లోలేనని తన బ్యాటింగ్‌తోనే చెప్పాడు. రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు రాబట్టాడు. కొద్దిసేపటిలో ఆటముగుస్తుందనగా రాహుల్ మర్ఫీ బౌలింగ్‌లో కాటన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 76 పరుగులవద్ద తొలి వికెట్‌నష్ట పోయింది. అనంతరం మరో వికెట్‌పడకుండా టీమిండియా తొలిరోజును ముగించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ జట్టును తమ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 177 పరుగులకు ఆలౌట్‌చేసింది. జడేజా ఐదు వికెట్లుతీసాడు. అశ్విన్ మరోమూడు వికెట్లు పడగొట్టాడు. షమీ, సిరాజ్‌లు చెరోవికెట్‌సాధించారు. ఆసీస్‌తరపున మార్నస్ లబుషేన్ 123 బంతుల్లో 49 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్ 37, అలెక్స్ క్యారీ 36, హ్యాండ్స్ కాంబ్ 31 మినహా మిగిలిన ప్లేయర్లు సింగిల్ డిజిట్‌కే వెనక్కిపోయారు. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను సిరాజ్, షమీలు దెబ్బకొట్టారు. ఖ్వాజాను ఒక్కపరుగుతోనే సిరాజ్ ఔట్‌చేస్తే వార్నర్‌ను కూడా ఒక్కపరుగుతోనే షమీ ఔట్‌చేసాడు. మార్నస్ లబుషేన్; స్టీవ్‌స్మిత్‌లు ఆడటంతో లంచ్‌విరామానికి ఆసీస్ 76/2గా నిలిచింది. రెండోసెషన్‌లో ఆస్ట్రేలియాకుప్పకూలింది. లబుషేన్49 అర్ధసెంచ రీచేసేలా కనిపించాడు. అయితే స్పిన్‌ను బాగా ఆడుతున్నా అనే ఆత్మవిశ్వాసం కాస్తా అతివిశ్వాసంగా ఆతడికి మారింది. దాంతో జడేజా బౌలింగ్‌లోముందుకు వచ్చిఆడే ప్రయత్నంచేసి స్టంపౌట్ అయాఋడు. ఇక్కడినుంచి ఆసీస్‌పతనం ప్రారంభం అయింది. ఆ తర్వాత బంతికే రేన్‌షా ఎల్బీగా ఔట్ అయ్యాడు. మరికాసేపటికే స్టీవ్‌స్మిత్ 37 పరుగులతో జడేజా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత కాసేపు క్యారీ 36, హ్యాండ్స్‌కాబ్‌లు జట్టును ముందుకునడిపారు. ముఖ్యంగా క్యారీ రివర్స్ స్వీప్‌షాట్లతో వేగంగా పరుగులుసాధించాడు. పలు బౌండరీలను కూడా సాధించాడు. అయితే అశ్విన్ బౌలింగ్‌లోరివర్స్ స్వీప్‌కు వెళ్లి వికెట్ల మీదకు ఆడుకున్నాడు. కెప్టెన్ కమిన్స్ ఆరు, అరంగేంట్రం హీరో మర్ఫీలు పరుగులులేకుండా వెంటవెంటనే ఔట్ అయ్యారు. టీ విరామం తర్వాత హ్యాండ్స్ కాంబ్ ఔట్ అయ్యాక ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎక్కువసమయం పట్టలేదు.

## ఫస్ట్‌డే ఆటగాళ్ల మధ్య స్లెడ్జింగ్!

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో తొలిరోజు ఆటగాళ్లమధ్యస్లెడ్జింగ్ మొదలయింది. ఫస్ట్‌సెషన్‌లో రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌చేస్తూండగా పిచ్‌నుంచి అనూహ్యంగా బౌన్స్ లభించింది. దీనితో ఆసీస్ బ్యాటర్ మార్కస్ లబుషేన్‌కి వార్నింగ్ ఇస్తూనే అశ్విన్ ఓ హింట్ కూడా ఇచ్చాడు. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత లబుషేన్ మరింత పట్టుదలతో బ్యాటింగ్‌చేస్తూ కనిపించాడు. ఇన్నింగ్స్ 21వ ఓవర్‌వేసిన అశ్విన్ బౌలింగ్‌లో మార్కస్ లబుషేన్ అతిజాగ్రత్తగా ఆడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అశ్విన్ ఓలెంగ్త్ డెలివరీ విసిరగా దాన్ని డిఫెన్స్ చేసేందుకు లబుషేన్ ప్రయత్నించాడు. కానీ బంతి ఊహించనివిధంగా బౌన్స్ అయి లబుషేన్ పక్కటెముకలకు తాకింది. దాంతో లబుషేన్‌వైపు కవ్వింపుగా చూసిన అశ్విన్ బంతి టర్న్ అవకడమే కాదు ఒక్కసారిగా బౌన్స్ కూడా అవుతోంది. ఇకచూసుకోమరి అంటూ వార్నింగ్ ఇస్తూనే హింట్ ఇచ్చాడు. దానికిలబుషేన్ కూడా అవును అన్నట్లు రిప్లై ఇచ్చాడు. తర్వాత కూడా ఈ ఇద్దరిమధ్య కవ్వింపులు కొనసాగాయి. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత 15 ఓవర్లు పట్టుదలతో మార్కస్ ఆడి క్రీజులో నిలిచాడు. కానీ ఇన్నింగ్స్ 36వ ఓవర్ వేసిన రవీంద్ర జడేజా బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. జడేజా బంతిని అడ్డుకునేందుకు క్రీజువెలుపలికి వెళ్లిన లబుషేన్ బ్యాట్‌కి బంతి దొరక్కపోవడంతో మళ్లీక్రీజులోకి వెళ్లాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. వికెట్‌కీపర్ కెఎస్ భరత్ వికెట్ల వెనుక చురుగ్గా కదిలి బెయిల్స్‌ని ఎగరగొట్టాడు. దాంతో అర్ధసెంచరీ ముంగిట లబుషేన్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు.

## స్పిన్నర్ అశ్విన్ 450 టెస్టు వికెట్ల రికార్డ్!




**నాగ్‌పూర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతోజరుగుతున్న తొలిటెస్టులో అద్భుతంగా బౌలింగ్‌చేసిన అశ్విన్ మూడు వికెట్లు తీసాడు. ఈ క్రమంలోనే అత్యంత వేగంగా 450 టెస్టు వికెట్లు తీసుకున్న టీమిండియా బౌలర్‌గా రికార్డు నమోదుచేసాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ బ్యాటర్లలో క్యారీని ఔట్‌చేసేందుకు అశ్విన్ సులువైన ప్లాన్లు అమలుచేసాడు. వికెట్‌టు వికెట్ బౌలింగ్‌చేస్తూ క్యారీని ఒత్తిడిలోకి నెట్టేసాడు. అశ్విన్‌వేసిన బంతిని స్వీప్‌చేయడానికిక్యారీ ట్రైచేసాడు. ఈ సమయంలో బ్యాట్‌కిందిభాగంలో ఎడ్జ్‌తీసుకునన బంతి ఒక స్టెప్‌పడి వికెట్లను కూల్చింది. దీనితో అశ్విన్ తన 450వ టెస్టు వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించేందుకు అశ్విన్ 89 టెస్టులు ఆడాడు. అత్యంత వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్‌కంటే ముందు ముత్తయ్య మురళీధరన్ 80 టెస్టులుతో ఉన్నాడు. ఆ తర్వా తకూడా జోరు తగ్గించని అశ్విన్ మరో రెండు వికెట్లు తీసాడు. భారత్ తరపున వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడంతో టీమ్ అభినందనలతో ముంచెత్తింది. అంతకుముందు ఈరికార్డు లెజెండరరీ స్పిన్నర్ అనిల్‌కుంబ్లేపేరిట ఉంది. కుంబ్లే ఈ ఫీట్‌ను 93 టెస్టుల్లో సాధించాడు. ఇపుడు అశ్విన్ ఆరికార్డును సైతం బ్రేక్‌చేసాడు.

## డేంజరస్ బ్యాటర్లను ఔట్‌చేసిన స్పిన్ జడేజా!



**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లోభాగంగా ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో భారత బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆసీస్ బ్యాటర్లను వణికించారు. గాయంనుంచి కోలుకుని ఈమ్యాచ్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన రవీంద్ర జడేజా తన బౌలింగ్‌తో దుమ్మురేపాడు. డేంజరస్ బ్యాటర్లు అయిన మార్నస్ లబుషేన్ 123బంతుల్లో 8 ఫోర్లతో 49 పరుగులుచేసాడు. ఆతడితో పాటు స్టీవ్‌స్మిత్ 107బంతుల్లో ఏడుఫోర్లతో 37 పరుగులుచేసాడు. వీరితోపాటు మ్యాట్‌రేన్‌షాలను కూడా జడేజా పెవిలియన్‌కు పంపించాడు. లబుషేన్, మ్యాట్‌రేన్‌షాను వరుసబంతుల్లో ఔట్‌చేసిన జడేజా స్టీవ్‌స్మిత్‌ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఆతడు వేసిన బంతికి స్మిత్ బ్యాట్, ప్యాడ్‌కు మధ్యలో సందులోనుంచి దూసుకెళ్లి మిడిల్ వికెట్‌ను ఎగురగొట్టింది. ఊహించని స్టన్నింగ్ డెలివరీకి స్మిత్ బిత్తరపోయాడు. జడేజా బౌలింగ్‌కు ఫిదా అయిన స్మిత్ ఆతడిని ప్రత్యేకించి అభినందించాడు. బిసిసిఐ ట్విట్టర్ వేదికగా ఈ విడియోను విడుదలచేస్తే స్మిత్ రియాక్షన్ మొత్తం వైరల్ అయింది. జడేజా వేసిన 42వ ఓవర్ చివరిబంతికి స్మిత్‌క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మూడో బంతిని జడేజా నోబాల్‌గా వేయడంతో అదనపు బంతి వేయాల్సి వచ్చింది. నోబాల్ తర్వాత సింగిల్‌తీసే ఆస్కారం ఉన్నా స్మిత్ నిరాకరిం చడం ఆతడి కొంపముంచింది. లంచ్‌బ్రేక్ తర్వాత క్రీజులో ఉన్న స్మిత్, లబుషేన్ ఇద్దరినీ జడేజా విడదీసాడు. భారీ షాట్‌కోసం క్రీజును దాటిన లబుషేన్‌ను కెఎస్‌భరత్ సూపర్‌స్టంప్‌తో పెవిలియన్‌కు పంపించాడు. మూడో వికెట్‌కు నమోదయిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి బంతికే మ్యాట్‌రేన్‌షా వికెట్లముందు బుక్కయ్యాడు. మరోపక్కక్యారీని అశ్విన్ విడదీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌ను అశ్విన్ క్యాచౌట్‌చేసాడు. టాడ్‌మర్ఫీని కూడా ఎల్బీగా ఔట్‌చేసి ఆసీస్‌ను ఆలౌట్‌చేసారు.

## బ్యాంకులకు ముందుగానే అప్పులు చెల్లించనున్న అదానీ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత బ్యాంకులు కూడా వెనకడుగు వేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ముందస్తు చెల్లింపుల ద్వారా ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపాలని గౌతమ్ అదానీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. గత యేడాది మెగా డీల్ ద్వారా హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తులు కొనుగోలు చేసిన విషయం విదితమే. ఆ సమయంలో ఆర్థిక సహాయం కోసం అదానీ బ్యాంకుల నుంచి దాదాపుగా 4.5 బిలియన్ డాలర్లను అప్పుగా తీసుకున్నారు. దీని కోసం బార్క్లేస్ పిఎల్‌సి, స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్‌సి, డాయిష్ బ్యాంకు ఎజి నుంచి రుణాన్ని తీసుకున్నారు. సిమెంట్ కంపెనీ కొనుగోలు కోసం పైన చెప్పిన బ్యాంకుల నుంచి అదానీ తీసుకున్న లోన్‌లో కొంత భాగం మార్చి 9న చెల్లించాల్సి ఉంది. రుణంలో కొంత భాగాన్ని రీఫైనాన్స్ చేయడానికి బ్యాంకులతో అదానీగ్రూప్ చర్చలు జరిపిందని, అయితే దానిని ముందస్తుగా చెల్లించాలని నిర్ణయించు కున్నట్లు అదానీ ప్రతినిధి తెలిపారు. ఒకానొక సమయంలో ప్రపంచ కుబేరుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ కేవలం ఒక్క నివేదిక ఫలితంగా కుప్పకూలాయి. ఈ క్రమంలో ఆయనకు చెందిన 10 కంపెనీల్లో జరిగిన విపరీతమైన అమ్మకాల కారణంగా ఏకంగా 117 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయారు. ఈ క్రమంలో అదానీ లోన్స్ కోసం షేర్ల తాకట్టు టాప్ అప్ చేయాల్సివచ్చింది. దీనంతటికీ కారణం అదానీ తన ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బెర్గ్ బాంబు లాంటి నివేదికను విడుదల చేయడమే.

## పసిడి ధరలపై విదేశీ మార్కెట్ల ఎఫెక్ట్



**ముంబై, ఫిబ్రవరి 8:** భారతదేశంలో ప్రస్తుతం బంగారం ధరలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ధరల పెరుగుదల ఈ చర్చకు కారణమవుతుంది. గత రెండేళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్టస్థాయికి బంగారం ధరలు చేయడం బంగారం ప్రియులకు ఇబ్బందికి గురిచేస్తుంది. బంగారం ధరలు పెరుగుతాయా? తగ్గుతాయా అన్నది ఎవరికి అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా ఒక్కోసారి దేశంలో బంగారం ధరలు పెరగడం, తగ్గడం కూడా ఇటీవల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బంగారం ధరలలో క్షీణత కంటే ధరల పెరుగుదలే ఎక్కువగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. ఫిబ్రవరి 9 గురువారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,550గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 57,550 రూపాయలుగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్లె 10 గ్రాముల బంగారం ధర 57,700 రూపాయ లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,900లుగా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర 57,550 రూపాయలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ బంగారం ధరల పెరుగుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరను చూస్తే, అమెరికా మార్కెట్లో బంగారం ధర 0.31 శాతం పెరిగి ఔన్స్‌కు 1,890.70 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. అదే సమయంలో వెండి 22.42 డాలర్ల వద్ద ట్రేడవుతున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా, ఈ వారం బంగారం హెచ్చుతగ్గులతో కొనసాగుతోంది. కానీ బంగారం ధరలు భారీగా తగ్గిన దాఖలాలు లేవు.

## రూపే క్రెడిట్ కార్డుతో పేటిఎం యుపిఐ చెల్లింపులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎంకు చెందిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వినియోగదారులు ఇకపై రూపే క్రెడిట్ కార్డుతో యుపిఐ చెల్లింపులు చేయొచ్చు. తమ రోజువారీ లావాదేవీల కోసం యుపిఐని ఉపయోగించే లక్షల మంది వినియోగదారులకు ఉపయోగపడుతుంది. రూపే క్రెడిట్ కార్డులను ఇప్పుడు నేరుగా యుపిఐ ఐడీలకు లింక్ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వ్యాపారాలకు సులభంగా చెల్లింపులు చేయొచ్చు. రూపే క్రెడిట్ కార్డులను అన్ని ప్రధాన బ్యాంకులు జారీచేస్తున్నాయి. పేటిఎం లాంటి మొబైల్ యాప్స్‌లో కార్డు పేమెంట్స్ సౌకర్యం ఉండడం వల్ల రూపే క్రెడిట్ కార్డ్స్ వినియోగం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. పేటిఎంతో పాటు ఈ సదుపాయాన్ని మోబిక్విక్ యాప్ కూడా ప్రారంభించింది.

## ఎయిర్‌బస్‌లో 13వేల కొత్త కొలువులు

**ముంబై, ఫిబ్రవరి 9:** ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల కోతల విలయం కొనసాగుతుంటే భారత్‌లో మాత్రం ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. పైగా చాలా కంపెనీలు కొత్తగా ఉద్యోగులను భారీస్థాయిలో నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ కంపెనీ ఇండియాలో వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. యూరప్‌కు చెందిన ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్‌బస్ తమ కంపెనీలు ఇంజినీరింగ్, ఐటి ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ నెలలో బెంగళూరులో జరుగనున్న 'ఏరో ఇండియా'లో ఇది జరగనుంది. అయితే కంపెనీ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భారత నిపుణులు కూడా ప్రయోజనం పొందనున్నారు. డీకార్బనైజేషన్ రోడ్‌మ్యాప్, విమానయాన భవిష్యత్తు కోసం సన్నాహాల్లో కొత్త నియామకాలు కీలకంగా ఉంటాయని గ్లోబల్ ఏరోస్పేస్ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఆసియాలోనే అతిపెద్ద ఏరోస్పేస్ ఎగ్జిబిషన్‌గా పేరొందిన 'ఏరో ఇండియా' 14వ ఎడిషన్ ఫిబ్రవరి 13-17 వరకు బెంగళూరు కేంద్రంగా జరగనుంది. ఔత్సాహిక అభ్యర్థులు హాల్ సిలోని స్టాండ్ నంబర్ సిఆర్7.1 వద్ద ఎయిర్‌బస్ ఎగ్జిక్యూటివ్‌లను కలుసుకోవచ్చు. అక్కడ వారు ఎయిర్‌ఫ్రేమ్ డిజైన్, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ సిమ్యులేషన్, డేటా అనలిటిక్స్, సైబర్‌సెక్యూరిటీ అండ్ క్యాబిన్ ఇంజినీరింగ్‌లో కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చని కంపెనీ ప్రకటన ద్వారా తెలుస్తోంది.

## మేనేజర్లయినా పనిచేయకపోతే ఇంటికే..




**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మెటా కంపెనీ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ రానున్న రోజుల్లో మరికొంత మంది ఉద్యోగులను తొలగించేలా ఉన్నారు. తాజాగా ఆయన కంపెనీలోని మేనేజర్లు, డైరెక్టర్లకు ఇచ్చిన వార్నింగ్ చూస్తే లేఆఫ్స్ హింట్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. గతేడాది నవంబర్‌లో ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించిన కొన్ని రోజులకే జుకర్‌బర్గ్ కూడా మెటా సంస్థలో 11 వేల ఉద్యోగాలను పీకేశారు. జుకర్‌బర్గ్ తాజా హెచ్చరికలతో ఉద్యోగుల్లో మళ్లీ లేఆఫ్ భయాలు నెలకొన్నాయి. గత వారం కంపెనీలో జరిగిన అంతర్గత సమావేశంలో సిఇఒ జుకర్‌బర్గ్ మేనేజర్లు, డైరెక్టర్ల స్థాయిలో పనిచేస్తున్న పనిచేయించడమే కాదు, పనిలో వ్యక్తిగత పాత్ర కూడా ఉండాలని, లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. లేఆఫ్స్ ప్రారంభ దశలో జుకర్‌బర్గ్ మరింత ఎఫీషియన్సీ దిశగా పని చేయనున్నట్లు చెప్పిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, రానున్న రోజుల్లో మెటా కంపెనీలో సీనియర్ మేనేజర్లు కూడా కింద స్థాయి ఉద్యోగులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. కోడింగ్, డిజైనింగ్, రీసెర్చ్ వంటి వాటిపై దృష్టిపెట్టకుండా కేవలం ఇన్‌చార్జ్‌లుగా ఉంటామంటే కుదరదు. ఉద్యోగుల పనితీరుపై కంపెనీలో నిరంతర సమీక్షలు కొనసాగుతున్నాయి. పనితీరు బాగాలేని ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం కచ్చితంగా ఉంటుంది.

## 'బార్డ్'తో గూగుల్‌కు 100 బిలియన్ డాలర్ల నష్టం




**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మైక్రోసాఫ్ట్‌కు చెందిన చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా 'బార్డ్'ను రంగంలోకి దింపిన గూగుల్‌కు ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. బార్డ్‌కు సంబంధించిన ఓ అడ్వర్టైజ్‌మెంట్‌లో భారీ తప్పిదం దొర్లడంతో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్ ధర బుధవారం భారీ ఒడుదుడుకులకు లోనైంది. దీంతో సంస్థ ఒక్క రోజులోనే ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేర మార్కెట్ విలువను కోల్పోవాల్సి వచ్చింది. రాయిటర్స్ తొలుత 'బార్డ్' యాడ్‌లోని తప్పి దాన్ని గుర్తించింది. సౌర వ్యవస్థ వెలుపలి గ్రహాల చిత్రాలను తొలిసారిగా ఏ శాటిలైట్ క్లిక్ మనిపించిందన్న ప్రశ్నకు బార్డ్ సరైన సమాధానం ఇవ్వడంలో పొరపాటు పడింది. ట్విట్టర్‌లో గూగుల్ షేర్ చేసిన ఓ షార్ట్ విడియోలో ఈ పొరపాటు దొర్లింది. ప్యారిస్‌లో బార్డ్ ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు ఇది బయటపడడంతో కంపెనీ షేర్లపై పెను ప్రభావం పడింది. దీనికి తోడు, బార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా టెక్ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించలేదన్న విశ్లేషణలు కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. 'ఇది చిన్న పొరపాటే కానీ, మార్కెట్ మాత్రం గూగుల్‌కు భారీ శిక్ష వేసింది. ఒకరకంగా ఇది సబబే. ఎందుకంటే, చాట్‌జిపిటితో దూసుకుపోతున్న మైక్రోసాఫ్ట్‌కు గూగుల్ ఏ విధంగా సవాల్ విసురుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది' అని మార్కెట్ పరిశీలకులు ఒకరు వ్యాఖ్యానించారు.

## వాణిజ్యం

### ఎన్‌ఎస్‌ఇ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు బెయిల్

**ముంబై, ఫిబ్రవరి 9:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు ఢిల్లీ హైకోర్టులో తాజాగా ఊరట లభించింది. చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెకు గురువారం బెయిల్ మంజూరైంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చిత్ర రామకృష్ణకు గతంలోనే బెయిల్ మంజూరైన విషయం విదితమే. కాగా మనీలాండరింగ్ నిరోధక చట్టంలో ప్రస్తావించిన ఆరోపణలేవీ ఇడి తనపై చేయలేదని చిత్ర తన బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ కుట్రలో ప్రధాన



సూత్రధారి అయిన చిత్రకు బెయిల్ మంజూరు చేయకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదించింది. ఎన్‌ఎస్‌ఇ కోలొకేషన్ కుంభకోణం కేసులో చిత్ర రామకృష్ణను తొలుత సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో ఆమెకు బెయిల్ మంజూరైంది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి చిత్రను ఇడి గతేడాది జులైలో అరెస్ట్ చేసింది. ఇడి ఆరోపణల ప్రకారం, 2009 నుంచి 2017 మధ్యకాలంలో ఎన్‌ఎస్‌ఇ ఉద్యోగుల ఫోన్ల ట్యాపింగ్ జరిగిది. దీని వెనుక చిత్ర రామకృష్ణతో పాటూ మాజీ ఎన్‌ఎస్‌ఇ రవి నారాయణ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి వారణాసి, హెచ్ మహేష్ హల్దీపూర్ మరికొందరు ఉన్నారు. వీరి సహకారంతో ఐసెక్ అనే సంస్థ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎన్‌ఎస్‌ఇ ఉద్యోగులపై నిఘా పెట్టింది. భద్రతా పరమైన సమస్యలు గుర్తించేందుకంటూ వారిపై ఓ కన్నేసింది. చిత్రరామకృష్ణ 2009లోఎన్‌ఎస్‌ఇ జాయింట్ ఎండిగా నియమితులయ్యారు. 2013 ఏప్రిల్ 1 నుంచి 2016 డిసెంబర్ వరకూ సంస్థ ఎండి అండ్ సిఇఒగా పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.